# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 77 | హైదరాబాద్ | శనివారం 06-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

బెంజ్ కారుపై, హవాయి చెప్పులపై ఒకే జీఎస్టీ వేయలేం కదా : ఒకే పన్ను విధానంపై నిర్మలా సీతారామన్

## నేటి భారతం

- ఆధునిక జీవనంలో సాంకేతికతను ప్రధమ స్థానంలో ఆచరించడం ఎంతో అవసరం..
- అవసరం లేకపోయినా అనుబంధం పెంచుకోవడం ప్రమాదాన్ని కొనితెచ్చిపెట్టుకోవడమే..
- విషయం పరిజ్ఞానాన్ని పెంచుకోండి.. విషతుల్యమైన ఆలోచనలను కాదు..
- ప్రతి చోటికి నువ్వు వెళ్లలేకపోవచ్చు.. కానీ ప్రతి విషయాన్ని నీదగ్గరికి చేరుస్తుంది టెక్నాలజీ..
- దగ్గరికి వస్తున్నాయి కదా అని.. మితిమీరి ప్రవర్తించావో.. శరీరాన్నే కాదు, జీవితాన్ని కూడా కోల్పోతావు..
- ఒక్కటి గుర్తుపెట్టుకో.. ఈ సాంకేతికతను నిర్మించింది మనమే.. టెక్నాలజీని నిర్మించింది మనమే..
- మన ఆలోచనలను, మన మేధస్సును మించింది లేదు..
- మనం నిర్మించుకున్న సౌధంలో.. మనం సృష్టించుకున్న మేధా ప్రపంచంలో.. మనం ఏర్పరచుకున్న ఒక ప్లాట్ ఫారంలో.. మనకి మనమే చితిని పేర్చుకోవడం అవివేకం..
- వివేకంతో ఆలోచించండి.. విజ్ఞుడిగా నిలబడండి.. ఆల్ ది బెస్ట్..

# స్మార్ట్‌ఫోన్ రక్కసికి బలైపోతున్న యువత..



- పెరుగుతున్న టెక్నాలజీ ప్రమాదాలు కొనితెస్తోంది..
- అరచేతిలో ప్రపంచం అదుపు తప్పుతోంది..
- విశృంఖల కార్యకలాపాలకు అవకాశం ఇస్తోంది..
- విచ్చలవిడి ప్రపంచాన్ని కళ్లముందుంచుతోంది..
- నేర ప్రవృత్తివైపు అడుగులు వేయిస్తోంది..
- అదుపు తప్పిన నియంత్రణ అలజడి రేపుతోంది..
- పోర్న్ సైట్స్ ను కట్టడిచేయడంలో విఫలమవుతున్న ప్రభుత్వాలు..
- ఏమీ తెలియని వయసులోనే ఏదో చెయ్యాలనే కోరికలకు ఆజ్యం..
- తాము చేస్తోంది తప్పు అని తెలియకుండానే తప్పులు చేస్తున్నారు..
- బంగారు లాంటి భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారు..
- గంటల తరబడి స్మార్ట్ ఫోన్ వాడటంతో ఆరోగ్యం నాశనం అవుతోంది..
- జీవన ప్రమాణం తగ్గడంతో యువత నీరుగారిపోతోంది..
- సరైన అవగాహన కల్పించాలని ఒక కార్యక్రమం చేపట్టబోతోంది
- " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..



2లో

"టెక్నాలజీ మానవ జీవనానికి ఎంతో అవసరం.. ముఖ్యంగా యువత భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తుంది.. ఆధునిక సాంకేతికత ఆధారంగా పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూస్, ప్రపంచ జ్ఞానం యువతకు సులువుగా అందుతోంది.. యావత్ ప్రపంచం అరచేతిలో ఇమిడిపోయింది.. ఎలాంటి పరిస్థితుల్లోనైనా.. ఎలాంటి సమయంలో నైనా, ఎలాంటి సహాయం కావాలన్నా స్మార్ట్ ఫోన్ ద్వారా ఎంతో ఈజీగా జరిగిపోతోంది.. సమాచారం ఏదైనా క్షణాల్లో అందుకునే సౌలభ్యం ఉంటుంది.. ఇంతవరకు బాగానే ఉంది.. కానీ అడ్డు అదుపూ లేకుండా ఇంటర్నెట్ ద్వారా అందుబాటులోకి వస్తున్న కొన్ని అభ్యంతరకర సైట్లు, అసభ్యకరమైన సైట్లు, నేరాన్ని ప్రోత్సహించే సైట్లు యువతపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతున్నాయి.. ఊహాజనితమైన అనుభవాన్ని, ఉచ్ఛం నీచం అన్నవి ఆలోచించుకోవడానికి వీలుకాని నేరాలను చేసేలా ప్రోత్సహిస్తున్నాయి.. దీనికి సంబందించించిన ఎన్నెన్నో ఉదాంతాలను మనం చూశాం.. వావి వరసలు, వయసు బేధం లేకుండా మహిళలపై జరిగే అకృత్యాలు.. దొంగతనాలు, హత్యలు ఇలా ఎన్నో దారుణాలు ఇంటర్నెట్ ప్రభావంతో చేసిన వారిని చూశాం.. కేవలం యువతే కాకుండా చిన్నపిల్లలు, పెద్దవారు కూడా ఈ జాడ్యంలో చిక్కుకుని పోతున్నారు.. యూట్యూబ్ వీడియోలు చూస్తూ.. ఆపరేషన్ లు చేసి ప్రాణాలను హరించిన ఎందరో చరిత్రలు చూశాం.. ఇలా చెప్పకుంటూ పోతే మంచి కంటే స్మార్ట్ ఫోన్స్ ఉపయోగం వల్ల చెడు ఎక్కువుగా జరుగుతోంది అన్నది వాస్తవం.. దీనిపై అన్ని వయసులవారికి అవగాహన కలిపించి చేదు ప్రవృత్తి నుంచి మంచి మార్గం వైపు మల్లెలా ఒక కార్యాచరణ రూపొందిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

## ఖైరతాబాద్ గణపతికి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు



11లో

- దేశంలో ఎక్కడా లేనివిధంగా మండపాలకు ఉచిత కరెంట్ అందిస్తున్నామన్న ముఖ్యమంత్రి
- 71 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీకి అభినందనలు
- హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీక అని వ్యాఖ్య
- శనివారం జరగనున్న నిమజ్జనానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు

## నాకు స్వార్థం ఉంది.. నేను రెండోసారి సీఎం కావాలనుకుంటున్నా!

- గురుపూజోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శ
- విద్యాశాఖలో సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 05 (భారత శక్తి): "నాకు స్వార్థం ఉంది. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తే నేను కూడా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నాను. అలాగని 'నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటాను... మళ్లీ ముఖ్యమంత్రిగా చేయండి' అని నేను అడగడం లేదు. మీతో పాటే నేను కూడా కష్టపడతాను" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యారంగాన్ని గత ప్రభుత్వం

తరువాయి 11లో





11లో

## గణేశ్ నిమజ్జనం.. హైదరాబాద్‌లో అర్ధరాత్రి ఒంటిగంట వరకు మెట్రో సేవలుహోమం

- అన్ని మెట్రో స్టేషన్ల నుంచి అందుబాటులో మెట్రో సేవలు
- ఉదయం 6 నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు మెట్రో సేవలు
- నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేవారికి మేలు

## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా?



11లో



11లో

## ఫామ్ హౌస్ లో కేసీఆర్ హోమం

- గణపతి హోమం నిర్వహిస్తున్న కేసీఆర్
- భార్యతో కలిసి హోమంలో పాల్గొననున్న బీఆర్ఎస్ అధినేత
- గత ఐదు రోజులుగా ఫామ్ హౌస్ లోనే కేటీఆర్

## తురకపాలెంలో వరుస మరణాలు... ఎమర్జెన్సీ ప్రకటించాలని సీఎం ఆదేశం

- గ్రామంలో హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలని అధికారులకు స్పష్టం
- శని, ఆదివారాల్లో ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశం
- సోమవారం నాటికి అందరి ఆరోగ్య నివేదికలు సిద్ధం చేయాలని గడువు
- 'మెలియోయిడోసిస్' వ్యాధి లక్షణాలుగా అనుమానిస్తున్న వైద్యులు
- కేంద్ర బృందాలు, అంతర్జాతీయ నిపుణుల సాయం తీసుకోవాలని సీఎం సూచన



11లో

# సంపాదకీయం

## కర్మ రిటర్న్స్...

రాజకీయాలు చేయవచ్చు కానీ.. ప్రత్యర్థి పార్టీలు లేకుండా చేయాలని.. వాటిని నిర్వీర్యం చేయాలన్న ప్రయత్నం అత్యంత ప్రమాదకరం. అది వికటిస్తే ఏ స్థాయిలో ఉంటుందో ఇప్పుడు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు తెలుస్తోంది. సొంత కుమార్తె కవిత ఆరోపణలతో కెసిఆర్ పార్టీ ఇప్పుడు సతమతం అవుతోంది. ఆ పార్టీ అసలు తెలంగాణలో నిలబడుతుందా? లేదా? అన్న అనుమానం కలుగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గౌరవప్రదమైన సీట్లను సాధించింది కేసీఆర్ పార్టీ. కానీ అక్కడకు ఎనిమిది నెలల వ్యవధిలోనే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కలేదు. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని ఆ పార్టీలో ప్రకంపనలు రేగుతున్నాయి. ఒకవైపు పార్టీ పతనం అవుతుండగా.. మరోవైపు ఆ కుటుంబం సైతం ప్రజల్లో చులకన అవుతోంది. అయితే ఈ విషయంలో కెసిఆర్ మాదిరిగానే జగన్ పరిస్థితి ఉంది.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకనుమరుగైతే తప్ప తన పార్టీ బతకదని కెసిఆర్ కు తెలుసు. పోనీ తన మాటను గౌరవించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నైనా గౌరవంతో చూశారా అంటే అది లేదు. ఆ పార్టీని ఎంత దెబ్బతీయాలో అంతలా తీశారు. కాంగ్రెస్ పార్టీ నేతలతోనే కాంగ్రెస్కు వెన్నుపోటు పొడిపించిన ఘనత కూడా కెసిఆర్ కే దక్కుతుంది. అందుకే కర్మఫలం అనేది ఎవ్వరికీ విడిచిపెట్టదు. ఇప్పుడు కెసిఆర్ కు జరుగుతోంది అదే. ముందు ఆ పార్టీ బతుకుతుందా? లేదా? అన్నది చూడాలి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం తెలుగుదేశం పార్టీని పూర్తిగా నాశనం చేయాలని చూశారు. ఆ పార్టీని దారుణంగా దెబ్బతీయాలని ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరకు ఎన్టీఆర్ కూతురు, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ని నిండు సభలో అవమానించారు. తన సహచరులు దారుణ వ్యాఖ్యలు చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదు. అంతటితో ఆగకుండా చంద్రబాబును జైల్లో పెట్టించారు. అప్పటి కొందరు కేంద్ర పెద్దల సాయంతో తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడానికి పన్నాగం పన్నారు. అయితే ఆయన ఒకటి తలిస్తే.. ప్రజలు ఒకటి తలచినట్టు.. తెలుగుదేశం పార్టీకి విజయం అందించి. జగన్మోహన్ రెడ్డి పన్నాగాన్ని తిప్పికొట్టారు ప్రజలు. అయితే ఇప్పుడు కర్మఫలం జగన్మోహన్ రెడ్డికి సైతం విడిచిపెట్టడం లేదు. ఏ పార్టీని నాశనం చేయాలని చూశారో.. ఏ కూటమి పార్టీలను తక్కువ చేసి మాట్లాడారో.. మీరు నా వెంట్రుక కూడా పీకలేరు అన్నారో.. ఇప్పుడు అదే జరిగింది. కర్మఫలం అనేది జగన్మోహన్ రెడ్డికి వెంటాడడం ప్రారంభించింది.తెలంగాణలో కేసీఆర్కు కాలేశ్వరం ప్రాజెక్ట్.. ఏపీలో జగన్మోహన్ రెడ్డికి మద్యం కుంభకోణం.. ఈ రెండు ఇప్పుడు వెంటాడుతున్నాయి. కాలేశ్వరం ప్రాజెక్టుతో కాసులు కొల్లగొట్టారు నాటి పాలకులు. మద్యం కుంభకోణంలో 18 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని పక్కకు తప్పించారు. అందుకే ఇప్పుడు ఏ పార్టీలు నిర్వీర్యం కావాలని కోరుకున్నారో.. ఇప్పుడు అదే పార్టీలు కర్మఫలం రూపంలో వెంటాడుతున్నాయి. కర్మ ఫలం అంటే ఇప్పుడు సరికొత్త నిర్వచనం గా కెసిఆర్, జగన్మోహన్ రెడ్డిలను చూపిస్తున్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ప్రాంతీయ పార్టీల జోలికి పెద్దగా వెళ్లదు. తమ పార్టీలో విలీనం చేసుకునేందుకు ప్రయత్నించదు. అవసరమైన సమయంలో ప్రాంతీయ పార్టీలకు చెందిన రాజ్యసభ సభ్యులను తమ పార్టీకి చేర్చుకుంటుంది కానీ, దేశంలో ప్రాంతీయ పార్టీలను తనలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. ఎందుకంటే బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆ రాష్ట్రాల్లో ఎక్కువ శాతం ఓట్లు కలిగి ఉంటాయి. జాతీయ పార్టీలకు మించి ప్రాంతీయ పార్టీలకు ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. అందుకే వాటిని భయపెట్టో, బతిమాలో తమకు మద్దతును తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది తప్ప విలీనం అన్న ప్రశ్నే ఉత్పన్నం కాదన్నది ఇప్పటి వరకూ జరిగిన రాజకీయ పరిణామాలు చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది... మహారాష్ట్రలో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో భయపెట్టి శివసేనను చీల్చింది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ జోలికి పోలేదు. ఇక ఢిల్లీలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై కేసులు బనాయించి జైల్లోకి తోసి ఢిల్లీలో అధికారంలోకి రాగలిగింది. అదే సమయంలో తమిళనాడులో డీఎంకే జోలికి కూడా పోలేదు. అక్కడ అన్నా డీఎంకేతో పొత్తు పెట్టుకుంది. ఇప్పుడు విజయ్ పార్టీతో పొత్తుకు ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోనూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలతో కూటమితో ఉన్నప్పటికీ అక్కడ కూటమికి ప్రత్యర్థిగా ఉన్న జగన్ జోలికి బీజేపీ వెళ్లడం లేదు. జగన్ మద్దతు ఎప్పటికైనా తమకు అవసరమని భావించడంతోనే పదకొండు నెలల నుంచి జగన్ పై ఉన్న కేసులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తాజాగా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని కూడా అదే రకంగా దారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది. అవసరమైతే పొత్తు పెట్టుకోవడం లేకుంటే తమకు అవసరమైన సమయంలో మద్దతు ఇచ్చేలా వ్యవహరిస్తుందే తప్ప తన పార్టీలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఒంటరిగా పోటీ చేయాలని బీజేపీ గట్టిగా భావిస్తుంది. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని ఇప్పటికే నేతలు స్పష్టం చేశారు. అవసరమైతే రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి రావడానికి అవసరమైన మద్దతు పొందేందుకు మాత్రమే ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జగన్ ను కానీ, తెలంగాణలో కేసీఆర్ ను కాని బీజేపీ తమకు వ్యతిరేకంగా మలచుకోదు. జగన్, కేసీఆర్ లు కాంగ్రెస్ కు శత్రువులు కావడంతో తమకు మిత్రులుగానే చూడాలనుకుంటుంది. అదే బీజేపీ స్ట్రాటజీ. రానున్న కాలంలోనూ ఏపీ, తెలంగాణలలో అలాగే ఆ పార్టీ రాజకీయంగా అడుగులు వేయనుంది. అందుకే జగన్, కేసీఆర్ లకు వచ్చే ముప్పు లేదన్నది వాస్తవం

# కూటమి నేతల్లో ఓవర్ కాన్ఫిడెన్స్

**విజయవాడ, సెప్టెంబర్ 5,**

అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు అతి విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ఇక మనకు తిరుగేలేదనిపిస్తుంది. మరో కొన్ని దశాబ్దాల పాటు తమదే విజయం అని భ్రమిస్తుంది. అది ఎవరికైనా అంతే జరగుతుంది. అంతా ఫీల్ గుడ్ ఫ్యాక్టరే కనపడుతుంది. గతంలో వైసీపీ అధినేత జగన్ కూడా 151 నియోజకవర్గాల్లో గెలుపు సాధించగాలనే ఆయనను ఎవరూ పట్టుకోలేకపోయారు. ఇక మరో ముప్పయేళ్లు తానే సీఎం అని చెప్పుకొచ్చారు. టీడీపీ పూర్తిగా పతనమయిందని కూడా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అదే తరహాలో కనిపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసి 2029 ఎన్నికల్లోనూ తమదే విజయం అని గట్టిగా నమ్ముతున్నారు. తాము చేస్తున్నసంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి తమను మరోసారి అందలం ఎక్కిస్తుందని గుడ్డి నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఎమ్మెల్యేలపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. చంద్రబాబు ఎంత కష్టపడినా, పవన్ కల్యాణ్ తాను నీతి నిజాయితీగా ఉన్నానని చెబుతున్నప్పటికీ లోకల్ పాలిటిక్స్ కూటమిని గెలుపుదిశగా నడిపించలేవన్న విషయాన్ని గ్రహించాలి. ఎమ్మెల్యేలు చేస్తున్న పనికి ఏం చర్యలు తీసుకున్నప్పటికీ రానున్న ఎన్నికల్లో గెలుపు అనేది చాలా కష్టమేనని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేలను మార్చినా, వారి ప్రభావం ఖచ్చితంగా నియోజకవర్గంలో పడుతుందని గత ఎన్నికల్లో వైసీపీ అధినేత తీసుకున్న నిర్ణయాలే ఉదాహరణ అని గుర్తుంచుకుంటే మంచిది. గత ఎన్నికల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచిన తర్వాత ఎక్కువమంది నియోజక వర్గ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గానికి సామంతరాజుగా మారిపోయారు. అక్కడ చంద్రబాబు, లోకేశ్ ఆదేశాలు చెల్లుబాటు కావు. ప్రతిపక్ష బలహీనంగా ఉండటంతో




చంద్రబాబు గుడ్డినమ్మకంతో ముందుకు వెళుతున్నారు. పవన్ కల్యాణ్ కూడా వైసీపీని ఇక అధికారంలోకి రానిచ్చేది లేదని బీరాలు పలుకుతున్నారు. కాని 2024 వరకూ ఆ మాటలను జనం నమ్మారు. ఇక పవన్ కల్యాణ్ మాటలను కూడా జనం విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నది వాస్తవం. ఎంత చెప్పినా, ఎన్ని శపథాలు చేసినా.. ఎంత గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయాలనేవి అందలం ఎక్కించినంత సులువుగానే కిందకు పడేస్తాయన్న విషయాన్ని మరచి ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. ఎంత బాగా పరిపాలన చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. ఇదిగో అభివృద్ధి అని చాటి చెప్పినా ప్రజలు మార్పు కోరుకుంటారు. అది చంద్రబాబును, పవన్ కల్యాణ్ ను చూసి ఓటెయ్యరు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఈ ఐదేళ్ల పాటు వ్యవహరించిన తీరును బేరీజు వేసుకుని జనం ఓట్లేస్తారు.

పథకాలు ఎవరు వచ్చినా ఇస్తారు. అభివృద్ధి అనేది ఎవరు వచ్చినా జరుగుతుందన్న నమ్మకం జనంలో ఉంటుంది. అదే సమయంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలను చూసి మాత్రమే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది పార్టీలకు శాపంగా మారుతుందని గుర్తుంచుకోవాలి. అందుకే గుడ్డిగా నమ్ముకుండా మరో నాలుగేళ్ల సమయంలో ఏదైనా పెనుమార్పులు తీసుకు రాగలిగితే తప్ప కూటమి ఓటమి నుంచి బయటపడే అవకాశాలు లేవన్నది విశ్లేషకులు బలంగా చెబుతున్నారు. మరి చంద్రబాబు ఏం చేస్తారన్నది చూడాలి.

## కొత్త పాలసీలు అక్కరకు వచ్చేనా

**విజయవాడ, సెప్టెంబర్ 5,**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంది. ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతో పరిశ్రమలకు బంపర్ ఆఫర్ ఇస్తుంది. పారిశ్రామికాభివృద్ధి కోసం విన్నూత్న నిర్ణయాలను తీసుకుంటుంది. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు భూములకు తక్కువ ధరకు ఇచ్చేందుకు కూడా సిద్ధపడింది. దీని వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తే తలసరి ఆదాయం పెరిగే అవకాశముందని అంచనా వేసి సరికొత్త విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం కింద ఎకరా భూమిని కేవలం 99 పైసల నామమాత్రపు లీజు ధరకు కేటాయించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. .. ప్రభుత్వం తెచ్చిన 'టెక్‌హబ్ పాలసీ 4.0' ప్రకారం, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాల్లో భూములు కేటాయించనున్నారు. ఫార్చ్యూన్-500, ఫోర్బ్స్ గ్లోబల్ జాబితాలో ఉన్న పెద్ద ఐటీ సంస్థలు మాత్రమే ఈ పథకానికి అర్హులుగా పేర్కొనడంతో బడా కంపెనీలను ఆకట్టుకునే ప్రయత్నమని చెప్పక తప్పదు. కంపెనీలు మూడేళ్లలో కనీసం మూడు ఉద్యోగాలు సృష్టించాలన్నది ప్రభుత్వం విధించిన ప్రధాన షరతు. బెంగళూరు, హైదరాబాద్ వంటి ఐటీ నగరాలతో పోటీపడి, రాష్ట్రాన్ని ఒక ప్రధాన టెక్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు కేటాయించారు. మరికొన్ని ప్రముఖ కంపెనీలు కూడా క్యూ కట్టే అవకాశముందన్న అంచనాలు వినపడుతున్నాయి.కేబినెట్ ఆమోదం పారిశ్రామికవేత్తలను ఆకర్షించడమే కాకుండా... ఈ పథకం చూడటానికి పారిశ్రామికవేత్తలకు ఆకర్షణ కోసమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ శాతం తగ్గించేందుకు ఉపయోగపడుతుందని భావించి కొత్త పాలసీని ప్రకటించారు. భూములు కారు చౌకగా ఇస్తున్నందున భూముల కోసమని కాకుండా, తమ కంపెనీ విస్తరణ కోసమయినా రాష్ట్రానికి వస్తారని కూటమి ప్రభుత్వం ఆశగా ఉంది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వెనకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తేవడంతో ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగింది. మొన్నటి ఎన్నికల సమయంలో అది కూడా ఆయన గెలుపునకు తోడ్పడింది. ఇప్పుడు అదే విధంగా తక్కువ ధరకు భూములిచ్చైనా భారీ పరిశ్రమలను తెచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది.

## అరుణ... కథ చాలా ఉంది..

**నెల్లూరు, సెప్టెంబర్ 5**

మన వ్యవస్థ చాలా గొప్పది. అందువల్లే ప్రజాస్వామ్యం ఇప్పటికీ ఇంకా కొనసాగుతూనే ఉంది. కానీ కొంతమంది వ్యక్తుల వల్ల వ్యవస్థ సర్వనాశనమవుతోంది. ప్రజాస్వామ్యం అనే మాటకే తప్పుడు అర్థం వస్తోంది. కొంతమంది వ్యక్తులు చేసే తప్పుడు పనుల వల్ల మన రాజ్యాంగం నగుబాటుకు గురవుతోంది. ఎంతో గొప్ప లక్ష్యంతో మన వ్యవస్థను పెద్దలు నిర్మించారు. కానీ తప్పుడు వ్యక్తుల వల్ల ఆ వ్యవస్థ మొత్తం సర్వనాశనం అవుతోంది. అలాంటిదే ఉదంతం కూడా..మనదేశంలో అన్ని రంగాలను రాజకీయ శక్తి ప్రభావితం చేస్తుంది. ఎంతటి గొప్ప వ్యవస్థ అయినా సరే రాజకీయ నాయకుల ముందు తలవంచాల్సిందే.. అది ఆమెకు నచ్చింది. పుట్టింది సామాన్య కుటుంబంలో అయినప్పటికీ.. గొప్పగా ఎదగాలని.. పదిమందితో జేజేలు కొట్టించుకోవాలని ఆమెకు ఉండేది. వాస్తవానికి ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఆమె సన్మార్గంలో వెళ్తే పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు. కానీ కష్టపడే ఓపిక ఆమెకు లేదు. దేన్నైనా సులువుగా సాధించాలని కోరికతో ఆమె అడ్డదారులు తొక్కింది. ఫలితంగా ఆమె అసలు రంగు బయటపడి ఇప్పుడు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తోంది.ఇటీవల కాలంలో నెల్లూరులో అరుణ గురించి విపరీతమైన చర్చ జరిగింది. నేరమయ కార్యకలాపాలతో.. నేరస్తులతో అంటకాగి.. ఆమె ఒక సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. బృందాలను నియమించుకొని అడ్డగోలు కార్యకలాపాలకు పాల్పడింది. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన ఒక యాప్ ను తనకు అనుకూలంగా మార్చుకుంది. దానిని తన రాజకీయ జీవితానికి ప్రచారంగా వాడుకుంది. పోలీసులతో సన్నిహిత సంబంధాలను మొదలుపెట్టింది. వారితో రాసలీలలు కొనసాగించింది. వాటిని వివిధ రూపాలలో చిత్రీకరించడం.. వాటి ద్వారా పోలీసు ఉన్నతాధికారులను బెదిరించడం.. తనకు అనుకూలంగా అన్ని పనులు చేసుకోవడం.. ఇలా సాగిపోయింది ఆమె వ్యవహారం. ఏకంగా ప్రభుత్వ పరిపాలనకు గుండెకాయ లాంటి సచివాలయం దాకా ఆమె వెళ్లగలిగింది. వెళ్లడం మాత్రమే కాదు అందరినీ ప్రభావితం చేసింది. ఒకానొక దశలో 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుంచి నెల్లూరు జిల్లాలోని ఏదో ఒక అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని ఆమె అనుకుంది. ఒకవేళ వైసీపీ ప్రభుత్వం గనుక మరలా ఏర్పడితే కచ్చితంగా హోం మంత్రి అవుతానని ఆమె చెప్పుకోవడం మొదలుపెట్టింది. చెప్పుకోవడమే కాదు పలు వర్గాల నుంచి డబ్బు కూడా వసూలు చేసింది.నేరమయ వ్యక్తులు.. చీకటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు.. అసాంఘిక శక్తులు.. వీరంతా కూడా ఆమెకు డబ్బును సర్దుబాటు చేశారు. ఆమె అనుకున్నట్టుగా టికెట్ రాకపోవడంతో కొంత ఇబ్బంది పడినప్పటికీ.. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు కాకపోవడంతో మరింత నిరాశలో కూరుకుపోయింది. ఇదే క్రమంలో 6 నెలలపాటు నిశ్శబ్దంగా ఉండిపోయింది. కూటమి ప్రభుత్వంలోనూ చక్రం తిప్పడం మొదలుపెట్టింది. తనకు అలవాటైన వీడియో రికార్డులను అందుకు ఉపయోగించుకుంది.

## వైసీపీ ఎమ్మెల్యేల్లో చీలిక



**ఒంగోలు, సెప్టెంబర్ 5**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విచిత్ర పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి శాసనసభకు హాజరు కావడం లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు హాజరవుతానని చెబుతున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇచ్చే ధైర్యం లేదని చంద్రబాబుకి సవాల్ చేస్తున్నారు. అసలు బుద్ధి జ్ఞానం ఉందా అంటూ చంద్రబాబు ప్రశ్నించిన జగన్ తీరులో మార్పు రావడం లేదు. ఆయుధం ఇవ్వండి యుద్ధం చేస్తా అన్నట్టు ఉంది జగన్మోహన్ రెడ్డి. అంతకుమించింది ఏంటంటే.. అధికార పార్టీపై పోరాటం చేసేందుకు.. అదే అధికార పార్టీకి అనుమతి కోరినట్టు ఉంది. అయితే ప్రస్తుతం జగన్ వైఖరి ఇంటా బయట చర్చ జరుగుతోంది. శాసనమండలి సమావేశాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు హాజరవుతున్నారు. మరి శాసనసభకు ఏం బాధ వచ్చింది అనేవారు ఉన్నారు. పోనీ హోదా ఇస్తే.. గంటలకు గంటలు మాట్లాడే అవకాశం ఇచ్చినా జగన్ మాట్లాడగలరా? ప్రమాణ స్వీకార సమయంలోనే ఆయన పూర్తిగా అయోమయానికి గురయ్యారు. చాలా ఆత్మ నున్యతా భావంతో మాట్లాడారు. అటువంటి వ్యక్తి వచ్చి 164 మంది ఎమ్మెల్యేలను ఎదుర్కోవడం సాధ్యమా? అది అయ్యే పనేనా? అందుకే జగన్తో పని లేకుండా ఓ ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరవుతారని ప్రచారం నడుస్తోందివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈసారి పేరు మోసిన నేతలు ఎవరూ గెలవలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు ద్వారకానాథ్ రెడ్డి, కడప జిల్లా నుంచి అమర్నాథ్ రెడ్డి, మరో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి లాంటి వారే గెలిచారు. మిగతా వారంతా పెద్దగా తెలియని వారే. అయితే ఇప్పుడు జగన్ అభిప్రాయంతో సంబంధం లేకుండా.. ఓ ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరవుతారని ప్రచారం నడుస్తోంది. అయితే అనర్హత వేటు భయంతోనే వారు సభకు హాజరవుతున్నట్లు సమాచారం. సభకు సమాచారం ఇవ్వకుండా 60 పని దినాలు హాజరు కాకపోతే అనరాహత వేటు వేయవచ్చు. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వైసిపి సభ్యులు హాజరు కాలేదు. ఒకే ఒక్క రోజు గవర్నర్ ప్రసంగం నాడు సభకు హాజరయ్యారు. ఆరోజు హాజరు వేసుకున్నారు. కానీ అది చెల్లదని తేలింది. తరువాత కొందరు దొంగ చాటుగా వచ్చి సంతకాలు పెట్టినట్లు తెలియడంతో స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.సెప్టెంబర్ నెలలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలునిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ సమావేశాలకు హాజరు కాకుంటే మాత్రం.. 60 రోజుల కోటా పూర్తి అయిపోతుంది. అందుకే వైసీపీ ఎమ్మెల్యేలు ఒకరితో ఒకరు మాట్లాడుకుని అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. అలా సభకు వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పాలని భావిస్తున్నారు. అయితే ఆ ఆరుగురు ఎవరు అన్నది మాత్రం తెలియడం లేదు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాత్రం సభకు హాజరవుతారని బలంగా ప్రచారం జరుగుతోంది. అయితే వారిని కచ్చితంగా ఆపేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తారు. ఆ ఆరుగురు సభ్యులు సభకు హాజరైతే మాత్రం జగన్మోహన్ రెడ్డి బరువు పోవడం ఖాయం. అయితే ఇందులో తొలిసారిగా ఎమ్మెల్యేలు అయిన వారు ఉన్నారు. కనీసం సభలో మాట్లాడకుండా తమ పదవీకాలం ముగిస్తే.. తమకు ఏం ప్రయోజనమని.. కనీసం మాజీ ఎమ్మెల్యేల కోటా కింద పెన్షన్ తో పాటు రాయితీలు తీసుకోలేమని బాధపడుతున్న వారు ఉన్నారు. అందుకే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## యూరియా కోసం కొట్టుకున్న మహిళా రైతులు

**మహబూబాబాద్, సెప్టెంబర్ 5**



మహిళలు ఆర్టీసీ బస్సుల్లో సీట్ల కోసం పంచాయతీ పెట్టుకోవడం....జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకోవడం చూసాం కానీ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో యూరియా బస్తాల కోసం 2 మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని పొట్టు..పొట్టుగా కొట్టుకున్నారు. ప్రధాన రహదారిపై పొర్లాడుతూ కొట్టుకోవడం అందర్నీ విస్మయపరిచింది. చుట్టుపక్కల వారు ఆపుతున్నా ఆగకుండా కొట్టుకున్నారు. చివరకు ఇద్దరు వ్యక్తులు ధైర్యం చేసి ఆ ఇద్దరు మహిళలను బలవంతంగా ఆపారు. మహబూబాబాద్ పట్టణం లోని వివేకానంద సెంటర్ లో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ముందు మహిళలు , పురుషులు ఆధార్ కార్డు జిరాక్స్ లు పట్టు కొని పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఒకరికొకరు నెట్టుకోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.

## రుద్రారం గణేష్ గడ్డ బ్రహ్మోత్సవాలు?

### నూతన చైర్మన్ ఎన్నిక?
### జాతరకు ఏర్పాట్లు పూర్తి

**పటాన్ చెరు సెప్టెంబర్ 5**

సంగారెడ్డి జిల్లా పటన్ చెరు రుద్రారం గణేష్ దేవస్థానంలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయంలో కొత్తగా ముగ్గురు ధర్మకర్తలను ఎన్నుకుని, వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అదే విధంగా, హరి ప్రసాద్ రెడ్డిని ఏకగ్రీవంగా కొత్త చైర్మన్గా ఎన్నుకున్నారు. అనంతరం తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి నూతనంగా ఎన్నికైన చైర్మన్ ని, అభినం దించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో లావణ్య మాట్లాడుతూ, ఆరో తారీకున జరగనున్న జాతర బ్రహ్మోత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆమె వివరించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా, స్వామివారికి ప్రతిరోజూ అభిషేకం, పల్లకి సేవలు నిర్వహిస్తున్నారని చెప్పారు.జాతర రోజున ఉదయం స్వామివారికి అభిషేకం, హోమాలు, పల్లకి సేవ, లడ్డు వేలం పాట, మరియు ముఖ్యంగా రథోత్సవం వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆమె వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర్,ధర్మకర్తల మండలి సభ్యులు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభు, పిఎసిఎస్ చైర్మన్ పాండు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకన్న, గోపాల్,మధువరెడ్డి, లక్ష్మారెడ్డి,నర్సింహారెడ్డి,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు

## హోం మినిస్టర్ స్ట్రాంగ్ వార్నింగ్



విజయవాడసోషల్ మీడియా వేదికగా వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి అనిత మండిపడ్డారు. వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపించాలని లేకపోతే సివిల్, క్రిమినల్ చర్యలు ఎదుర్కొనేం దుకు సిద్ధంగా ఉండా లన్నారు. కల్పిత కథనాలను, అబద్ధాలను ప్రచారం చేయడాన్ని వాక్ స్వాతంత్ర్యంగా పరిగణించలేమన్నారు. తాము ఎప్పుడూ న్యాయమైన రాజకీయ చర్చను స్వాగతిస్తామని అసత్య ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించారు.

## సరూర్ నగర్ కట్టను పరిశీలించిన రాచకొండ సీపీ

**హైదరాబాద్ సెప్టెంబర్ 5**

రాచకొండ సీసీ సుధీర్ బాబు శుక్రవారం నాడు సరూర్ నగర్ కట్టను సందర్శించి చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సిపి మాట్లాడుతూ.. వినాయక నిమర్జనం ఇప్పటివరకు 3వేలు గణనాధులు నిమజ్జనం కాగా, ఇంకా 20 వేల విగ్రహాల వరకు రాచకొండ పరిధిలోని పలు చెరువులు కుంటలలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని సుధీర్ బాబు తెలిపారు

అలాగే ఇక్కడ ఎలాంటి ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ ఆటంకం కలగకుండా అధికారులు, పోలీసులు షీ టీమ్స్ మరియు ఎస్ఓటీ టీం మరియు మెడికల్ ట్రీట్మెంట్ టీమ్స్ కూడా సిద్ధంగా ఉంచామని సుధీర్ బాబు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సైతం పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 12 వేల మంది పోలీసు అధికారులతో ఈ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులతో కలిసి సరూర్ నగర్ చెవులో ఉన్న బోటులో ఎక్కి అక్కడి వాతావరణాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.

# విద్యుత్ షాక్ తో జాతీయ పక్షి నెమలి మృతి



జగిత్యాల సెప్టెంబర్ 5

బుగ్గారం మండల కేంద్రంలో విద్యుత్ షాక్ తో జాతీయ పక్షి నెమలి మృతి చెందింది. గ్రామ శివారులో విద్యుత్ పోల్ వద్ద నెమలి పైకి ఎగురుతుండగా పైన వున్న విద్యుత్ తీగలు రెక్కలకు తగిలి విద్యుత్ షాక్ కు గురయింది. గమనించిన గ్రామస్థులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని జాతీయ పక్షి కి పోస్టుమార్టం నిర్వహించి స్పైల్ (దహనం) చేశారు. నిన్నటి వరకు నిత్యం అటవీ నుండి గ్రామంలో కి వచ్చి గ్రామస్థులను , పాఠశాల విద్యార్థులను ఆనందం పంచిన జాతీయ పక్షి మృతితో విద్యార్థులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

# నెల తరవాత దేవుడి సొమ్మును తిరిగి అక్కడే ఉంచిన దొంగలు



అనంతపురం సెప్టెంబర్ 5

అనంతపురం జిల్లాలో ఈ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. నెల క్రితం ఆలయంలోని హుండీని ఎత్తుకెళ్లిన దొంగలు.. అందులోని డబ్బును తిరిగి తెచ్చి అక్కడే పెట్టి వెళ్లారు. బుక్కరాయసముద్రం దగ్గర చెరువు కట్ట వద్ద వున్న ముసలమ్మ ఆలయం లో హుండీ ని ఎట్టుకెళ్లిన దొంగలు. హుండీలోని డబ్బు తో పాటు, దొంగలు ఒక లేఖ కూడా అక్కడ వదిలి వెళ్లారు. హుండీ లోని 1,86, 486 రూపాయల డబ్బు ను గుడిలో పెట్టారు. డబ్బులు దొంగలించిన తర్వాత తమ పిల్లల ఆరోగ్యం బాగాలేదని అందుకే డబ్బును తిరిగి గుడిలో పెడుతున్నామని దొంగలు లేఖ లో పేర్కొన్నారు.

# మంత్రి కార్యక్రమంలో ఉద్రిక్తత

నల్లగొండ సెప్టెంబర్ 5

నల్లగొండ పట్టణంలోని ఒకటో నంబర్ వినాయకుడి విగ్రహం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వినాయకుడి పూజలు చేసి సభలో పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతుండగా.. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నిరసనకు దిగారు. దాంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ, తోపులాట జరిగింది. మంత్రి అక్కడ నుంచి వెళ్లిపోయారు. పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టారు.

# ఆదివారం రాజన్న ఆలయం మూసివేత




రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 5

ఈనెల 7న సంభవించనున్న చంద్రగ్రహణం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ అర్చకులు అధికారులు తెలిపారు. 7వ తేదీ ఆదివారం ఉదయం 11.25 గంటల నుంచి 8వ తేది సోమవారం తెల్లవారు జామున 3.45 గంటల వరకు ఆలయ మూసివేయనున్నట్లు అర్చకులు తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీస్వామి వారికి మహా నివేదన సమర్పించిన అనంతరం 11.30 గంటలకు ఆలయం మూసివేసి, గ్రహణ మోక్షం అనంతరం తెల్లవారుజామున 3.45 గంటలకు ఆలయ సంప్రోక్షణ ఆలయ శు ద్ధి, స్వామివారికి ప్రాతఃకాల పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతిస్తామని, ఈ రెండు రోజులపాటు భక్తుల ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటల 56 నిమిషాలకు ప్రారంభమై 1:26 నిమిషాల వరకు దాదాపు మూడున్నర గంటల పాటు రాహు గ్రస్త చంద్రగ్రహణం ఉంటుందని, శతభిష, పూర్వాభాద్ర నక్షత్రం, కుంభ రాశి వారు గ్రహణాన్ని చూడకూడదని గ్రహణ మోక్ష అనంతరం దానాలు నిర్వహించాలని, పిల్లలు వృద్ధులు, గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలని ఆలయ అర్చకులు తెలిపారు.

# కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి

వరంగల్ సెప్టెంబర్ 5

;తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రెస్ మీట్ లో డిమాండ్ చేసినట్లుగా హరీష్ రావు సంతోష్ రావ్ పోచంపల్లి శ్రీనివాసరెడ్డిల అవినీతి సంపాదన రికవరీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వినియోగించాలని గ్రేట్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు.

వరంగల్ లో ఈరోజు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, హరీష్ రావు సంతోష్ రావు తో పాటు టిఆర్ఎస్ సహాయం లో జరిగిన అవినీతి అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించి అవినీతి సొమ్మును రికవరీ చేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన కోరారు.

# ప్రైవేటీకరణం..

ఏలూరు, సెప్టెంబర్ 5

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రోజుకో రకమైన ఊహాగానాలు వస్తున్న వేళ.. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను.. నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అదే సమయంలో భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు కొన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. ఇలాంటి ప్రైవేటీకరణ వ్యాఖ్యలు చేసే బాధ్యతారహిత పార్టీలకు చెందిన నేతలు.. ఇక నుంచైనా తమ ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. నష్టాల్లో నడుస్తున్న వైజాగ్ ఉక్కు పరిశ్రమను.. తిరిగి లాభాల్లోకి తీసుకువచ్చేందుకు.. కేంద్రం కొన్ని కఠిన నిర్ణయాలను అమలు చేస్తోందని భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తారంటూ ఆరోపణలు చేసేవారు ఇప్పటికైనా అలాంటి మాటలు మాట్లాడొద్దని పేర్కొన్నారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ. 11,500 కోట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసిన కేంద్రమంత్రి.. అది పరిశ్రమను కాపాడేందుకేనని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ భవిష్యత్‌ను కూడా కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అంతా సహకరించాలని కోరారు. విశాఖ ఉక్కు పరిశ్రమ భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదని ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు, ట్రేడ్ యూనియన్ నేతల సాయంతో తిరిగి పరిశ్రమను లాభాల బాట పట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉక్కు పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతో దేశంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని కేంద్రమంత్రి వెల్లడించారు. సామాన్యుల జీవితాల్లో సమూల మార్పులు రానున్నాయని పేర్కొన్నారు. 4 శ్లాబులు ఉన్న జీఎస్టీని 2 శ్లాబ్‌లకు తీసుకురావడంతో రానున్న రోజుల్లో ప్రజలకు మరింత వెసులుబాటు కలగనుందని తెలిపారు. ఇక నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వేలు, నేషనల్ హైవేలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని శ్రీనివాసవర్మ వెల్లడించారు. ఎన్‌హెచ్-165 రహదారి విస్తరణకు రూ. 3,200 కోట్లతో డీపీఆర్ సిద్ధమైందని స్పష్టం చేశారు. అతి త్వరలోనే నరసాపురం - చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం కానున్నట్లు వివరించారు. ఇక నరసాపురం - అరుణాచలం ఎక్స్‌ప్రెస్ రైలును రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక అన్ని గవర్నమెంట్ ఆఫీసులు ఒకే దగ్గర ఉండేలా కలెక్టరేట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు.

**కార్మిక సంఘాల దోబూచాలాట**

విశాఖ స్టీల్ ఉద్యమం కొనసాగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నిస్తోందని ఉద్యోగులతో పాటు కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ అటువంటిదేమీ లేదని కూటమి నేతలు చెబుతున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ జరగదని తేల్చి చెప్పారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ లోని ప్రధాన విభాగాలకు సంబంధించి ప్రైవేటీకరణ జరిగిపోతోంది. ఇటువంటి తరుణంలో కార్మికులతోపాటు ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఇటువంటి తరుణంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ట్రోల్ చేస్తున్నాయి. వాస్తవానికి ఎంపీ శ్రీ భరత్ కొంతమంది కార్మిక సంఘ నాయకుల విషయంపై మాట్లాడారు. తన వద్దకు వచ్చి ఒకలా మాట్లాడుతున్నారని.. బయటకు వెళ్లి తనపై దుష్ప్రచారం చేస్తున్నారని.. మాటలను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది కార్మిక నాయకులకు నైతిక విలువలు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ కాంట్రాక్టు పోస్టులను లక్షలకు లక్షలు అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆ నాయకులే కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గాజువాక లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియా ప్రతినిధులను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. కార్మిక నాయకులది రాజకీయ ఎత్తుగడగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రజలే అలాంటి వారిపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరగదని కూటమినేతలు చెబుతున్నారు. అందుకే కేంద్ర



ప్రభుత్వం రూ. 11 వేల కోట్లకు పైగా నిధులను సమకూర్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే ఆ ప్లాంట్ ఉత్పత్తి కోసమే ఈ నిధులను చెబుతుండగా.. అటువంటప్పుడు సొంత గనులు కేటాయించవచ్చు కదా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల 32 విభాగాలకు సంబంధించి ప్రైవేటీకరణ జరిపిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగదని.. కూటమి నేతలు మోసం చేస్తున్నారన్న విమర్శలు వైసీపీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే వైసిపి ముసుగులో కొంతమంది కార్మిక నేతలు మాట్లాడుతున్నారన్న అనుమానం టిడిపి నాయకుల్లో ఉంది. అందులో భాగంగానే ఎంపీ శ్రీ భరత్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు

# ఉత్తరాంధ్రపై కూటమి ఫోకస్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 5,

చంద్రబాబు- పవన్ ఫోకస్ అక్కడే. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. ఏపీలో టీడీపీ కూటమి నేతలు ఉత్తరాంధ్ర మీద పూర్తి ఫోకస్ పెట్టేశారు అందుకే వరుసగా పర్యటనకు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఒకరి తరువాత ఒకరు ఉత్తరాంధ్రాకు వస్తూనే ఉన్నారు. చంద్రబాబు విషయమే తీసుకుంటే గత నెల 29న వచ్చి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న బాబు సెప్టెంబర్ 2న మరోసారి విశాఖ వచ్చి స్థానిక అధికార కార్యక్రమాల్లో పాల్గొన్నారు తిరిగి ఈ నెల 5న ఆయన విశాఖ వస్తున్నారు. ఒక వారంలో మూడు సార్లు బాబు రావడం అంటే రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అయితే గత నేల చివరిలో నాలుగు రోజుల పాటు విశాఖలో ఉన్నారు ఆయన జనసేన పార్టీ సమావేశాలను నిర్వహించారు బహిరంగ సభతో ఆయన విశాఖ జనాలను పలకరించారు. తిరిగి పవన్ కళ్యాణ్ ఈ నెల 5న విశాఖ వెళ్లారు ఆయన అల్లూరి జిల్లా అరకులోని గిరిన ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు. ఆదివాసీల పండుగలో ఆయన పాల్గొంటారు అని అంటున్నారు. నారా లోకేష్ కూడా గత నెలలో మూడు రోజుల పాటు విశాఖలో ఉంటూ స్థానికంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన ఢిల్లీ పర్యటన తరువాత వచ్చే వారంలో విశాఖకు వస్తారని అంటున్నారు. కూటమిలోని ముగ్గురు అగ్ర నాయకులు విశాఖతో పాటు ఉత్తరాంధ్ర మీద దృష్టి పెట్టడానికి కారణం ఈ ప్రాంతాన్ని తాము విస్మరించడం లేదని బలంగా చెప్పడానికే అని అంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. దానిని వైసీపీ కూడా హైలెట్ చేసింది. దాంతో 2019 ఎన్నికల్లో టీడీపీ బాగా దెబ్బ తిన్నది. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజధాని విశాఖ అని ప్రకటించింది కానీ అమలు చేయలేకపోయింది. విశాఖ వాసులతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు రాజధాని అమరావతిగా ఉండడానికి సమ్మతి తెలిపినా తమ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని తీవ్రంగా కోరుకుంటున్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ అయితే లేదని అంటున్నారు. ఇపుడు చూస్తే అమరావతి చుట్టూనే కూటమి ప్రభుత్వం ఆలోచనలు ఎక్కువగా తిరుగుతున్నాయని వైసీపీ విమర్శిస్తోంది. తాజాగా వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ మీడియాతో మాట్లాడుతూ విశాఖలో ఈవెంట్లు అమరవతిలో పేమెంట్లు అని హాట్ కామెంట్స్ చేశారు.

విశాఖను కేవలం వాడుకుని వదిలేస్తున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుశా ఇలాంటి విమర్శలు కూడా కూటమిని ఆలోచనల్లో పడవేసి ఉంటాయని అంటున్నారు అందుకే ఉత్తరాంధ్రాను తాము ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని చెప్పడానికి వరసగా పర్యటనలు చేయడమే కాకుండా ఎవరో ఒకరు తరచూ అధికారిక పర్యటనలతో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జనాలలో ఉండేలా చేసుకుంటున్నారు అని అంటున్నారు. అయితే మాటలు ప్రకటనలు ఎంత ఘనంగా ఉన్నా అభివృద్ధి కూడా అంతే గంభీరంగా సాగితేనే ఫలితం ఉంటుంది అని అంటున్నారు.

# లక్ష చీర గణపతి దర్శనాలు నిలిపివేత

విశాఖపట్నం సెప్టెంబర్ 5

భక్తి ముసుగులో వ్యాపారానికి తెర లేపిన నిర్వహుకులకి అధికారులు షాక్ ఇచ్చారు. లక్ష చీరల వస్త్ర గణపతి దర్శనాలు నిలిపివేసారు. లక్ష చీరల గాజువాక వస్త్ర గణపతి మండపం నిర్వహుకుల తీరు వివాదాస్పదంగా మా రింది.

భక్తి ముసుగులోకమర్షియల్ టికెట్స్, చీరల కొనుగోలు చెయ్యడానికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. పోలీసుల అదేశాలు పెడ చెవిన పెట్టి.. దర్శనం ఫీజు, పార్కింగ్ రుసుము, చీరల అమ్మకాలు జరిపారు నిర్వహకులు. భక్తుల భద్రత, సౌకర్యాల పాటించడంలో డొల్ల తనం ఉందని అధికారులు నోటీసులు జారీ చేసారు.

భక్తుల భద్రతకి ప్రమాదం ఉన్న నేపధ్యంలో దర్శనాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. విద్యుత్ నిలిపి వేసి భక్తులని బయటకి పంపించేసారు

# పిఠాపురం వాసులకు కానుకలే కానుకలు

కాకినాడ, సెప్టెంబర్ 5





ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి మరియు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గం పిఠాపురంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఒక రోజు ముందుగానే ప్రత్యేకంగా జరిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న దాదాపు 2,000 మంది ఉపాధ్యా యులు , జూనియర్ కళాశాలల్లోని అధ్యాపకులకు ఆయన కానుకలు అందజేశారు. మహిళా ఉపాధ్యాయులకు చీరలు, పురుష ఉపాధ్యా యులకు ప్యాంటు-షర్టు బహుమతులుగా ఇచ్చారు. ఈ కానుకలను పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల్లోని విద్యాశాఖ కార్యాలయాల ద్వారా ఒక ప్రత్యేక బృందం గురువారం ఉదయం పంపిణీ చేసింది. అధ్యాపకులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కల్యాణ్ ఇటీవల శ్రావణ మాసం సందర్భంగా.. పది వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తన పుట్టింటి ఆడపడుచుల్లాగా చీర, రూపు, పసుపు, కుంకుమ ఇచ్చారు. మనస్పూర్తిగా పూజ చేసుకున్నాం అంటూ పలువురు మహిళలు సంతోషం వ్యక్తంచేశారు. అంతకు ముందు రాఖీ సందర్భిభంగా ఠాపురం నియోజకవర్గం పరిధిలోని వితంతువులకు, ఒంటరి మహిళలందరికీ సోదరుడిగా నేను ఉన్నాననే భరోసా కల్పిస్తూ కానుకలు పంపించారు. పిఠాపురంలో తల్లిదండ్రులు లేని వారి కోసం పవన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు తన వేతనాన్ని ఇస్తున్నారు. ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం... మిగిలిన వేతనం వారి బాగోగుల కోసం ఖర్చు చేస్తున్నారు. ప్రతి నెలా ఇంటి వద్దనే అందిస్వితున్నారు. ఉపముఖ్యమంత్రిగా వచ్చే జీతం అంతా అనాథలకే వెచ్చిస్తున్నారు

# ఇప్పుడు ఏం చేద్దాం... రాధా కార్యకర్తలతో మంతనాలు

విజయవాడ, సెప్టెంబర్ 5

బెజవాడలో ఆ లీడర్‌కి సీనియారిటీ ఉన్నా? కాలం కలిసి రావడం లేదా? వాళ్ళు పోతే వీళ్ళు, వీళ్ళు పోతే వాళ్ళు అంటూ? పదిహేనేళ్ళు వెయిట్ చేశాం. ఇక మావల్ల కాదని ఆ నేత అనుచరగణం ఎందుకు అంటోంది? తమ నాయకుడిని వాళ్ళు ఎలా చూడాలనుకుంటున్నారు? ఇప్పుడాయన ఎలా ఉన్నారు? అసలింతకీ ఎవరా లీడర్? ఏంటాయన ఎదురుచూపుల కథ? బెజవాడ రాజకీయాల్లో వంగవీటి పేరు ఒక బ్రాండ్. ఇంకా చెప్పుకోవాలంటే? ఏపీ పాలిటిక్స్ మొత్తాన్ని కూడా ప్రభావితం చేయగలిగిన పేరు అది. దివంగత వంగవీటి రంగా కుమారుడిగా? రాధాకి కూడా అదే గుర్తింపు ఉంది. తండ్రి ఒకసారి, తల్లి రెండు విడతలు ఎమ్మెల్యేలు అవగా? రాధా ఒక్క విజయానికే పరిమితం అయ్యారు. 20 ఏళ్ల రాజకీయ జీవితంలో మూడు సార్లు పోటీ చేసి ఒక్కసారి మాత్రమే గెలవగలిగారాయన. మొత్తం ఐదు ఎన్నికల్ని చూసిన రాధా? రెండు విడతలు పోటీకి దూరంగా ఉన్నారు. అత్యంత చిన్న వయసులో ఎమ్మెల్యే అయిన రికార్డ్ ఆయన పేరిట ఉన్నా? ఆ ఒక్కసారి మినహా? మరెప్పుడూ ఆయన పవర్‌లోలేరు. ఇపుడు అదే? ఆయన సొంత కేడర్‌ని కలవరపెడుతోందట. తొలిసారి 2004లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి మొదటి ప్రయత్నంలోనే ఎమ్మెల్యే అయ్యారు రాధా. అప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలోకి వచ్చింది. ఆ ఐదేళ్ళు మాత్రమే ఆయన అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ తర్వాత నుంచి రాధా పొలిటికల్ కెరీర్ పరిశీలిస్తే.. ఎన్నడూ అధికారంలో లేరు. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓడిపోయి అధికారానికి దూరమయ్యారు. 2014లో వైసీపీ తరఫున పోటీ చేసి ఓడిపోయి ప్రతిపక్షంలో ఉన్నారు. ఇక 2019లో టిడిపిలో చేరినా?. అప్పుడు ఆ పార్టీకి పవర్ పోయింది. ఈ క్రమంలో? 2024లో వైసీపీలో చేరాలని ప్రతిపాదనలు వచ్చినా? ఆయన మాత్రం టిడిపిలోనే కొనసాగి 20 ఏళ్ల తర్వాత అధికార పార్టీలో ఉన్నారన్నది వంగవీటి వర్గం మాట. నిలకడ లేకుండా? ప్రతి ఎన్నికల టైంలో గెలవబోయే పార్టీ నుంచి ఓడిపోయే పార్టీలోకి వెళ్ళటం ద్వారా అధికారం, పదవులు రాధాకు దక్కకుండా పోయాయన్నది ఆయన వర్గం మాట. అదంతా ఒక ఎత్తయితే? ఇప్పుడు అధికార పార్టీలో ఉన్నాసరే? ఆయనకు పదవులు దక్కడం లేదన్న ఆవేదన పెరుగుతోందట వంగవీటి అభిమానుల్లో. తెలుగుదేశం పార్టీలో రాధా చేరినప్పుడు ఆయనపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వచ్చినా ఖాతరు చేయలేదు. పార్టీకి స్టార్ క్యాంపెయినర్ గా ఎన్నికల్లో పనిచేశారు. ఈసారి గెలిచిన తర్వాత రాధాకు కచ్చితంగా ఎమ్మెల్సీ ఇస్తారని ఆశపడింది ఆయన వర్గం. అధిష్టానం కూడా అంతకు ముందే హామీ ఇచ్చిందని, ఈసారి పార్టీ అధికారంలోకి వస్తే రాధాను ఎమ్మెల్సీగా చూస్తామని ఆయన వర్గం వెయిట్ చేసింది. తనకు ఫలానా పదవి కావాలని రాధా ఎప్పుడూ అడగలేదని, ఆయనకు పదవుల మీద పెద్దగా వ్యామోహం లేదని అంటున్నా? మానేతను ఒక హోదాలో చూడాలన్నది వంగవీటి అభిమానుల ఆశగా చెప్పుకుంటున్నారు. ఆ మధ్య ఖాళీ అయిన ఎమ్మెల్సీ సీట్లలో ఛాన్స్ దక్కకపోవడంతో? మళ్ళీ అవకాశం రావాలంటే? 2027దాకా ఎదురు చూడక తప్పని పరిస్థితి. దీంతో ఇంకెన్నాళ్ళు ఈ వెయిటింగ్ అంటూ డీలా పడుతున్నారట మాజీ ఎమ్మెల్యే అనుచరులు. తమ నాయకుడికి పదవులపై ఆశ లేకపోయినా తాము మాత్రం ఆయన్ని చట్టసభలో చూడాలని కోరుతున్నామన్నది వాళ్ళ మాట. అందుకోసం 15 ఏళ్లుగా వెయిట్ చేస్తున్నామని, టీడీపీ అధిష్టానం ఇకనైనా గుర్తించి ఆయన స్థాయికి తగ్గ పదవి ఇవ్వాలని కోరుతున్నారట. ఇన్నాళ్ళు అవకాశం లేక వెయిటింగ్ లో ఉన్నామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా వెయిటింగ్ అంటే? ఇబ్బందేనంటూ మనసులో మాట బయట పెడుతోందట వంగవీటి అనుచరగణం.



# సీఎంకు కొత్త హెలికాప్టర్

విజయవాడ, సెప్టెంబర్ 5

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భద్రతకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన కోసం అధికారులు కొత్త హెలికాప్టర్‌ను వాడుతున్నారు. సీఎం రెండు వారాలుగా జిల్లాల పర్యటనలకు ఈ కొత్త హెలికాప్టర్‌లోనే వెళున్నారు.

గతంలో ఉన్న పాత హెలికాప్టర్‌కు బదులుగా ఎయిర్‌బస్ హెచ్-160 మోడల్ హెలికాప్టర్‌ను ఎంచుకున్నారు. ఈ కొత్త హెలికాప్టర్ అధునాతన ఫీచర్లతో ఉంది.

ప్రతికూల పరిస్థితుల్లో కూడా ప్రయాణించడానికి అనువుగా ఉంటుందని నిపుణులు తెలిపారు. దీనివల్ల సమయం ఆదా అవుతుంది అంటున్నారు. గతంలో వాడుతున్న బెల్ తయారీ హెలికాప్టర్ చాలా పాతది అంటున్నారు. ఆ బెల్ హెలికాప్టర్ ఎక్కువ దూరం ప్రయాణించడానికి పనికి వచ్చేది కాదట.

అందుకే కొత్త హెలికాప్టర్‌ను తీసుకున్నారు. పాత హెలికాప్టర్‌లో సీఎం ఉండవల్లిలోని తన నివాసం నుంచి గన్నవరం విమానాశ్రయానికి వెళ్లేవారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో గమ్యస్థానానికి చేరకునేవారు.

ఆ తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కార్యక్రమ వేదికకు వెళ్ళేవారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు తన నివాసం నుంచే హెలికాప్టర్‌లో నేరుగా జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. దీనివల్ల చాలా సమయం కలిసి వస్తుందంటున్నారు. కొత్త హెలికాప్టర్‌లో పైలట్‌లతో పాటు ఆరుగురు ప్రయాణించవచ్చు. అలాగే ఇది రక్షణ పరంగా కూడా చాలా మంచిది అంటున్నారు. నిపుణులు ఈ హెలికాప్టర్‌ను ఎంచుకోవడానికి కారణం దాని ప్రత్యేక ఫీచర్లే అని చెబుతున్నారు. కొత్త హెలికాప్టర్ వల్ల సీఎం పర్యటనలు వేగంగా జరుగుతున్నాయని.. సమయం ఆదా అవుతుంది అంటున్నారు .ఉంటే.. దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ (విశాఖపట్నం రైల్వే జోన్ జీఎం) సందీప్ మాథుర్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ మేరకు అమరావతిలోని సచివాలయంలో సీఎంను కలిసి కొత్త జోన్‌కు సంబంధించి అంశాలపై చర్చించారు. జోన్ కోసం జరుగుతున్న కసరత్తు.. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, రూపొందిస్తున్న డీపీఆర్‌ల గురించి సీఎంకు వివరించారు. ఈ క్రమంలో చంద్రబాబు కూడా కొత్త జోన్‌తో పాటూ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై ఆరా తీసినట్లు తెలుస్తోంది.

# కొత్త దశలోకి భారత్- చైనా సంబంధాలు




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో, భారత్?చైనా సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయి. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి. మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా?భారత్‌ను దగ్గర చేశాయి.ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ తీసింది. ఈ టారిఫ్‌లు భారత ఎగుమతులు, ముఖ్యంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా, భారత్ తన ఆర్థిక స్థిరత్వం కోసం చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సమావేశాల్లో ఇరు దేశాల నాయకుల సమావేశం ఈ మార్పుకు నాంది పలికింది. అమెరికా ఒత్తిడి ఎదుర్కొనేందుకు భారత్, చైనా కలిసి నిలబడాలనే సందేశాన్ని ఈ సమావేశాలు ఇచ్చాయి. చైనా కూడా ఈ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ, భారత్‌తో సహకారాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చైనా రాయబారి జు ఫీహాంగ్, ఇరు దేశాల స్నేహం ఆసియా, ప్రపంచ ఆర్థిక వృద్ధికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. 2020 గల్వాన్ లోయ ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికుల మరణం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి ఇరు దేశాలు భారీగా సైన్యాన్ని మోహరించాయి, ఇది మూడు నాలుగేళ్లపాటు ఉద్రిక్తతలను కొనసాగించింది. అయితే, 2014 తర్వాత చైనా భారత భూభాగంలో ఒక్క అంగుళం కూడా స్వాధీనం చేసుకోలేదని, గల్వాన్, డోక్లాం వంటి ప్రాంతాల్లో భారత సైన్యం దృఢంగా నిలబడిందని గమనించాలి. ఇక 1962 భారత్?చైనా యుద్ధంలో చైనా అక్సాయ్ చిన్‌లో 30 వేల చ.కి.మీ భూమిని ఆక్రమించుకుంది. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో చైనా సరిహద్దు అతిక్రమణలకు పాల్పడింది. అయితే, ఇటీవలి కాలంలో చైనా యుద్ధం కాకుండా శాంతి, సహకారాన్ని కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. 2024లో ఎస్‌సీవో సమావేశం తర్వాత చైనా సైనికులను ఉపసంహరించుకోవడం, కమాండెంట్ స్థాయి చర్చలు, విదేశాంగ మంత్రుల పరస్పర పర్యటనలు ఈ దిశలో సానుకూల సంకేతాలు.భారత ఆర్థిక స్థిరత్వం ఈ కొత్త విధానానికి పునాదిగా నిలుస్తోంది. 655 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు, 1% కన్నా తక్కువ జీడీపీ లోటు, నెలవారీ 68.7 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 2.4% రిటైల్ ఇన్‌ఫ్లేషన్, 8.9% సివిల్ ఉత్పాదక రంగ వృద్ధి, 7.8% స్టీల్ వినియోగం వంటి గణాంకాలు భారత్ యొక్క ఆర్థిక బలాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచంలో ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా, 81 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులతో భారత్ ఆర్థిక శక్తిగా ఉద్భవిస్తోంది. ఈ బలమైన ఆర్థిక నేపథ్యంలో భారత్ యుద్ధాన్ని కోరుకోవడం లేదు. అదే సమయంలో, చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించింది

. గల్వాన్ ఘటన తర్వాత నీటిలో కరిగే ఎరువుల తయారీ టెక్నాలజీని అభివృద్ధి చేసుకోవడం ద్వారా చైనా నుంచి ఎరువుల దిగుమతులను గణనీయంగా తగ్గించింది. భారత్ చైనాతో సంబంధాలను మెరుగుపరుచుకుంటున్న ప్పటికీ, పూర్తిగా నమ్మడం లేదు. 1962 యుద్ధం, నెహ్రూ హయాంలో చైనా దురాక్రమణలు, టిబెట్ విషయంలో అనుమానాలు వంటి గత అనుభవాల నేపథ్యంలో భారత్ అతి జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రతిపాదించిన ఎనిమిది సూత్రాలు సరిహద్దు ఒప్పందాలకు కట్టుబడటం, ఎల్‌ఏసీని గౌరవించడం, శాంతి కొనసాగించడం చైనాతో సంబంధాలను నిర్వహించడంలో భారత్ యొక్క వ్యూహాత్మక దృష్టిని చూపిస్తున్నాయి. అదే సమయంలో, భారత్ అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య, రాజకీయ సంబంధాలను బలోపేతం చేస్తోంది. జపాన్‌తో 10 బిలియన్ డాలర్ల వాణిజ్య ఒప్పందం, బుల్లెట్ రైలు చర్చలు, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య ఒప్పందాలు భారత్ యొక్క బహుముఖ విధానాన్ని సూచిస్తున్నాయి. ఈ వ్యూహం ద్వారా భారత్ చైనాకు దగ్గరవుతూనే, దాని ఆధిపత్యానికి లొంగకుండా, అమెరికా ఒత్తిడిని తట్టుకునే సమతూక విధానాన్ని అవలంబిస్తోంది.

# సమాజంలో అధ్యాపకుల పాత్ర కీలకమైనది: ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్ సెప్టెంబర్ 5



సమాజంలో విద్యార్థులకు పాఠాలు నేర్పే అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమైనదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో కంటోన్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలలు, 4కళాశాలలకు చెందిన అధ్యాపకులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకులతో పాటు ప్రస్తుతం విధులలో ఉన్న ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు వారి సేవలను గుర్తించి ప్రశంస పత్రంతో పాటు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ భావితరాలకు విద్యను అందించే ఉపాధ్యాయులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టి అందరికీ సాంకేతికత పట్ల మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించాలని కోరారు. పాఠశాల పూర్తయిన అనంతరం బస్తీలలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా విద్యార్థులను ప్రోత్సహించనునట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులుగా తాము చేస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రోత్సాహం ఉంటే మున్ముందు మరిన్ని నూతన కార్యక్రమాలు తీసుకుంటామని అధ్యాపకులు తెలిపారు.

# ఏపీలో అందరికి హెల్త్ పాలసీ




విజయవాడ సెప్టెంబర్ 4

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని పౌరులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించనుంది. ఈ మేరకు మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ లభించింది. యూనివర్సల్ హెల్త్‌పాలసీని అంగీకరించారు. ఇందులో ఎన్టీఆర్ వైద్య సేవతోపాటు అన్ని కూడా ఇందులో ఇంక్లూడ్ అయ్యి ఉంటాయి. రాష్ట్రంలో తీసుకొచ్చే యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీ ఉంటుంది. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్య బీమా అందేలా కొత్త విధానం రూపకల్పన చేయనున్నారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలుకు నిర్ణయించారు. : ఏఐ ఫోటోలు, వీడియోలు, ఫేక్ న్యూస్ తో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం ఎక్కువైపోయిందని ఏపీ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఫేక్ న్యూస్ కట్టడికి ప్రత్యేక చట్టం తీసుకు రావాలని నిర్ణయించింది. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు సీఎం మంత్రి వర్గ సమావేశంలో చర్చించారు. తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధివిధానాలపై చర్చించారు. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంత్రులు అనిత, నాదెండ్ల, అనగాని, పార్థసారథితో ఉపసంఘం ఏర్పాటు చేశాఋ. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనలను రూపొందించనున్నారు. తప్పుడు పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం చంద్రబాబు ఉపసంఘ సభ్యులకు సూచించారు.సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు పోస్టులు , మిస్ ఇన్ఫర్మేషన్‌ను నిరోధించకపోతే అనేక సమస్యలు వస్తాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు ప్రజలను తప్పుదారి పట్టించకుండా చేయడమే లక్ష్యంగా కొత్త చట్టం తేవాలని నిర్ణయించారు. ఇటీవల వైఎస్ఆర్‌సీపీ వంటి విపక్ష పార్టీలు సామాజిక మాధ్యమాల ద్వారా ఫేక్ ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపణలు ఉండటంతో, ప్రభుత్వం ఈ సమస్యపై తీవ్రంగా స్పందించింది. సమావేశంలో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని నిరోధించేందుకు తీసుకోవాల్సిన విధివిధానాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఫేక్ న్యూస్ ,డెరోగేటరీ పోస్టులు ప్రజలలో అభద్రతా భావాన్ని సృష్టిస్తున్నాయని, ముఖ్యంగా మహిళలు , రాజకీయ నాయకులపై దాడులు పెరుగుతున్నాయని హోంమంత్రి అనిత్ పేర్కొన్నారు. ఇటువంటి పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని, ఇది రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడటానికి అవసరమని ఆమె తెలిపారు. ఇటీవల ఎరువుల కొరతపై వైఎస్ఆర్‌సీపీ ఫేక్ క్యాంపెయిన్ చేస్తోందని సీఎం ఖండించారు, ఇటువంటి ఫేక్ ప్రచారానికి కఠిన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఫేక్ పోస్టులు, ఫేక్ న్యూస్‌లు వైరల్ చేస్తే సెడిషన్ చార్జెస్ వంటి కఠిన శిక్షలు ఉండవచ్చని హోమ్ మంత్రి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి అభివృద్ధి, ఎరువుల సరఫరా వంటి అంశాలపై వైఎస్ఆర్‌సీపీ ఫేక్ ప్రచారం చేస్తోందని టీడీపీ ఆరోపిస్తోంది.

# ఎట్లుండె... ఎట్లాయ్యె...

హైదరాబాద్, సెప్టెంబర్ 5



శీర్షిక చదవగానే ఎక్కడో విన్నట్లు ఉంది కదా.. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ స్లోగన్ 'ఎట్లుండె తెలంగాణ.. ఎట్లమారె తెలంగాణ'ను కాస్త మార్చాం. ఎందుకంటే ఇప్పుడు ఆ స్లోగన్ బీఆర్ఎస్‌కు సరిగ్గా సరిపోతుంది. పవర్ పాలిటిక్స్, ఆధిపత్యపోరు అంతర్గత కలహాలతో పార్టీ సతమతమవుతోంది. తెలంగాణ రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్న పార్టీ, ఇప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో బలంగా ఉద్భవించి, దాదాపు ఒక దశాబ్దంపాటు అధికారంలో కొనసాగిన ఈ పార్టీ, ఇప్పుడు ఓటమి, నాయకుల బయటకు వెళ్లడం, కీలక నాయకుల దూరం వంటి సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. వీటికితోడు తాజాగా అంతర్గత కొట్లాటలు క్యాడర్‌లో అనేక అనుమానాలు, ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ 2001లో కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్)నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం ఏర్పడింది. తెలంగాణ ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన ఈ పార్టీ, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ వ్యూహాత్మక నాయకత్వం, హరీశ్‌రావు, కేటీఆర్, కవిత వంటి కుటుంబ సభ్యుల బలమైన మద్దతు, రాష్ట్ర ప్రజల ఆదరణతో బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలమైన శక్తిగా మార్చాయి. 2014, 2018 ఎన్నికల్లో వరుస విజయాలతో పార్టీ తన ఆధిపత్యాన్ని స్థిరపరిచింది. అయితే, ఈ విజయాల వెనుక కొన్ని సమస్యలు మొదలయ్యాయి. అధికారంలో ఉండగా, బీఆర్ఎస్‌పై వ్యతిరేకత పెరగడం, ఆరోపణలు, కొన్ని విధానాలపై విమర్శలు బలపడ్డాయి. ప్రజల అసంతృప్తి, ప్రతిపక్షాల బలోపేతం క్రమంగా బీఆర్ఎస్ బలాన్ని సన్నగిల్లేలా చేశాయి.2022లో కేసీఆర్ జాతీయ రాజకీయ ఆకాంక్షలతో టీఆర్ఎస్ పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ )గా మార్చారు. ఈ నిర్ణయం పార్టీ దృష్టిని తెలంగాణ రాజకీయాల నుంచి జాతీయ స్థాయికి మళ్లించినప్పటికీ, ఇది తెలంగాణలోని స్థానిక సమస్యల నుంచి దృష్టిని మరల్చిందనే విమర్శలు వచ్చాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఊహించని ఓటమిని చవిచూసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గులాబీ పార్టీ రాజకీయ ఆధిపత్యం క్షీణించింది.2023 ఎన్నికల ఓటమి తర్వాత, బీఆర్ఎస్‌లో అస్థిరత మరింత పెరిగింది. పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్, బీజేపీలో చేరారు. ఇది పార్టీ బలాన్ని మరింత దెబ్బతీసింది. అంతేకాక, కేసీఆర్ కూతురు కవిత ఆధితప్యం కోసం పార్టీ విధానాలను తప్పు పట్టడం అగ్గి రాజేసింది. చివరకు హరీశ్‌రావు, సంతోష్‌రావు టార్గెట్‌గా చేసిన ఆరోపణలు పార్టీ నుంచి సస్పెండ్ చేసే వరకు వెళ్లాయి.

# కవిత ఒంటరి

హైదరాబాద్, సెప్టెంబర్ 5



భారత రాష్ట్ర సమితి చరిత్రలో మహిళా నాయకులు ఎప్పుడు కూడా ఇంత ఐక్యంగా లేరు. నా మీద సస్పెన్షన్ తర్వాత మహిళా నేతలు అందరూ కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సంతోషం. ఇదే నేను కోరుకుంటున్నది. అధ్యక్షుడికి.. కింది స్థాయి కార్యకర్తకు యాక్సిస్ ఉండాలని భావిస్తున్నాను. ఇప్పటికైనా మహిళా నేతలను గుర్తించారు" ఇవీ బుధవారం నాటి విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు.. నిన్నటి విలేకరుల సమావేశంలో ఒంటరిగానే కవిత మాట్లాడారు. యాదృచ్ఛికంగా ఆమెను ఒంటరి చేసే ప్రయత్నాలను గులాబీ పార్టీ విజయవంతంగా చేపడుతోంది. గురువారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో గతంలో జాగృతిలో పనిచేసిన వారంతా కవితకు వ్యతిరేకంగా మాట్లాడారు. మేడే రాజీవ్ సాగర్, రాజారామ్ యాదవ్, ప్రశాంత్ వంటి వారు తీవ్ర స్వరంతో కవితను విమర్శించారు. వీరంతా కూడా తెలంగాణ జాగృతిలో కీలకంగా పనిచేశారు. గడచిన 18 సంవత్సరాలుగా వీరంతా కూడా కవిత వెన్నంటే ఉన్నారు. ఎప్పుడైతే కవిత భారత రాష్ట్ర సమితిలో ఉన్న కీలక నాయకుల మీద ఆరోపణలు చేయడం.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఒక్కసారిగా వీరంతా విలేకరుల సమావేశం ద్వారా అసలు విషయాలను బయటపెట్టారు.. తామంతా గులాబీ పార్టీలోనే ఉంటామని.. కెసిఆర్ తోనే కొనసాగుతామని.. కారు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. దీనికి తోడు కవిత చేసిన వ్యాఖ్యలను ప్రముఖంగా ప్రస్తావించారు."ఇన్ని రోజులపాటు మేము మీతో పాటు ప్రయాణం చేశాం. ఎన్నడైనా మీరు మా గురించి అడిగారా.. మా గురించి పట్టించుకున్నారా.. మేము ఏం తిన్నాం.. ఎలా ఉన్నాం.. అని అడిగారా లేదు కదా.. అలాంటప్పుడు మిమ్మల్ని కల్వకుంట్ల తారకరామారావు ఎందుకు అడగాలి.. మీ గురించి ఎందుకు పట్టించుకోవాలని" జాగృతి నేతలు ప్రశ్నించారు.కవిత చేసిన వ్యాఖ్యలతో ఒక రకంగా భారత రాష్ట్ర సమితి రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్నది. సోషల్ మీడియాలో కాంగ్రెస్, బిజెపి నాయకులు గులాబీ పార్టీని తీవ్రంగా విమర్శిస్తున్నారు. కవితకు సంఘీభావంగా మాట్లాడుతున్నారు. దీంతో గులాబీ పార్టీ పెద్దలు రంగంలోకి దిగి కవితకు అండగా ఉన్న వారందరినీ కూడా బయటకు పిలిపించి మాట్లాడించారు. ఆమెకు వ్యతిరేక స్వరం వినిపించేలా చేశారు. మొత్తంగా ఆమెను ఒంటరి చేసే ప్రయత్నాన్ని విజయవంతంగా అమలు చేశారు. ఇటీవల జాగృతికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని కవిత ఎంపిక చేసిన క్రమంలో.. వీరందరికీ కూడా స్థానం లభించలేదు. బహుశా అందువల్లే కవిత మీద విమర్శలు చేస్తున్నారని జాగృతి నాయకులు అంటున్నారు.. కీలక నాయకులు కవితకు వ్యతిరేకంగా స్వరం వినిపించిన నేపథ్యంలో.. జాగృతి అధినాయకురాలు ఎలాంటి అడుగులు వేస్తారు.. గులాబీ పార్టీ పెద్దల కుట్రలను ఎలా తిప్పి కొడతారు.. అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది.

# ఆందోళనలో రైతులు..

వరంగల్, సెప్టెంబర్ 5



యూరియా కోసం రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. యూరియా కోసం గంటల తరబడి లైన్ లో వేచివున్న రైతులకు యూరియా లేదని చెప్పడంతో కోపోద్రిక్తుల య్యారు. ఆగ్రహంతో ఎరువులు అమ్మే షాపుపై దాడి చేశారు. రాళ్ల వర్షం కురిపించారు. అంతేకాకుండా ఆ షాపు గోదాంలో ఉంచిన యూరియా బస్తాలను ఎత్తుకెళ్లారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రోమోర్ షాపు ముందు యూరియా కోసం సుమారు 4 వందల మంది ఉదయం నుంచి వేచి చూస్తున్నారు. తమ వంతు ఎప్పుడు వస్తుందా అని ఆశగా నిద్రాహారాలు మానేసి షాపు ఎదుటే నిలబడి ఉన్నారు. అయితే సాయంత్రానికి యూరయా అయిపోయిందని గ్రోమోర్ షాపు యజమాని మూసేసి వెళ్లిపోయాడు. ఉదయం నుంచి కాళ్లు వాచిపోయేలా నిలబడి ఉన్న రైతులు ఆ మాట విన్నాక ఆగ్రహంతో ఊగిపోయారు. ఎరువులు లేవని చెప్పడం ఏంటని నిలదీశారు. కోపాన్ని పట్టలేని రైతులు కొందరు షాపుపై రాళ్ల దాడి చేశారు. షాపు ఎదుట ఉన్న చెక్కలకు నిప్పు పెట్టారు. ఇన్ని చేసిన ఆగ్రహం చల్లారని రైతులు షాపునకు అనుబంధంగా ఉన్న గోదాంపై దాడి చేశారు. అందులో ఉన్న ఎరువుల బస్తాలు మోసుకెళ్లారు. పరిస్థితి చేయిదాటిపోయందని గ్రహించిన షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు రంగప్రవేశం చేశారు. గోదాం నుంచి ఎరువులు ఎత్తుకెళ్లిపోతున్న రైతులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇటు రైతులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు సీరియస్ యాక్షన్‌కు దిగారు. ఉద్రిక్తతను తగ్గించేందుకు కొందు పోలీసులు రైతులతో మాట్లాడి వారిని శాంతింపజేయడంతో వివాదం ముగిసింది. భాగంగా గోదాంలో ఉన్న యూరియా పంపిణీ చేస్తామని రైతులకు పోలీసులు హామీ ఇచ్చారు. దీంతో అప్పటికప్పుడు రైతులను క్యూలో నిలబెట్టి ఒక్కోరైతుకు ఒక్కో బస్తా పంపిణీ చేశారు.

సీఎం కామెంట్స్

యూరియా కొరతపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు. యూరియా కొరతపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. యూరియా పంపిణీపై రాష్ట్రంలో అసత్య ప్రచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. 'రైతులు చాలా సేపు లైన్ లో నిలబడి అలిసిపోతున్నారు.. అసలు యూరియానే లేదని చెబుతున్నారు. రాష్ట్రంలో యూరియా సరిపడా అందుబాటులో ఉంది. అయితే అందరూ ఒకే దగ్గర ఉండేసరికి లైన్ పెద్దగా ఉంటుంది. క్యూలో చివర ఉన్న వాడికి యూరియా పంపిణీ చేయాలంటే 8 గంటల సమయం పడుతుంది. ఆ 8 గంటలు లైన్ లో నిలబడలేక సహనం లేక ధర్నాలకు దిగుతున్నారు. యూరియా కేంద్రం వద్ద ఉన్న రైతులను కొంత మంది కావాలనే తీసుకెళ్లి, రోడ్డుపై కూర్చోపెడుతున్నారు. ధర్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు...

## అందంగా అలంకరించిన రథాల్లో శోభయాత్ర గణనాధునికి వీడుకోలు పలుకుతున్న భక్తులు

కరీంనగర్ సెప్టెంబర్ 5

ఆదిదేవుడు విఘ్నాలను తొలగించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు ముగిసాయి. విభిన్న ఆకృతుల్లో వాడవాడన కొలువైన గణనాధునికి నిమజ్జనంతో వీడ్కోలు పలుకుతున్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలు కన్నుల పండువలా జరుగుతున్నాయి. ఊరు వాడ తేడా లేకుండా గల్లి గల్లిన విభిన్న ఆకృతుల్లో వెలిసిన గణనాధులను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన రథాలలో గణనాథుని శోభయాత్ర నిర్వహిస్తున్నారు. ఆటపాటలతో గణనాథున్ని కొలుస్తూ ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అభిషేకాలు అందుకున్న బొజ్జ గణపతయ్యను గంగమ్మ ఒడికి సాగనంపారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలో నిన్నటి నుంచే నిమజ్జనోత్సవం జరుగుతుంది. నిమజ్జనోత్సవం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గీతే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ లో వెలసిన దాదాపు 3000 విగ్రహాలను కరీంనగర్ సమీపంలోని చింతకుంట కెనా ల్ మానకొండూరు చెరువులో కొత్తపెల్లి చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా కరీంనగర్ లో ట్రాఫిక్ ఆంక్షలు పెట్టారు. కరీంనగర్ వరంగల్, జగిత్యాల రూట్లో వాహనాలను దారి మళ్ళించారు. నిమజ్జనం శాంతియుతంగా కొనసాగేలా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా గణేశుని శోభయాత్ర సాగుతూ నిమజ్జనం జగుతుంది. శోభయాత్ర ద్వారా చారిత్రాత్మకమైన టవర్ సర్కిల్ ప్రాంతానికి గణేష్ విగ్రహాలు చేరుతుండగా అధికారులు రాజకీయ పార్టీల నేతలు పుర ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించి ముందు నిమజ్జనానికి పంపిస్తున్నాను. బై బై గణేశా అంటూ గంగమ్మ ఒడికి సాగనంపారు.

# రెండు ఆర్వోబీలు...

మెదక్, సెప్టెంబర్ 5

తెలంగాణలో చాలా వరకు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు లేక ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని ప్రాంతాల్లో రైల్వే బ్రిడ్జిల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బ్రిడ్జి నిర్మాణాలు పూర్తయ్యాయి. మరికొన్ని చోట్ల ఆ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. తాజాగా మెదక్ ఎంపీ.. చేగుంట ప్రాంతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఏళ్లుగా చేగుంట పరిసర ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చివరికి ఆరంభం కానుంది. గురువారం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని శుభారంభం చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రతి రోజూ రైల్వే గేట్ మూసేయడంతో ప్రజలు గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారు.పాఠశాలకు వెళ్లే పిల్లలు, ఉద్యోగానికి వెళ్లే కార్మికులు, అత్యవసర పనులతో బయటకు బయలుదేరిన సాధారణ ప్రజలు గడచిన దశాబ్దాలుగా తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్రం ముందుకొచ్చింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేకంగా నిధులు కేటాయించడం వల్లే ఈ ప్రాజెక్ట్ సాధ్యమైంది అని అన్నారు.

2016లో కేంద్రం సగం నిధులు మంజూరు చేసినా.. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడంతో పనులు ప్రారంభం కాలేదని ఆయన గుర్తు చేశారు. తాజాగా కేంద్రం పూర్తి నిధులు కేటాయించడం వల్ల ప్రజల కల నిజమవుతోందని వివరించారు. "నేను ఎంపీగా ఢిల్లీలో కూర్చొని ఉండే వ్యక్తిని కాను. గెలిచినప్పటి నుంచి నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు వింటూ పరిష్కారానికి కృషి చేస్తున్నాను" అని అన్నారు. అలాగే.. ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా కాంట్రాక్టర్ వేగంగా పని చేయాలని సూచించారు. అవసరమైతే రెవెన్యూ, పోలీస్ శాఖల సహకారం తీసుకోవాలని అన్నారు

ప్రజల కోరిక మేరకు చిన్న శంకరంపేట, మసాయిపేట ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం దేవగిరి ఎక్స్‌ప్రెస్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లను చేగుంట వద్ద ఆపాలని రైల్వే అధికారులను కోరారు

రైల్వే డీఆర్ఎం సంతోష్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. రోజూ దాదాపు లక్షా ఇరవై వేల మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోడ్డు ఓవర్ బ్రిడ్జి పూర్తయితే వారికి మంచి భద్రత, సమయ పాలన కలుగుతుందని చెప్పారు. త్వరలో వడియారం రైల్వే స్టేషన్‌లో కొత్త ప్లాట్‌ఫారమ్, రిజర్వేషన్ కౌంటర్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు

# సామాజిక తెలంగాణ సాధ్యమా

**హైదరాబాద్, సెప్టెంబర్ 5**

తెలంగాణ రాజకీయాల్లో గత పాతికేళ్లలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కొన్ని రాజకీయ పరిణామాలు సరికొత్త శకానికి తెరలేపగా, మరికొన్ని టీ కప్పులో తుపాను మాదిరి సమసిపోయాయి. పాతికేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ పార్టీ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి సరికొత్త రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. అదే మాదిరిగా ఇప్పుడు ఆయన కుమార్తె కవిత, తండ్రి స్థాపించిన భారతీయ రాష్ట్ర సమితి నుంచి బయటకు వచ్చి, ఆయన మార్గంలోనే నడుస్తూ కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తారా అనే చర్చ మొదలైంది. కేసీఆర్ ప్రస్థానం ఉద్యమపరంగా, రాజకీయపరంగా ఒక చరిత్ర సృష్టించింది. అదే రీతిలో కల్వకుంట్ల కవిత ప్రస్థానం తెలంగాణ రాజకీయాల్లో ఎలా ఉండనుందనే చర్చ నడుస్తోంది. వీరిద్దరి రాజీనామాల పర్వానికి దారితీసిన పరిస్థితులపై ఈ కథనం విశ్లేషిస్తుంది. 2001 వరకు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలుగుదేశం పార్టీలో ఒక సాధారణ నేతగా మాత్రమే గుర్తింపు పొందారు. అయితే తన రాజకీయ సామర్థ్యంతో మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ వంటి పదవులను అలంకరించారు. పార్టీలో తనకు తగిన గుర్తింపు లభించలేదన్న భావన, మంత్రి పదవి ఇవ్వలేదన్న ఆగ్రహంతోనే కేసీఆర్ టీడీపీ సభ్యత్వానికి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేశారని కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతారు. మరికొందరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పదవులను త్యాగం చేశారని అంటారు. ఏది ఏమైనప్పటికీ, టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి, 2001లో కేసీఆర్ తెలంగాణ



సాధనే తన లక్ష్యమని ప్రకటిస్తూ తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. అప్పటి నుంచి ఆయన ఉద్యమ కార్యాచరణలో, ఎన్నికల రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తూ 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ఆ తర్వాత 2014 నుంచి 2023 వరకు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించారు. ఇలా ఆనాడు కేసీఆర్ టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసిన తర్వాత తన రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చవి చూసినా తెలంగాణ రాజకీయాల్లో తనదైన చరిత్రను లిఖించుకున్నారు. అమెరికాలో ఉన్న కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత 2006లో తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెట్టారు. అదే ఏడాది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ అనే లక్ష్యంతో తెలంగాణ జాగృతి అనే సంస్థను స్థాపించారు. బతుకమ్మ పండుగను తెలంగాణ ఉద్యమంలో భాగంగా చేయడంలో ఆమె కృషి చేశారు. 2006 నుంచి తెలంగాణ వచ్చే వరకు అంటే 2014 వరకూ అనేక ఉద్యమ కార్యాచరణలలో ఆమె భాగస్వామిగా ఉన్నారు. 2014లో నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఉంటూనే ఇటీవలే పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం, పార్టీ లైన్‌కు భిన్నంగా తెలంగాణ జాగృతి పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం వంటివి ఆమె చేశారు. అయితే పార్టీ సీనియర్ లీడర్ హరీశ్ రావు, మరో కీలక నేత సంతోష్ రావు తనపై కుట్రలు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతికి వారే కారకులని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో పార్టీ అధ్యక్షుడు, తండ్రి అయిన కేసీఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఆమె తన పదవులకు రాజీనామా చేశారు. ఇక తన కార్యాచరణ తనది అని ఆమె మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఆనాడు కేసీఆర్ రాజీనామా వ్యవహారం, ఈనాడు కవిత రాజీనామా వ్యవహారం చూస్తే, ఇద్దరూ మరో కొత్త రాజకీయానికి తెరలేపేందుకే అన్న పోలిక స్పష్టంగా తెలుస్తోంది. ఆనాడు కేసీఆర్ టీడీపీలో అవమానాలు భరించలేక, పార్టీలో గుర్తింపు లభించకపోవడం, మంత్రి పదవిని ఇవ్వకపోవడం వంటి కారణాల వల్ల టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసినట్లు చెబుతారు. కవిత కూడా అదే రీతిలో పార్టీలో అంతర్గత సంక్షోభం, నాయకత్వంపై ఆగ్రహంతోను, తనకు సరైన గుర్తింపు ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నారన్న కారణాల వల్లే బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడం జరిగిందని తెలుస్తోంది. అయితే ఆనాడు కేసీఆర్‌కు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం అనే ఒక స్పష్టమైన లక్ష్యం ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన రాజీనామా నిర్ణయం తీసుకోవడం వల్ల కొత్త పార్టీ పెట్టి లక్ష్యాన్ని సాధించగలిగారు. కవిత తన భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టత ఇవ్వకపోయినా, 'సామాజిక తెలంగాణ' అనే లక్ష్యం పెట్టుకుని పని చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. తన తండ్రి మాదిరిగానే పార్టీని స్థాపించి, ఆ పార్టీ ద్వారా సామాజిక తెలంగాణ అంటే అన్ని వర్గాల వారికి సమాన వాటా అనే నినాదంతో ముఖ్యంగా బీసీ వర్గాలను ఆకట్టుకునేలా కార్యాచరణ ఉంటుందని తెలుస్తోంది. అయితే తండ్రి బాటలో నడిచి ఆమె సక్సెస్ అవుతారా, ప్రజలు కవిత రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా నిలుస్తారా లేదా అన్నది మాత్రం వేచి చూడాలి.

## కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య పొలిటికల్ వార్

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 5

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసి పరువు నష్టం కలిగించిన కాంగ్రెస్ నాయకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం పార్టీ పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి మీడియాతో మాట్లాడుతూ...అధికారం ఉంది కదా అని నోటికి ఏది వస్తే అది మాట్లాడతామంటే పడటానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. ఇటీవల కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోయి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని.. కర్రె వెంకటయ్యను అసభ్య పదజాలంతో ధూషించడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు..... నాయీ బ్రాహ్మణుల వద్ద నుంచి డబ్బులు తీసుకోలేదో వివరణ అడిగితే రెచ్చిపోయి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. కర్రె వెంకటయ్య మచ్చలేని నాయకుడని ఆయన రెండు సార్లు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా గెలుపొందడమే కాకుండా.. 2001 నుంచి బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడిగా కొనసాగుతున్నారని గుర్తుచేశారు . పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసే నాయకుడని వివరించారు. దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసి గెలుపొందాలన్నారు. విరమర్శలు వస్తే... ప్రతి విమర్శలు చేసే సమయంలో ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. కొండపైన వర్తక వ్యాపారుల వద్ద మీ నాయకుడు డబ్బులు తీసుకున్నాడో లేదో యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవుడి పైన ప్రమాణం చేసి చెప్పాలన్నారు. నాయీ బ్రాహ్మణుల విషయంలోనూ కొడై కూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె శ్రీధర్, ఆవుల సాయి, సయ్యద్ బాబా, బండి వాసు, దండబోయిన వీరేష్, సూదగాని శ్రీకాంత్, గ్యాదపాక క్రాంతి, గుండ్లపల్లి వెంకటేష్, గౌడ శ్రీశైలం, ఒగ్గు మల్లేష్, ఆకుల శేఖర్, సర్దార్ సయ్యద్ తదితరులున్నారు.

## కల్వకుంట్ల పాయో...దేవనపల్లి వచ్చె

**హైదరాబాద్, సెప్టెంబర్ 5**

మారిన కవిత ఇంటిపేరు! రాజకీయాలు క్రూరమైనవి. తేడా వస్తే తల్లి, తండ్రి, మామ, కూతురు, అల్లుడు ఏవీ గుర్తుకు రావు. ప్రయోజనాలు ఒక్కటే ప్రధానం. రాజకీయాలు క్రూరమైనవి. తేడా వస్తే తల్లి, తండ్రి, మామ, కూతురు, అల్లుడు ఏవీ గుర్తుకు రావు. ప్రయోజనాలు ఒక్కటే ప్రధానం. బీఆర్ఎస్‌కు కొరకరాని కొయ్యగా మారిన కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత, సొంత పార్టీ శ్రేణులకు టార్గెట్ అయ్యారు. రాజకీయ ప్రత్యర్థుల అస్త్రాలను అందిస్తూ, పార్టీని బద్నాం చేస్తోందని కవితపై బీఆర్ఎస్ కార్యకర్తలు , నాయకులు రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల నాడు కవితను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. ఆ మరుసటి రోజు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి ఆమె రాజీనామా చేశారు. దీంతో ఆమెకు బీఆర్ఎస్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఇదే సందర్భంలో కల్వకుట్ల కవిత ఇంటి పేరును కూడా బీఆర్ఎస్ మార్చేసింది. దేవనపల్లి కవిత అని ఆమెను పిలవడం ఆసక్తికర పరిణామం. కవిత భర్త అనిల్‌కుమార్ ఇంటిపేరు దేవనపల్లి. ఇంతకాలం కవిత తన పుట్టింటి ద్వారా సంక్రమించిన ఇంటిపేరుతోనే రాజకీయంగా పాపులర్ అయ్యారు. అయితే కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు కాస్త, రాజకీయ రంగు పులుముకోవడంతో అటు వైపు నుంచి కూడా అదే రేంజ్‌లో ఎదురు దాడికి దిగుతున్నారు. అందుకే కవితకు కల్వకుంట్ల ఇంటి పేరుకు సంబంధం లేదని ప్రచారం మొదలు పెట్టారు. ఇకపై మెట్టినింటి ఇంటిపేరుతోనే రాజకీయంగా ఏదైనా చూసుకోవాలని బీఆర్ఎస్ అభిప్రాయం. వైఎస్ జగన్‌తో రాజకీయంగా విభేదించిన షర్మిల విషయంలోనూ వైసీపీ ఇదే స్టాండ్ తీసుకున్న సంగతి తెలిసిందే. షర్మిల భర్త అనిల్‌కుమార్ ఇంటి పేరు మొరుసుపల్లి. అయితే షర్మిల మాత్రం తన తండ్రి వైఎస్సార్ పేరు ప్రతిష్టలను వాడుకుంటున్నారు. షర్మిల రాజకీయ అడుగులు తమ నాయకుడు జగన్‌కు నష్టం తెస్తుండడంతో ఆమెతో వైఎస్సార్ కుటుంబానికి సంబంధం లేదని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అంటున్న మాట. అందుకే ఆమె వైఎస్ షర్మిల కాదు?మొరుసుపల్లి అని వైసీపీ శ్రేణులు చెప్పడం. బీఆర్ఎస్ కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా




చేసిన కవిత తన ట్విట్టర్ హ్యాండిల్ లో కూడా ఆ మార్పులు చేశారు. ఇంతకు ముందు ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అని పెట్టుకున్న కవిత ఇప్పుడు వాటిని తీసేశారు. కేవలం మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అని పెట్టుకున్నారు. అదే విధంగా ట్విట్టర్ అకౌంట్ లో బీఆర్ఎస్ లోగోను కూడా తీసేశారు. ఎడుమ వైపు ఉన్న కారు గుర్తును తొలగించారు కల్వకుంట్ల కవిత. మూడు రోజులు క్రితం కవిత మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.. వ్యాఖ్యలు చేసిన అనంతరం బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకోవడం.. మళ్లీ కవిత కొత్త విషయాలు చెప్పడం అన్నీ రెండు రోజుల గ్యాప్ ల్లోనే అయిపోయాయి. ముందుగా కేసీఆర్ బద్నాం కావడానికి కారణం ఇద్దరు, ముగ్గురే కారణం అని చెప్పింది.. 'హరీష్ రావు, సంతోష్ రావు, మెగా కృష్ణా రెడ్డి వల్లే కేసీఆర్ ఇన్ని మాటలు పడుతున్నారు. నా మీద కూడా అనేక ఆరోపణలు చేశారు. కానీ నేను వాటిని తట్టుకుని నిలబడ్డాను. హరీష్ రావు, సంతోష్ లు అవినీతి అనకొండలు. కేసీఆర్ చుట్టూ అవినీతి అనకొండలు చేరి మరకలంటిస్తున్నారు' అని ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. అన్నంత పనే చేసిందిగా.. ఇద్దరి ఇరిగేషన్ అధికారుల వద్ద వందల కోట్లు దొరికాయని కూడా కవిత ఆరోపణలు చేశారు. 'అధికారుల వెనుక ఎవరున్నారో దర్యాప్తు చేయండి.. కాళేశ్వరం అవినీతిలో హరీష్ రావు పాత్ర లేదా..? అందుకే హరీష్ ను ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు.. వాళ్ల స్వార్థం కోసమే అవినీతికి పాల్పడ్డారు' అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పై సీబీఐ కేసుల దాకా వచ్చాక పార్టీ ఉంటే ఎంత, పోతే ఎంత? అని కూడా మాట్లాడారు. ఇప్పుడు అన్నట్టుగానే బీఆర్ఎస్ పేరు, లోగోను ట్విట్టర్ నుంచి తీసేశారు

## అధికారులలో కాళేశ్వరం టెన్షన్..

**హైదరాబాద్, సెప్టెంబర్ 5**

ఆ అధికారులకు కొత్త టెన్షన్ పట్టుకుందా? గండం గట్టెక్కాంరా.. దేవుడా అని ఊపిరి పీల్చుకుంటున్న టైంలో? పిడుగు పడ్డట్టయిందా? మళ్ళీ క్వశ్చన్ టైం వచ్చేసిందంటూ టెన్షన్ పడుతున్నారా? చివరికి కొందరు రిటైర్డ్ ఐఎఎస్‌లకు కూడా మనశ్శాంతి లేకుండా పోయిందా? ఎవరా ఆఫీసర్స్? ఎందుకు వాళ్ళలో టెన్షన్ పెరుగుతోంది? తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సంచలన నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. అదే ఇప్పుడు స్టేట్‌లోని పలువురు సీనియర్ ఐఏఎస్‌లను టెన్షన్ పెడుతోందట. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను అసెంబ్లీలో పెట్టింది ప్రభుత్వం. దాని మీద సుదీర్ఘ చర్చ జరిగాక సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది సర్కార్. ఆ నిర్ణయమే ఐఎఎస్‌లను షేక్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కుంగుబాటుపై విచారణ కోసం కమిషన్‌ను నియమించగా? 15 నెలల తర్వాత 665 పేజీల నివేదిక అందజేసింది. ఆ నివేదికలో మాజీ సీఎస్ ఎస్కే జోషి, అప్పటి సీఎం సెక్రటరీ స్మితా సభర్వాల్ పని తీరును తప్పు పట్టింది కమిషన్. సుమారు పది మంది ఐఏఎస్ లను విచారించి ఇద్దరినే తప్పుపట్టింది. అందర్నీ క్రాస్ ఎగ్జామిన్ చేసి ఫైనల్‌గా ఆ నిర్ణయం తీసుకుంది కమిషన్. అంతకు ముందు ప్రాజెక్టులో పని చేసిన వివిధ స్థాయిల్లోని ఇంజనీర్లను కూడా ప్రశ్నించింది. మాజీ ఈఎన్‌సీలు సి.మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, ఈఎన్‌సీ బి.హరిరామ్‌లను, ఆ తర్వాత సీఎంవో మాజీ కార్యదర్శి స్మితా సభర్వాల్, మాజీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శులు ఎస్‌కే జోషి, సోమేశ్‌కుమార్, ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావులను కూడా సాక్షులుగా పిలిచి విచారించింది. అంతా ఒక ఎత్తయితే? ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించడంతో? గతంలో ఊపిరి తీసుకున్న అధికారుల్లో కూడా భయం పట్టుకున్నట్టు తెలుస్తోంది. కమిషన్ పిలిచి ప్రశ్నించడానికి, సీబీఐ దర్యాప్తునకు చాలా తేడా ఉంటుంది. ఒక్కసారి ఆ దర్యాప్తు సంస్థ అడుగుపెడితే? బాగా లోతుల్లోకి వెళ్తుంది. అది ఎట్నుంచి ఎటు తిరుగుతుందో తెలియదు. అందుకే గతంలో? ఈ ఇష్యూలో పేర్లు నలిగి, తర్వాత కమిషన్ రిపోర్ట్‌లో లేని అధికారుల్లో టెన్షన్ మొదలైనట్టు



తెలుస్తోంది. గతంలో పీసీ ఘోష్ కమిషన్ విచారణ సందర్భంగా ఇబ్బందులు పడ్డామని భావిస్తున్న అధికారులు కూడా? ఇప్పుడు సిబిఐ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. తమకు ఏమీ తెలియదని, నాటి ప్రభుత్వ పెద్దలు చెబితేనే పనులు చేశామని, మూడేళ్ళ కిందటి విషయాలు మాకు గుర్తుకు లేవని కమిషన్‌కు సమాధానాలు చెప్పారట చాలా మంది అధికారులు. మరిప్పుడు సీబీఐ అధికారులు ఎంటరై వాళ్ళ స్టైల్‌లో ప్రశ్నలు సంధిస్తే? వీళ్ళేం సమాధానం చెబుతారోనన్న చర్చ జరుగుతోంది

## అధర్మాన్ని సహించం... అన్యాయాన్ని ఉపేక్షించం

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 5

యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం బస్టాండ్ దగ్గర బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని, బాణసంచా పేల్చి , ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య ఈ విషయమై మాట్లాడుతూ... శ్రీ స్వామి వారి విద్యుత్ స్తంభాలకు యాడ్ ఏజెన్సీ లైటింగ్ బోర్డ్ లు అక్రమంగా అమర్చి.. దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారు. దీనిపై బీజేపీ మూడు నెలలుగా గట్టిగా పోరాటం చేస్తూ ఈఓ కు ,ఎండోమెంట్ కమిషనర్ కు ,ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ,ఎండోమెంట్ మంత్రివర్యులుకి, సీఎం పేషీ లో కూడా ఫిర్యాదు చేసి... ఎన్నో నిరసన కార్యక్రమాలు నిర్వహించి.. పోరాటం చేసిన ఫలితంగా గత రాత్రి ఆ లైటింగ్ బోర్డులను దేవస్థానం ఈవో తొలగింప చేసినారు. దీనిపై తమ బీజేపీ శ్రేణులం హర్షం వ్యక్తం చేస్తున్నాం ...ఇలాగే ఇక ముందు కూడా అవినీతిపై పోరాటం చేస్తూ... తమపై లేనిపోని నిందలు చేసేటువంటి వివిధ రాజకీయ పార్టీలకు మరొకసారి హెచ్చరిస్తున్నాం... తాము ఎప్పుడూ ధర్మం వైపు నిలబడతాం అని కాదూ రి అచ్చయ్య ప్రకటించారు.

## ఆంధ్ర ఆధార్ కార్డుతో ట్రావెల్ చేయవచ్చు

హైదరాబాద్, సెప్టెంబర్ 6

తెలంగాణలో ఉచిత బస్ ప్రయాణ స్కీమ్ గురించి అధికారులు మరో అప్‌డేట్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అడ్రెస్‌తో ఉన్న ఆధార్ కార్డులు కూడా చెల్లుబాటు అవుతాయని అన్నారు. అంటే ఇప్పుడు ఉన్న ఆంధ్రప్రదేశ్ కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అడ్రెస్‌తో ఉన్న కార్డులను అధికారులు యాక్సెప్ట్ చేస్తారు. ఈ విషయాన్ని గ్రేట్ ఆర్టీసీ రాజశేఖర్ వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చాలా మంది ఆధార్ కార్డులను ఇక్కడి అడ్రెస్‌తో తీసుకున్నారు. అంటే చాలా మంది తెలంగాణలోనే ఉంటుంది. కానీ చివరిలో తెలంగాణ అని కాకుండా ఆంధ్రప్రదేశ్ అని ఉంటుంది. ఇలాంటి కార్డులను చూస్తున్న ఆర్టీసీ కండక్టర్స్ వాటిని నిరాకరిస్తున్నారు. వారికి ఉచిత ప్రయాణ టికెట్ ఇచ్చేందుకు అంగీకరించడం లేదు. అడ్రెస్ లోకల్‌గానే ఉన్నప్పటికీ కేవలం ఆంధ్రప్రదేశ్ ఉందని కారణంతో వారికి ఉచిత ప్రయాణానికి అంగీకరించం లేదు. దీనిపై చాలా మంది మహిళలు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రేటర్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ కీలక ఆదేశాలు ఇచ్చారు. హైదరాబాద్ చిరునామాతో ఉన్న ఆధార్ కార్డు ఉండి ఆంధ్రప్రదేశ్ అని ఉన్నప్పటికీ ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆధార్ కార్డుతోపాటు ఇతర ఐడీ కార్డులు అంటే ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు ఇతర కార్డులు చెల్లుబాటు అవుతాయని రాజశేఖర్ తెలిపారు. లోకల్‌గా అడ్రెస్ ఉండి ఆంధ్రప్రదేశ్ పేరు ఉన్నా కూడా కండక్టర్‌లు తిరస్కరిస్తే తమకు ఫిర్యాదు చేయాలని అన్నారు. దీనికి సంబంధించిన టోల్‌ఫ్రీ నెంబర్‌ను కూడా అధికారులు ఇచ్చారు. 040 69440000 నెంబర్‌కు సమస్యలు ఉంటే తెలియజేయాలని చెప్పారు.

## మోడీకి అల్లు అరవింద్ లెటర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 5**

ప్రముఖ తెలుగు సినీ నిర్మాత, స్టార్ హీరో అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్.. ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఒక లేఖ రాశారు. ఇటీవల తన తల్లి అల్లు కనకరత్నం గారి మరణం పట్ల ప్రధాని మోదీ చూపిన ఆదరణ, సానుభూతికి సమాధానంగా అరవింద్ ఈ లేఖను విడుదల చేశారు. అరవింద్ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ తమ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఈ లేఖను పంచుకుంది."గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి, మా అమ్మ శ్రీమతి అల్లు కనకరత్నమ్మ గారి మరణం పట్ల మీరు దయతో పంపిన సందేశానికి నా తరఫున, నా కుటుంబం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఆమె జీవితం, ఆమె విలువలు, చివరిగా ఆమె చేసిన నేత్రదానం లాంటి ఉదారమైన పనిని మీరు గుర్తుచేసుకున్న తీరు మమ్మల్ని ఎంతగానో కదిలించింది. మీ ఆప్యాయత, గౌరవం మా కుటుంబానికి ఎంతో ఓదార్పునిచ్చాయి.

మీ ఆశీస్సులు, ప్రార్థనలు మాకు ఎప్పటికీ ఒక శక్తిగా నిలుస్తాయి" అని అల్లు అరవింద్ తన లేఖలో పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం అల్లు అరవింద్‌కు ప్రధాని మోదీ ఒక సంతాప సందేశం పంపారు. ఆ లేఖలో, "శ్రీమతి అల్లు కనకరత్నమ్మ గారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. తల్లిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటు. ఆ లోటును ఎవరూ పూడ్చలేరు. ఆమె దయ, కుటుంబం పట్ల చూపిన ప్రేమ ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆమె తన కళ్లను దానం చేయాలన్న నిర్ణయం ఎంతో గొప్పది. అది ఆమెలోని దాతృత్వానికి, కరుణకు నిదర్శనం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు మోదీ తెలిపారు.

## రష్యాకు ట్రంప్ వార్నింగ్

న్యూయార్క్, సెప్టెంబర్ 5

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలని ఇప్పటికే హెచ్చరించిన ట్రంప్.. తాజాగా మరోమారు యుద్ధంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో పుతిన్ కు ఇక తాను చెప్పేదేమీ లేదన్నారు. యుద్ధంపై రష్యా తీసుకునే నిర్ణయం అమెరికాకు అసంతృప్తి కలిగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించే అవకాశం లేకపోలేదని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు వైట్ హౌస్ లోని ఓవల్ ఆఫీసులో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. పుతిన్ నిర్ణయాన్ని బట్టి రష్యాతో ఎలా వ్యవహరించాలో డిసైడ్ చేస్తామని చెప్పారు. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయాన్ని గుర్తుచేస్తూ.. యుద్ధంపై సరైన నిర్ణయం తీసుకోకుంటే మరిన్ని ఆంక్షలు విధిస్తామని తేల్చిచెప్పారు. ఏం జరుగుతుందో వేచి చూడాలని ట్రంప్ వ్యాఖ్యానించారు



రష్యా, చైనాలపై యుద్ధం

అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తమ ప్రధాన ప్రత్యర్థులైన రష్యా, చైనాలను నిలువరించేందుకు సైనిక సన్నద్ధతను గణనీయంగా పెంచాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రక్షణ శాఖకు (పెంటగాన్) స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌లు బీజింగ్‌లో సమావేశమైన నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికాకు వ్యతిరేకంగా ఈ మూడు దేశాల మధ్య బంధం బలపడుతోందనడానికి ఈ భేటీ ఒక సంకేతమని వాషింగ్టన్ భావిస్తోంది. ఈ ఆదేశాలను పెంటగాన్ చీఫ్ పీట్ హెగ్సెత్ ధృవీకరించారు. అయితే, ఈ చర్యలు యుద్ధాన్ని కోరుకోవడం కోసం కాదని, కేవలం "యోధుల స్ఫూర్తిని పునరుద్ధరించడం" కోసమేనని ఆయన ఫాక్స్ న్యూస్‌కు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "గత ప్రభుత్వ బలహీన విధానాల వల్లే దురదృష్టవశాత్తు రష్యా, చైనాలు దగ్గరయ్యాయి. అమెరికా నాయకత్వ లోపానికి ఇది నిదర్శనం. అందుకే మా సైన్యాన్ని పునర్నిర్మించి, నిరోధక సామర్థ్యాన్ని తిరిగి వ్యవస్థీకరించడానికి సిద్ధంగా ఉండాలని అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించారు" అని వివరించారు.' మేము సంఘర్షణను కోరుకోవడం లేదు. యుద్ధాన్ని నివారించడానికి సిద్ధంగా ఉన్నాం అని చైనా, రష్యా సహా ఇతర దేశాలకు మేం స్పష్టం చేశాం" అని హెగ్సెత్ అన్నారు. మరోవైపు, రెండో ప్రపంచ యుద్ధం ముగిసి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో భారీ సైనిక పరేడ్‌ను నిర్వహించారు. ఈ పరేడ్ ను జిన్‌పింగ్ సహా పుతిన్, కిమ్ వీక్షించారు. ఈ నేపథ్యంలో చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాలు ఏకమై అమెరికాకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ట్రంప్ నేరుగా ఆరోపించారు. ట్రంప్ తాజా ఆదేశాలతో అమెరికా సైన్యంలో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని... భవిష్యత్తులో మాస్కో, బీజింగ్‌ల నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక వ్యూహాలు అమలు చేయనున్నారని తెలుస్తోంది.

## ఆదిలాబాద్ జిల్లాలో డ్రైవర్ అత్యుత్సాహం-

అదిలాబాద్, సెప్టెంబర్ 5

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో బుధవారం భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇంద్రవెల్లి మండలంలోని పాటగూడ, అందునాయక్ తండా, మర్కాగూడ సమీపంలోని వాగులు ఉప్పొంగడంతో సట్వాజీగుడా వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఇంద్రవెల్లి నుంచి సట్వాజిగూడతోపాటు మర్కాగూడ, బుర్సన్ పటార్, ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చిచ్ దరి, ఖానాపూర్‌కు రహదారులకు అంతరాయం ఏర్పడింది.

ఇంద్రవెల్లి మండలంలోని బుర్సన్ పటాన్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నిఖిల్ ఆలస్యమవుతుందనీ, అత్యుత్సాహంతో వాగు దాటి వెళ్లేందుకు ప్రయత్నించాడు. ఎవరు చెప్పినా అతడు వినకపోవడంతో ఆయన వాగు దాటించి ప్రయత్నించగా.. వాగులో వరద ఉధృతికి ఆటో కొట్టుకుపోయింది.

వాగులో ఆటో కొట్టుకుపోవడంతో అందులో ప్రయాణిస్తున్న ఎనిమిదిమంది నీటిలో మునిగిపోయారు. వెంటనే స్థానికులు అప్రమత్తమై వాగులోకి దూకి వారిని వాగు ఒడ్డునకు చేర్చి కాపాడారు. ప్రమాద సమయంలో ఆటోలో డ్రైవర్ నిఖిల్‌తోపాటు సట్వాజిగూడకు చెందిన ఇద్దరు, మర్కగూడకు చెందిన ముగ్గురు, బర్గర్‌గూడకు చెందిన ఇద్దరు ఉన్నట్లు చెబుతున్నారు. 8 మందిని కూడా స్థానికులు ఇంద్రవెల్లి ఎస్సై సాయన్న, పంచాయితీ ఈవో సంజీవరావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది వారిని బయటకు తీసి కాపాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పోలీసులు అప్రమత్తమై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎత్తకుండా గస్తికాస్తున్నారు. వాగు ప్రవాహం ఉన్న ఈ ప్రాంతంలో రహదారినీ నిలిపివేశారు.

# ఒకే ప్రేమికుడితో తోడికోడళ్లు జంప్

**కోల్ కత్తా, సెప్టెంబర్ 5**

ఇటీవలి కాలంలో వివాహేతర సంబంధాల కేసులు బాగా పెరిగాయి. భార్య భర్త, పిల్లలు అందమైన కుటుంబం ఉన్నప్పటికీ.. వివాహేతర సంబంధాల వైపు ఆకర్షితులవుతున్నారు. వివాహిత పురుషుడు మరొక మహిళతో సంబంధం పెట్టుకుని ఉంటున్నాడు. లేదా భార్య.. వేరేక వ్యక్తితో అక్రమ సంబంధం వంటి వార్తలు తరచుగా వినిపిస్తూనే ఉన్నాయి. అలాంటి వివాహేతర సంబంధం గురించి ఒక వార్త వెలుగులోకి వచ్చింది. ఇక్కడ విచిత్రం ఏమిటంటే ఇద్దరు మహిళలు ఒక యువకుడిని ప్రేమించారు. అవును ఒకే ఇంటి ఇద్దరు కోడళ్ళు పొరుగు ఇంటి యువకుడిని ప్రేమించారు. ఆ యువకుడితో పారిపోయేందుకు అత్త, మామలకు నిద్రమాత్రలు ఇచ్చారు. ఈ వార్త వైరల్ అవుతోంది. తమ ప్రేమికుడితో పారిపోయిన యువతులు: ఈ వింత సంఘటన సెప్టెంబర్ 01, సోమవారం పశ్చిమ బెంగాల్‌లోని నార్త్ 24 పరగణాలలోని బాగ్దా పోలీస్ స్టేషన్ పరిధిలోని మలిడా గ్రామంలో జరిగింది. ఇద్దరు మహిళలు తమ పొరుగువారి ఇంటిలో నివసిస్తున్న ఒక యువకుడితో పారిపోయారు. ఈ ఇద్దరు మహిళలు ఒకే యువకుడితో ప్రేమలో పడ్డారు. సోమవారం ఇంట్లో ఉన్న తమ అత్త, మామ లతో పాటు ముగ్గురు పిల్లలకు నిద్రమాత్రలు ఇచ్చిన తర్వాత.. ఇద్దరు మహిళలు తమ ప్రేమికుడితో పారిపోయారు. మలిడా గ్రామానికి చెందిన ఇద్దరు సోదరులు యాసిన్ షేక్, అనిసూర్ షేక్. ఈ అన్నదమ్ముల భార్యలు తమ పొరుగున ఉంటున్న ఆరిఫ్ అనే వ్యక్తిని ప్రేమించారు. అతనితో వెళ్ళిపోవడానికి ప్లాన్ చేసి ఇంట్లో కుటుంబ సభ్యులకు నిద్ర మాత్రలు ఇచ్చారు. అనిసూర్ అదే గ్రామంలోని గ్యారేజీలో పనిచేస్తున్నాడు. ఇక యాసిన్ విదేశాలలో పనిచేస్తున్నాడు. గ్యారేజ్ నుంచి ఇంటికి తిరిగి వచ్చిన అనిసూర్ కి తన తల్లిదండ్రులు, ముగ్గురు కుమార్తెలు అపస్మారక స్థితిలో ఉండటం చూశాడు. వెంటనే బాగ్దా గ్రామీణ ఆసుపత్రికి తలించాడు. తన తల్లిదండ్రులకు స్పృహ తిరిగిన తర్వాత.. ఇంట్లో జరిగిన సంఘటనను వారు అనిసూర్ కి జరిగినది చెప్పారు. అప్పుడే తమ ఇంట్లో జరిగిన విషయం అతనికి తెలిసింది. దీంతో అనిసూర్ షేక్ ముగ్గురు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాగ్దా పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

# కారు పార్టీని ఇబ్బందుల్లో పెట్టిన కవిత

**హైదరాబాద్, సెప్టెంబర్ 5**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కవిత రేపు పార్టీకి, ఎమ్మెల్సీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కల్వకుంట్ల కవిత కారు పార్టీని రాజకీయంగా పూర్తిగా ఇబ్బందుల్లోకి నెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిలో హరీశ్ రావు, సంతోష్ రావు ప్రమేయం ఉందని, తన తండ్రి నిర్దోషి అని చెప్పేందుకు కవిత ప్రయత్నం చేశారు. అయితే కల్వకుంట్ల కవిత కేసీఆర్ పై నెగిటివ్ కామెంట్స్ చేయకపోయినా ఆయనకే సూటిగా ఈ విమర్శలు తాకే అవకాశముంది. అది చిన్న పిల్లవాడికైనా అర్థమవుతుంది. కేసీఆర్ ప్రమేయం లేకుండా హరీశ్ రావు, సంతోష్ రావులు అవినీతికి పాల్పడి, వేల కోట్లు సంపాదించుకున్నారని, అక్రమంగా ఆస్తులు కూడబెట్టారంటే నమ్మేవారు ఎవరూ లేరు. ఎందుకంటే గతపదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కు తెలియకుండా ఏమీ జరగదన్న విషయం అందరికీ తెలుసు. కల్వకుంట్ల కవిత మాత్రం తన తండ్రి మంచోడని, వాళ్లిద్దరే విలన్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేసి కేసీఆర్ ను కూడా ఈ వివాదంలోకి లాగేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సమయంలో కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీని ఖచ్చితంగా ఇబ్బందుల్లోకి పడేస్తాయనే చెప్పాలి. పార్టీ నేతగా మాత్రమే కాదు.. కేసీఆర్ కుమార్తెగా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు జనంలోకి నేరుగా వెళతాయి. అసెంబ్లీ సమావేశాల్లో హరీశ్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించుకునేందుకు చేసిన ప్రయత్నాన్ని కవిత దానిపై నీళ్లు కుమ్మరించినట్లయింది. ఇప్పుడు తెలంగాణ సమాజం కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఖచ్చితంగా నమ్ముతుంది. అది కేసీఆర్ చేశారా? హరీశ్ రావు చేశారా. సంతోష్ రావు చేశారా? అన్నది పక్కన పెట్టి బీఆర్ఎస్ చేసిందన్నది మాత్రం అందరికీ అర్థమయింది. అందువల్లనే కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇన్నాళ్లూ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలు రాజకీయపరమైనవిగా జనానికి చెప్పుకునే ఛాన్స్ ఇప్పుడు కారు పార్టీ కోల్పోయిందనే చెప్పాలి. కవిత తన వ్యక్తిగత కక్షలతో పార్టీని రాజకీయ ఇబ్బందుల్లోకి నెట్టిందనే చెప్పాలి. కవిత ఏం ఆశించి... ఎందుకు ఆగ్రహించి ఈ విమర్శలు చేసినా ఏతావాతా నష్టపోయేది పార్టీ మాత్రమే. అది అందరికీ తెలుసు. కవితపై ఒకవేళ పార్టీ చర్య తీసుకున్నప్పటికీ అప్పటికే జరగాల్సి నష్టం పార్టీకి దారుణంగా జరిగిపోయింది. గత కొన్నాళ్లుగా కవిత చేస్తున్న వ్యాఖ్యలు పార్టీని ఇబ్బందిపెడుతున్న కాళేశ్వరం పై చేసిన కామెంట్స్ తో ఇక కోలుకోలేని దెబ్బతీసిందని గులాబీ పార్టీ కార్యకర్తలే వాపోతున్నారు. కవిత వరసగా తన కుటుంబ సభ్యులను, కేసీఆర్ చుట్టూ ఉన్న వారిని టార్గెట్ చేయడంతో ఆ అపప్రథ పెద్దాయనకు కూడా చుట్టుకుని పార్టీకి భవిష్యత్ లేకుండా కవిత చేస్తున్నారన్న అభిప్రాయం పార్టీలో బలంగా వినపడుతుంది. . కల్వకుంట్ల కవితపై సస్పెన్షన్ వేటు వేయడం అంటే బహిష్కరణ కాదు. పార్టీ నుంచి పూర్తిగా బయటకు




పంపలేదు. తిరిగి కల్వకుంట్ల కవిత నేతలతో సయోధ్య కుదుర్చుకుని పార్టీలోకి వస్తానంటే తీసుకునేందుకు వీలుగా కవితపై సస్పెన్షన్ వేటు వేశారు. గతంలో టీఆర్ఎస్ గా ఉన్నప్పుడు, బీఆర్ఎస్ గా మారిన తర్వాత సస్పెన్షన్ అనే మాట వినిపించలేదు. అందరినీ బహిష్కరించడమే. ఆలె నరేందర్, విజయశాంతి, ఈటల రాజేందర్ వరకూ అందరూ బహిష్కరణకు గురయిన వారే. అయితే పేగు బంధం కవితపై బహిష్కరణ వేటు పడకుండా సస్పెన్షన్ వేటుతోనే సరిపెట్టింది. అంటే కల్వకుంట్ల కవిత మళ్లీ కారు పార్టీలోకి రారన్న గ్యారంటీ అంటూ ఏమీ లేదు. తాత్కాలికంగా పార్టీలో తలెత్తుతున్న సంక్షోభాన్ని రూపుమాపడానికే కల్వకుంట్ల కవితప సస్పెన్షన్ తో సరిపెట్టారన్న కామెంట్స్ అన్ని పార్టీల నుంచి వినిపిస్తున్నాయి.

## సీబీఐ కేసు తేలేనా...

# బీజేపీ కోర్టులోకి బంతిని నెత్తిన రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 5**

ఇటీవల కాలంలో రాష్ట్రమంతా కాళేశ్వరం ప్రాజెక్టు, కేసీఆర్, హరీశ్‌రావు పేర్లు విస్తృతంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ద్వారా విచారణ చేపట్టి, ఆ కమిషన్ నివేదికపై అసెంబ్లీలోనూ చర్చ జరపడమే. చర్చ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోని లోపాలు, అవినీతి ఆరోపణలు, జరి గిన అవకతవకలను బయటపెట్టేందుకు కేసును సీబీఐకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభు త్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కానీ దర్యాప్తు చేపట్టే సీబీఐపైనే పెదవి విరుపులు కనిపిస్తున్నాయి. గత కొన్ని ఏళ్లుగా సీబీఐ చేపట్టిన కేసులు, శిక్షా రేటు, నేర నిరూపణ వంటి అంశాలు ఈ నిర్లిప్తతకు కారణం అవుతున్నాయి. సీబీఐ పనితీరు రోజురోజుకీ నిరాశాజనకంగా ఉంటోందనే వాదన వినిపిస్తోంది. అవినీతి కట్టడికి ప్రతి రాష్ట్రంలో ఏసీబీ ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఉండాలనే ఉద్దేశంతో సంక్లిష్టమైన, హైప్రొఫైల్ కేసుల్ని సీబీఐకి అప్పగిస్తూ వస్తున్నారు. కానీ గత రెండు దశాబ్దాలుగా కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా సీబీఐకి మాత్రం చెడ్డపేరు వస్తున్నది. సీబీఐ గణాంకాలు పరిశీలిస్తే ఆ సంస్థ ఛేదించిన కేసుల కంటే, పెండింగ్ కేసులే అధికంగా ఉన్నాయని స్పష్టమవుతున్నది. సీబీఐ దర్యాప్తు చేస్తున్న 7,072 అవినీతి కేసుల విచారణ వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 379 కేసులు 20 సంవత్సరాలకు పైగా ఉన్నాయని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్(సీవీసీ) తాజా వార్షిక నివేదిక తెలిపింది. డిసెంబర్ 31, 2024 నాటికి మొ త్తం కేసుల్లో 1,506 కేసులు మూడు సంవత్సరాల కంటే తక్కువ కాలం, 791 కేసులు మూడు నుంచి ఐదు ఏళ్ల మధ్య, 2,115 కేసు లు ఐదు నుంచి 10 ఏళ్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. 2,281 అవినీతి కేసు లు 10 నుంచి 20 ఏళ్లుగా, 379 కేసులు 20 ఏళ్ల కంటే ఎక్కువ కాలం విచారణ పెండింగ్‌లో ఉన్నాయని యాంటీ కరప్షన్ వాచ్ డాగ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక తెలిపింది. నివేదిక ప్రకారం సీబీఐ, నిందితులు దాఖలు చేసిన 13,100 అప్పీళ్లు వివిధ హైకోర్టులు, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నా యి. వీటిలో 606 అప్పీళ్లు 20 ఏళ్లకు పైగా, 1,227 అప్పీళ్లు 15 నుంచి 20 ఏళ్లు, 2,989 అప్పీళ్లు 10 నుంచి 15 ఏళ్లు, 4,059 అప్పీళ్లు ఐదు నుంచి 10 ఏళ్లు, 1,778 అప్పీళ్లు రెండు నుంచి ఐదు ఏళ్లు, 2,441 అప్పీళ్లు రెండేళ్ల లోపు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. 2024లో 644 కేసుల్లో తీర్పులు వెలువడ్డాయి. వీటిలో 392 కేసుల్లో దోషులు, 154 కేసుల్లో నిర్దోషులుగా తేలారు. 21 కేసులను డిస్‌ఛార్జ్ చేయగా, 77 కేసులను ఇతర కారణాలతో కొట్టివేసినట్టు తెలిపింది. 2024 చివరి నాటికి, అవినీతియేతర కేసులు సహా 11,384 కోర్టు కేసులు వివిధ కోర్టులలో విచారణలో పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేసింది. 2024లో సీబీఐ 807 కేసులు నమోదు చేసిందని, వాటిలో 674 సాధారణ కేసులు కాగా, 133 ప్రాథమిక విచార ణలు ఉన్నాయని సీవీసీ నివేదిక పేర్కొంది. 807 కేసుల్లో 111 కేసులు న్యాయస్థానాల ఆదేశాల మేరకు, 61 కేసులు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చి న సూచనల ఆధారంగా విచారణ చేపట్టినట్టు తెలిపింది. 2024లో 1,005 కేసుల్లో సీబీఐ దర్యాప్తు పూర్తి చేయగా ఏడాది చివరినాటికి మొత్తం 832 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. డిసెంబర్ 31, 2024 నాటికి సీబీఐ నమోదు చేసిన మొ త్తం 529 అవినీతి కేసులు దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 56 కేసులు ఐదేళ్లకు పైగా, 60 కేసులు మూడేళ్లకుపైగా, 64 కేసు లు రెండేళ్లకుపైగా, 64 కేసులు మూడేళ్లకుపైగా, 108 కేసులు ఏడాది నుంచి రెండేళ్ల లోపు, 241 కేసులు ఏడాది కంటే తక్కువ కా లంగా పెండింగ్‌లో ఉన్నాయి. సీబీఐతో పాటు ఈడీని కుడా రాజకీయ జోక్యం లేకుండా స్వయం ప్రతిపత్తి గల సం స్థలుగా తీర్చిదిద్దనంతవరకు ఆ సంస్థలు ప్ర త్యర్థి రాజకీయ నాయకులపై చేసే దాడులు, పెట్టే కేసులపై అనేక అనుమానాలు, ప్రశ్నలు వస్తూనే ఉంటాయి. సీబీఐ విచారించిన కేసు ల్లో 2021 నాటికి శిక్షా రేటు 60 శాతంగా ఉంది. ఈ శిక్షా రేటు 2010కి ముందు 70 శాతం వరకు ఉండేది. మద్రాస్ హైకోర్టుకు సమర్పించిన సమాచారాన్ని బట్టి సీబీఐ పెట్టిన కేసుల్లో 40 శాతం కూడా నేర నిరూపణ కాలేదు. సీబీఐ నేరారోపణ చేసినట్ల యతే నేరం నిరూపించాల్సిన బాధ్యత సీబీఐపైనే ఉంటుంది. కానీ సగం కేసుల్లో కూడా నేర నిరూపణ చేయకపోవడం గమనార్హం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నేరం ఆరోపిస్తుంది. ఆరోపణలు ఎదుర్కొనే వ్యక్తి తాను నిర్దోషినని నిరూపించుకోవాలి. కానీ ఈడీకి నేర నిరూపణ బాధ్యత ఉండదు. లో క్‌సభలో ఆర్థికశాఖ సహాయ మంత్రి చెప్పిన వివరాల ప్రకారం 2004– మధ్యకాలం లో 112 ఈడీ సోదాలు జరిగాయి. వీటిలో రూ. 5,346.16 కోట్ల ఆస్తులను అటాచ్ చేశా రు. 104 ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు నమోదయ్యాయి. కానీ మోడీ హయాంలో 2014– 22 మధ్యకాలంలో ఏకంగా 2,974 సోదా లు జరిగాయి. రూ. 95,432.08 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్లు, 839 ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు నమోదైనట్టు గణాంకాలు చెబు తున్నాయి. సీబీఐ గత పదేళ్లలో టేకప్ చేసి న కేసుల్లో అధిక శాతం కొలిక్కిరాకపోవడం కూడా దర్యాప్తు సంస్థ ప్రతి ష్ఠను దెబ్బతీసింది. సీబీఐ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ ఓ కేసు విషయం లో ఘర్షణ పడటం సీబీఐని మరిం త భ్రష్టు పట్టించింది. కోల్ స్కామ్, కామన్వెల్త్ స్కామ్ వంటి చాలా కేసు లు ఇంకా తేలలేదు. కేవలం కేసుల నమోదు సమయంలో సెన్సేషనే తప్ప.. ఫలితం మాత్రం వెలువడటం లేదు. సీబీఐకి చిత్తం వచ్చినట్టుగా దర్యాప్తు వేగవంతం చేయడం, ఇష్టం లేకపోతే కేసులు సాగదీయటం లాం టి ధోరణులు కూడా విమర్శలకు కారణమవుతున్నాయి. సీబీఐ కేసు లు నమోదు చేసినంత స్థాయిలో శిక్ష లు పడకపోడవం ఆ సంస్థ విశ్వసనీయతకు భంగం కలిగిస్తోంది. కేంద్రం లో అధికారంలో ఉన్నవారి ఆదేశాల మేరకు విచారణ చేసే తీరు కూడా సీబీఐకి తలవంపులు తెచ్చింది. లక్ష ల కోట్ల కుంభకోణం జరిగిపోయిం ది.. దేశ సంపద లూటీ చేశారనే సం చలన ఆరోపణలతో కేసులు నమో దు చేసే సీబీఐ, ఏళ్ల తరబడి విచారణ సాగదీసి.. కొండను తవ్వి ఎలు కను పడుతోంది. గతంలో సీబీఐ దర్యాప్తులంటే అవినీతిపరుల్లో భ యం ఉండేది. కానీ ఇప్పుడు సీబీఐని మేనేజ్ చేయడానికి చాలా పద్ధతులున్నాయన్న దుస్థితి వచ్చిం ది. సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు పారదర్శకంగా ఉండాలి. కానీ స్వ యం ప్రతి పత్తి గల సంస్థలపై అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూడ టం వాటికి చెడపేరు తెస్తున్నది. కేసులను దర్యాప్తు చేయడంలో సీబీ ఐ అవలంభిస్తున్న జాప్యం చేసే ధోరణిపై సర్వత్రా అనుమానాలు వినిపిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కాళేశ్వరం అవినీతి కేసు ను సీబీఐకి అప్పగించింది. ప్రాజెక్టు స్థలం మార్పు, నిర్మాణ వ్యయాన్ని ఏకంగా లక్ష కోట్లకుపైగా పెంచిన నేపథ్యంలో దీనిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటి పారుదల శాఖ మం త్రి హరీష్‌రావు ప్రధాన నిందితులుగా ఉన్నారు. వాస్తవానికి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కో ల్పోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టులోని బ రాజ్ కుంగుబాటే ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో 2028 అసెంబ్లీ ఎన్నికల లో పు కాళేశ్వరం అవినీతిపై దర్యాప్తు పూర్తి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. కానీ సీబీఐ దర్యాప్తులో జరిగే జాప్యం పరిశీలిస్తే అంత త్వరగా కాళేశ్వరం కేసు దర్యాప్తు పూర్తి అవుతుందా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనరల్ కన్సెంట్‌ను ఎత్తేసి మరీ సీబీఐని రాష్ట్రంలోకి ఆహ్వానించి కాళేశ్వరం కేసు అప్పగించింది. ఈ క్రమంలో సీబీఐ కేసు దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయడంపై దృష్టి సారిస్తుందో, లేదో చూడాలి. అయి తే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపై కమిషన్ వేసి విచారణ జరిపించింది. కేసును సీబీఐకి అప్పగించింది. దర్యాప్తు పూర్తిచేసి దోషులను బయటపెడితే కాంగ్రెస్‌కు రాజకీయంగా కలిసి వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు ఆ రకమైన అవకాశం ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ సిద్ధంగా లేనిపక్షంలో సీబీఐ దర్యాప్తులో తప్పనిసరిగా జాప్యం జరుగుతుంది. ఈ క్రమంలో నిందితులుగా భావిస్తున్న వారు తప్పించుకునే అవకాశం ఉన్నది. దీంతో కాళేశ్వరం కేసులో సీబీఐ దర్యాప్తు తీరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.




# చెవిరెడ్డి ఇంట్లో కీలక సమాచారం...

**తిరుపతి, సెప్టెంబర్ 5**



ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దూకుడు పెంచింది. మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సిపి నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నివాసంతో పాటు చిత్తూరు వైసీపీ ఇంచార్జ్ విజయానంద్ రెడ్డి ఇంట్లో సిట్ సోదాలు నిర్వహించింది. తిరుపతి సమీపంలోని తుమ్మలగుంటలో 20 మంది సిబ్బందితో ఈ తనిఖీలు జరిగాయి. ఈ కేసులో ఇప్పటికే చెవిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్, తాజా సోదాలతో మరింత ఆధారాలు సేకరించే ప్రయత్నంలో ఉంది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంట్లో సిట్ బృందం బుధవారం తెల్లవారుజామున సోదాలు ప్రారంభించింది. 20 మంది సిబ్బందితో కూడిన ఈ బృందం, తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసంలో డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ డివైస్‌లు, ఇతర కీలక ఆధారాల కోసం తనిఖీలు నిర్వహించింది. ఈ కేసులో చెవిరెడ్డి ం–38 గా ఉన్నాణ. గతంలో బెంగళూరు విమానాశ్రయంలో శ్రీలంకకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా అతన్ని సిట్ అరెస్ట్ చేసింది. అతనితో పాటు వెంకటేష్ నాయుడ్ని కూడా అరెస్టు చేశారు. తాము బిజినెస్ కోసం వెళ్తూంటే అరెస్టు చేశారని చెవిరెడ్డి అంటున్నారు. సిట్ వర్గాల సమాచారం ప్రకారం, మద్యం కుంభకోణంలో సుమారు 250–300 కోట్ల రూపాయల నగదు ఎన్నికల ఖర్చుల కోసం రాజ్ కాసిరెడ్డి ద్వారా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారా చెలామణి చేశారు. 2024 ఎన్నికల సమయంలో జగ్గయ్యపేట మండలంలోని గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద 8 కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్న ఘటన ఈ కేసులో కీలక ఆధారంగా మారింది. సిట్ ఇప్పుడు ఈ సోదాల ద్వారా ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మరిన్ని ఆధారాలను సేకరించే పనిలో ఉంది. అదే సమయంలో, చిత్తూరు వైసీపీ ఇంచార్జ్ విజయానంద్ రెడ్డి నివాసంలోనూ సిట్ సోదాలు చేపట్టింది. ఈ కేసులో విజయానంద్ రెడ్డి పాత్రపై సిట్ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అతని ఇంట్లో డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ రికార్డులు, ఎలక్ట్రానిక్ డివైస్‌లను సిట్ బృందం పరిశీలిస్తోంది. విజయానందరెడ్డి గత ఎన్నికల్లో చిత్తూరు నుంచి పోటీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆరణి శ్రీనివాసులుకు టిక్కెట్ నిరాకిరంచి ఆయనకు చాన్స్ ఇచ్చారు. ఆయనపై ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు ఉండటంతో అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ సోదాలు మద్యం కుంభకోణంలో విజయానంద్ రెడ్డి సంబంధాలను బయటపెట్టే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. సిట్ ఈ కేసులో మరింత లోతుగా విచారణ జరుపుతోంది. చెవిరెడ్డి, విజయానంద్ రెడ్డిల నివాసాల్లో సేకరించిన ఆధారాలను విశ్లేషించి, వారి ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తోంది.



# త్వరలో హైదరాబాద్‌కు బెబిగ్ మెడికల్ ఉత్పత్తులు

## సీఎం రేవంత్ ను కలిసిన కంపెనీ ప్రతినిధులు

హైదరాబాద్ **సెప్టెంబర్ 5**

వైద్య పరికరాల తయారీలో జర్మనీకి చెందిన ప్రసిద్ధ కంపెనీ బెబిగ్ మెడికల్ (ఃఇఃఎఉ ఓవటతిఇఁజీశ్రీ) తన ఉత్పత్తి యూనిట్ను తెలంగాణలో ప్రారంభించడానికి ఆసక్తిని వ్యక్తీకరించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని బెబిగ్ మెడికల్ కంపెనీ చైర్మన్, సీఈవో జార్జ్ చాన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసింది.

వైద్య పరికరాల ఉత్పత్తి యూనిట్ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కంపెనీ యూనిట్ ఏర్పాటుకు అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబందించి అధ్యయనం చేసి నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఈక్విప్మెంట్తో పాటు, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను కోరారు.

# శివపురం పెద్ద వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి : సిపిఎం

ఆత్మకూరు **సెప్టెంబర్ 5**



శివపురం లింగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించి ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసు రత్నం మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు గురువారం నాడు శివపురం సింగరాజు పల్లి గ్రామంలో పర్యటించి పార్టీ కార్యకర్తలతో కలిసి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వాగు ఉదృతంగా ప్రవహించి శివపురం నుండి జానాల గూడెం వరకు ఉన్న అన్ని గ్రామాలకు రాకపోకలు స్తంభించి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు గతంలో వాగు దాటే సందర్భంలో ఇద్దరు వ్యక్తులు వాగు ఉధృతికి కొట్టుకుపోయి చనిపోయిన సందర్భాలు ఉన్నాయి ఈ వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం పార్టీగా గత 20 సంవత్సరాల నుండి గెలిచిన ప్రతి ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తూ ఆందోళన చేయడం జరిగింది ప్రస్తుత ఎమ్మెల్యే జయసూర్య కి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చిన సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులు 3.5 కోట్లతో అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపమని తెలిపారు కానీ బ్రిడ్జి నిర్మాణం మాత్రం నిధులు లేక ప్రారంభం కాలేదు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి దుద్యాల గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయనకు కూడా వినతిపత్రం ఇచ్చాం అన్నారు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లోపించడం వల్ల శివపురం లింగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగుసమస్య పరిష్కారం కావడం లేదని ఆరోపించారు

# ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వైయస్సార్ కడప జిల్లా, సెప్టెంబర్ 5(భారత శక్తి): ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మూడు కోణాల విధానంలో (అండర్ స్టాండింగ్, ఇంటరాక్షన్, ప్రాక్టికల్ నాలెడ్జ్) పాఠ్యాంశాలను బోధించాలనీ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సభా భవన్ హాల్లో మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి,రామచంద్రా రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విశ్వగురువులందరికీ ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.నా జీవితాన్ని తీర్చిదిద్దటంలో ముఖ్యపత్రపోషించిన శ్రీరామానుజాచార్యులు, పట్టాభి, హనుమంతు గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.

దేశం యొక్క భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషిస్తారన్నారు. ప్రపంచం మొత్తం దేశం వైపు చూస్తోందన్నారు. భారతదేశం నేడు విశ్వ గురువుగా అవతరించినదన్నారు.ప్రాథమిక విద్యలో చాలా అభివృద్ధి జరగాలన్నారు. ప్రాక్టికల్ అంశాలను జోడింజి విద్యార్థులకు పాఠశాలలో బోధించాలన్నారు.ప్రపంచలోనే అత్యంత ఉత్తమ విద్యా విధానం ఫిన్లాండ్ దేశంలో ఉందని అక్కడ హొలిస్టిక్ పద్ధతిలో బోధిస్తారన్నారు.అదే విధానాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో హొలీస్టిక్ పద్ధతిని తీసుకురావడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతోపాటు లీడర్ షిప్ క్వాలిటీస్ నేర్పించాలన్నారు.పిల్లలతో ఎమోషనల్ గా ఉండాలన్నారు.విద్యార్థులు ఇన్స్పైర్ అయ్యే విధంగా చదువులతో పాటు విజ్ఞాన యాత్రలు నిర్వహించి ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించాలన్నారు.

ఉత్తమ పౌరులను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఒక ఉపాధ్యాయుడు విధి నిర్వహణలో పొరపాటు చేస్తే దాని ప్రభావం మొత్తం సమాజంపై ఉంటుందన్నారు. అందువల్ల ఉపాధ్యాయులపై సామాజిక బాధ్యత ఎంతో ఉందని అన్నారు. ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే నేడు సమాజంలో ఎంతోమంది ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని అన్నారు ఉపాధ్యాయులు తమ ఉత్తమ ప్రవర్తనతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. సత్యం, ఉత్తమ ప్రవర్తన, ఆదర్శనీయమైన నడత ఉపాధ్యాయులు అలవాటు చేసుకోవాలని సూచించారు. మంచి సమాజాన్ని, గొప్ప భారత దేశాన్ని నిర్మించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయుల మార్గదర్శకులని కొనియాడారు. విద్యార్థులను మంచి దారిలో నడిపించే బాధ్యత వారి చేతిలోనే ఉందని స్పష్టం చేశారు. నేటి సమాజ పోకడలను దృష్టిలో పెట్టుకొని, ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.

ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...15 సం క్రితం 2సం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసిన రోజులు మరిచిపోలేనన్నారు.పిల్లల భవిష్యత్ ను తల్లిదండ్రులు టీచర్స్ లో పెడుతున్నారన్నారు.కాబట్టి పిల్లల జీవితాలను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలన్నారు.గురువులు నేర్పించిన విద్య,విలువలు ఎంతో గొప్పవన్నారు.విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించి ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా ఉపాధ్యాయులు తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా వారిని కోరారు.

ఎమ్మెల్సీలు మాట్లాడుతూ... తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత పిల్లల క్రమశక్షణ, ఎదుగుదల అభివృద్ధి వంటి బాధ్యతలు గురువులు తీసుకుంటారన్నారు. ఆదిమ కాం నుంచి గురువు పాత్ర గొప్పది అన్నారు.ప్రతి రంగంలో అజ్ఞానాన్ని ప్రారదోలి విజ్ఞానాన్ని అందించడంలో గురువుల పాత్ర ముఖ్యమైనదన్నారు.కేంద్ర రాష్ట్రప్రభుత్వ విద్యకు అధ్యధిక ప్రాధాన్యత నిస్తున్నాయన్నారు.విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరుతుంటే,మన రాష్ట్రంలో దాదాపు 36 లక్షల మంది ప్రవేటు స్కూలు లలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషిచేసి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించి నో వేకెన్సీ బోర్డులు పెట్టే విధంగా పనిచేయాలని సూచించారు.ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం పథకాలకు ప్రముఖుల పేర్లు పెట్టి వారికి గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు.అందులో భాగంగా మధ్యాహ్నం భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు ట్రైనింగ్ లలో పాల్గొనాలన్నారు.ఉపాధ్యాయ బదిలీ లలో పారదర్శకంగా చేపట్టామన్నారు.జిల్లాలో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా స్మార్ట్ కిచెన్ ప్రారంభించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఇందుకు జిల్లాలో ప్రత్యేక చొరవ చూపిన జిలా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.త్వరలో ఉపాధ్యాయుల భర్తీ చేయడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. వారికి దుశ్శాలువ, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముద్ర అకాడమీ బృందం చే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్,జిల్లా విద్యాశాఖాధికారి శంషుద్దీన్,సర్వ శిక్ష అభియాన్ నిత్యానంద రాజు,జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి హాజరతయ్య, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, కలెక్టరేట్ అధికారులు,, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రామ పాలనాధికారులుగా ఎంపికైన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు



**కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి)** సెప్టెంబర్ 05: హైదరాబాదులోని హైటెక్ సిటీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను పొందేందుకు జిల్లాలో గ్రామ పాలనాధికారులుగా ఎంపికైన వారిని శుక్రవారం జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్ కు 7 ప్రత్యేక బస్సుల ద్వారా రెవెన్యూ అధికారులు తీసుకువెళ్లారు. ఆ బస్సులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయం నుండి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

గతంలో రెవెన్యూ డిపార్ట్మెంట్లో విఆర్వోలుగా, విఆర్ఏ లుగా పనిచేసి ప్రస్తుతం ఇతర డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం తిరిగి రెవెన్యూ డిపార్ట్మెంట్ లోకి గ్రామ పాలన అధికారులుగా నియమించడానికి పరీక్ష నిర్వహించింది. ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని కామారెడ్డి జిల్లాకు 363 మందిని ప్రభుత్వం కేటాయించింది. వారికోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి 335 మందికి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖలలో పనిచేస్తూ మళ్లీ మాతృశాఖ అయిన రెవెన్యూ శాఖలో నియామకం పొందుతున్నందుకు అభినందించి రెవెన్యూ శాఖకు ఉత్తమ సేవలందించి మంచి గుర్తింపు పొందాలని సూచించారు. ఈ బస్సులలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, కలెక్టరేట్ ఏవో సయ్యద్ మసూద్ తదితరులు వెళ్లారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



**సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, సెప్టెంబర్ 5:**

శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ప్రధాన కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ– ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి అని తమ విద్యార్థులకు సంపూర్ణ బోధనను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో బోధన సవాలుతో కూడుకున్నదని ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా కొత్త కొత్త విషయాలను నేర్చుకున్నప్పుడే విద్యార్థులకు సులభంగా అన్ని అంశాలను బోధించగలుగుతాడన్నారు. ప్రభుత్వపరంగా పాఠశాలలలో మౌలిక అవసతుల మెరుగు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.

బోధనకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సంపూర్ణ విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గతంలో లా కాకుండా ప్రభుత్వం పాఠశాల మెయింటెనెన్స్ నిధులు సకాలంలో విడుదల చేస్తున్నదని ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులను ఉత్తమ పరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువ లేనిదే అని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.మన సమాజంలో ఉపాధ్యాయునికి తల్లిదండ్రుల తర్వాత స్థానం ఇవ్వబడింది అన్నారు . రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగు కోసం కృషి చేస్తున్నది అన్నారు. ప్రైవేటు పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించిన ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని వివిధ ఉపాధ్యాయుల సంఘాల నాయకులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.


# పార్వతి తనయా వెళ్లిమళ్లీరావయ్యా...!





**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (భారత శక్తి) :** ములుగు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో బ్యాండ్ మేళాలతో పాటు ఆటపాటలతో భక్తులు ఎంతో ఉత్సాహంగా గణేష్ విగ్రహాలను ఘనంగా నిమజ్జనం చేశారు. జిల్లా కేంద్రం లోని తోపుకంట లో ములుగు, వెంకటపూర్ మండలాకు సంబంధించిన 150 కి పైగా గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేశారు.అదేవిధంగా ముళ్లకట్ట, ఏటూరునాగారం 250 మంగపేట, వాజెడ్ మండలాల్లో జిల్లాలోని 10 మండలాల్లో వివిధ ప్రాంతాలలో శుక్రవారం గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు.గణేష్ విగ్రహాలు నిమజ్జనం.ఈ కార్యక్రమం లో డీపీవో ఓ దేవరాజు, మున్సిపల్ కమిషనర్ సంపత్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, ఏటూరునాగారం మండలం స్పెషల్ ఆఫీసర్ రాంపతి, ఏటూరునాగారం, వాజెడ్ ఎంపీడీఓ లు శ్రీనివాస్, శ్రీకాంత్, ఎంపీవో కుమార్, ఏటూరునాగారం పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఏటూరునాగారం, వాజెడు పంచాయతీ కార్యదర్శులు, ఎం పి డబ్ల్యూ లు, గజ ఈత గాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పిఏగా బోనకల్లు ఎంపీఓ శాస్త్రి



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, సెప్టెంబర్ 5 : రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్సనల్ అసిస్టెంట్ ( పి ఏ)గా బోనకల్లు మండలపంచాయతీరాజ్ అధికారి ( ఎంపీ ఓ ) వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి నియమితుల య్యారు. గత నాలుగు సంవత్స రాలుగా ఎంపీఒగా విధులు నిర్వహించి పలువురు మనల్ని పొందారు. గురువారం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో విధులు లో చేరారు. మండల పరిషత్ అధికారి రవత్ రమాదేవికి ఎంపీఒగా అదనపు బాధ్యతలను జిల్లా అధికారులు అప్పగించారు.

# అక్టోబర్,11,12,న నిజామాబాదు జిల్లా కేంద్రంలో

## బిఎల్ టీయూ రెండవ రాష్ట్ర మహా సభల జయప్రదం కోసం, గోడ ప్రతుల ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా(భారత శక్తి ప్రతినిధి)** సెప్టెంబర్ 05: 2025,అక్టోబర్,11,12,న నిజామాబాదు జిల్లా కేంద్రంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక జిల్లాసంఘం, బిఎల్ టీయూ,రెండవ రాష్ట్ర మహా సభలను జయప్రదం కోసం, గోడ ప్రతులను శుక్రవారం ఆవిష్కరించారు.

నిజామాబాదు జిల్లా కేంద్రంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్ధిరాములు ఆధ్వర్యంలో 2025,అక్టోబర్,11,12, తేదీల్లో నిజామాబాదు జిల్లా కేంద్రంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర రెండవ మహా సభల " గోడ ప్రతుల (వాల్ పోస్టర్లు) ఆవిష్కరణ చేసారు. అనంతరం విలేకరుల సమావేశంలో బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్ధిరాములు మాట్లాడుతూ,

తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమకు పుట్టినిల్లు అయినా నిజామాబాదు జిల్లా కేంద్రంలో అక్టోబర్ 11,12 తేదీ ల్లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర రెండవ మహా సభలు, నిర్వహించడం

మొదటి రోజు, అక్టోబర్ 11న మధ్యాహ్నం1గంటకు, తిలక్ గార్డెన్ నుండి భారీ ర్యాలీగా పాత కలెక్టర్ కార్యాలయం వరకు,మధ్యాహ్నం 2 గంటలకు, పాత కలెక్టర్ కార్యాలయం గ్రౌండ్ లో "బహిరంగ సభ" ఉంటుంది.

రెండవ రోజు అక్టోబర్12 న నిజామాబాదు తిలక్ గార్డెన్"న్యూ అంబేద్కర్ భవనంలో ప్రతినిధుల మహా సభ, ఉదయం,10,గంటలకు, ప్రారంభం అవుతుంది. మొదటి రోజు బహిరంగ సభకు ముఖ్య అతిథిగా గ్రామీణాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు, శ్రీ మంత్రి సీతక్క,ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అతిథులు కాఎం నల్ల సూర్య ప్రకాష్, బిఎల్ ఎఫ్, చైర్మన్ జయరాజ్, పకృతి కవి, రచయిత ఏపూరి సోమన్న, బహుజన యుద్ధ నౌక సుభద్ర కవి, రచయిత,వక్తలు దండి వెంకట్,



బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు యం. ఆంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగరపు యెల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. డి.సయ్యద్, రాష్ట్ర కోశాదికారి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం సబ్బని లత, బహుజన లెఫ్ట్ మహిళ సంఘం, రాష్ట్ర అధ్యక్షురాలు మంత్రి సుదర్శన్, రాష్ట్ర అధ్యక్షులు, తిరుపతి గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడ్ల రాజు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బాస్కర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్ బి. జగదీష్, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు చట్ల పొశవ్వ, నిర్మల్ జిల్లా అధ్యక్షులు కే.శ్రీహరి, జిల్లా అధ్యక్షులు బి. నర్సిములు, జిల్లా కార్యదర్శి సిద్దిపేట జిల్లా గంగా మణి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి రవి, కామారెడ్డి జిల్లా కార్యదర్శి, యం. ప్రభాకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రోహిణి, మెదక్ జిల్లా అధ్యక్షురాలు, యం. రాజేంద్రర్, బిఎల్ టీయూ నిజామాబాదు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.రాజు, సిరిసిల్ల జిల్లా కార్యదర్శి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం వడ్ల సాయి కృష్ణ, బిడియస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, తదితరులు హాజరయి ఈ సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గం విజ్ఞప్తి చేశారు.

గత రెండు సంవత్సరాల కాలంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, తెలంగాణ రాష్ట్రములోని బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్య పై రాజీలేని పోరాటం చేయడం జరిగింది. చేసిన పోరాటాలను ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ ఉద్యమ కర్తవ్యాలు,

కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భాలలో బీడీ కార్మికులందరికీ 4016 రూ.ల, జీవన భృతి ఇస్తామని, బీడీ కార్మికుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికి రెండు సంవత్సరాలు అవుతున్న బీడీ కార్మికులకు 4016 రూ.లు, ఇవ్వలేదు. 2014 ఫిబ్రవరి 28 కటాఫ్ తేదిని తొలగించలేదు, కేంద్రం ప్రభుత్వం ఇపిఎఫ్ పెన్షన్ పెంచిన 3000/- ఇవ్వడం లేదు, బీడీ పరిశ్రమపై లేని పోని ఆంక్షలు పెట్టి బీడీ పరిశ్రమపై జిఎస్టీ, 28% నుండి నేడు 40% కు పెంచడం జరుగిందని, దీని ద్వారా బీడీ కార్మికులు మరింత ఉపాది దెబ్బ తినడం కోసం బహుళ జాతీయ కంపనీలతో కేంద్ర ప్రభుత్వం, కుమ్మక్కై, బీడీ కార్మికులకు ఉపాది లేకుండా చేస్తుంది, ఇట్టి విషయాల పై,మరింత పోరాటం చేయడానికి అక్టోబర్ 11,12, తేదీల్లో నిజామాబాదు జిల్లా కేంద్రంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర రెండవ మహా సభలకు వేల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కోశాధికారి యస్. డి.సయ్యద్, ఎ. లస్మబాయి జి.ఇందిరా, ఎ. చిన్న గంగు, చాకలి గోదావరి, కే. పద్మ, ఎ. రాజాగంగు, చిన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల గద్దెల విస్తరణకు ప్రణాళికలు





ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (భారత శక్తి) : శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతరకు నూతన మాస్టర్ ప్లాన్ ప్రకారం గద్దెల విస్తరణకు, భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ లకు ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పిశబరిష్ కొత్త మాస్టర్ ప్లాన్ అమలు లో భాగంగా గద్దెల విస్తరణ ప్రణాళికలకు దేవాదాయ శాఖ అధికారులతో పాటు, పోలీస్ అధికారులు భద్రతా ఏర్పాట్లకు అనుగుణంగా స్థలాన్ని పర్యవేక్షించారు. కలెక్టర్, ఎస్పి, సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంతం చుట్టూ పరిశీలించి

కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలు వరుస ప్రకారం విస్తరణ ప్రణాళికలు, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం కొరకు భక్తులు సౌలభ్యంగా క్యూలైన్ ల ఏర్పాటు, వి ఐ పి, వి వి ఐ పి ల, ఎంట్రి తదితర అంశాలను క్షుణ్ణంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీరస్వామి, ములుగు డి.ఎస్.పి రవీందర్, దేవదాయ శాఖ డి ఈ సి హెచ్ రమేష్ బాబు, సంబంధిత అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

### -అవార్డులు అందించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, సెప్టెంబర్ 05 (భారతశక్తి): మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఎడ్యుకేషన్ నందు ఎమ్ఈఓ జి స్వర్ణజ్యోతి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురుపూజోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై, మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు, మెమోటోలు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సర్టిఫికెట్లు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. నవ సమాజ రూపశిల్పులు ఉపాధ్యాయులేనన్నారు.

# ఏ జట్టులో ఆడతాడంటే?



# రిటైర్‌మెంట్ నుంచి వెనక్కి

రిటైర్‌మెంట్ నుంచి రాస్ టేలర్ వెనక్కి.. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ రాస్ టేలర్ సంచలన నిర్ణయం ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు 2021 డిసెంబర్ 30న వీడ్కోలు పలికిన 41 ఏళ్ల టేలర్ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నాడు. రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు వెల్లడించాడు. తాను మళ్లీ మైదానంలోకి అడుగు పెడుతున్నానని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే, ఈసారి కివీస్ తరపున కాకుండా.. కొత్త జట్టు సమోవాకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పేర్కొన్నాడు. టేలర్‌కు ఇప్పటికే సమోవా పాస్‌పోర్టు కూడా ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. మరొక జట్టుకు ఆడేందుకు అవసరమైన మూడేళ్ల స్టాండ్‌ఔట్ వ్యవధి పూర్తి కావడం కూడా టేలర్‌కు కలిసొచ్చింది. "అధికారికంగా ప్రకటించేందుకు గర్విస్తున్నా. నేను సమోవా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఆటపై ఇష్టంతో ఉన్న నాకు ఈ పునరాగమనం గొప్పగా మారుతుందని భావిస్తున్నా. నా వారసత్వం తరపున ప్రాతినిధ్యం వహించడం పెద్ద గౌరవం. నాకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రయత్నిస్తా. జట్టుతో కలిసి నా అనుభవాలను పంచుకుంటా" అని టేలర్ వెల్లడించాడు.

క్వాలిఫయర్స్‌లో..2026లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఆ టోర్నీకి అర్హత సాధించాలంటే.. ఆసియా - ఈస్ట్ ఆసియా - పసిఫిక్ రీజియన్ తరపున 2026 క్వాలిఫయర్‌లో సమోవా మంచి ఫలితాలను సాధించాలి. ఒమన్ వేదికగా ఈ క్వాలిఫయర్ మ్యాచులు జరుగుతాయి. రాస్ టేలర్ తల్లి తరపున వారసత్వం సమోవాలోనే ఉండటం గమనార్హం. దీంతో తన రెండో ఇన్నింగ్స్‌ను ఇక్కడి నుంచి ప్రారంభించాలని టేలర్ నిర్ణయం తీసుకున్నాడు. న్యూజిలాండ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అతడు అన్ని ఫార్మాట్లలో 18 వేలకుపైగా పరుగులు చేశాడు. ఐపీఎల్, కరీబియన్ లీగ్‌లోనూ ఆడాడు.



# 'ఇది పూరన్ స్టైల్‌లా ఉందే..' హార్దిక్ పాండ్య న్యూ లుక్ వైరల్

: భారత క్రికెటర్ హార్దిక్ పాండ్య ఎప్పుడూ కొత్తగా కనిపించేందుకు ప్రయత్నిస్తుంటాడు. ఒక్కో టోర్నీకి ఒక్కోలా దర్శనమిస్తాడు. ఇప్పుడు ఆసియా కప్ కోసం విభిన్నంగా సిద్ధమయ్యాడు. ఇప్పటికే దుబాయ్ చేరుకున్న హార్దిక్ తనదైన న్యూలుక్‌తో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాడు. కొత్త హెయిర్ స్టైల్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేశాడు. దీంతో నెట్టింట అభిమానులు తమ కామెంట్లకు పనిజెప్పారు. "హార్దిక్ భాయ్ నీ స్వాగ్ స్టైల్ సూపర్. చాలా ప్రత్యేకంగా కనిపిస్తున్నావు. నికోలస్ పూరన్, బెన్ స్టోక్స్ లుక్‌ను చూసినట్లు ఉంది. టాటూలు కూడా భలేగా ఉన్నాయి" అని కితాబిస్తున్నారు.

రింకు స్థానంలో దూబె బెటర్.. ఇదే కారణం: మాజీ క్రికెటర్

మరోసారి అదరగొట్టేందుకు..

పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్య పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఇప్పుడు భారత జట్టుకు అత్యంత కీలక ఆటగాడు. ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలోనూ తనదైన ప్రతిభ కనబరిచాడు. దాదాపు వంద పరుగులు, నాలుగు వికెట్లు తీశాడు. లోయర్ ఆర్డర్‌లో జట్టుకు అవసరమైనప్పుడు రాణించాడు. టీ20లకు రోహిత్ శర్మ తర్వాత కెప్టెన్ అవుతాడని అంతా భావించినా.. గాయాల కారణంగా అవకాశం దక్కలేదు. సూర్యకుమార్‌ను మేనేజ్‌మెంట్ సారథిని చేసింది. ఇప్పుడు అతడికి డిప్యూటీగా శుభ్‌మన్ గిల్‌ను తీసుకొచ్చింది. అయితే, ఇప్పుడు ఆసియా కప్‌తోపాటు వచ్చే పొట్టి కప్‌లోనూ ఆల్‌రౌండర్‌గా కీలక పాత్ర పోషించాల్సిన బాధ్యత హార్దిక్‌పై ఉంది.

# యుకీ బాంబ్రీ 'గ్రాండ్‌స్లామ్' కల చెదిరె.. సెమీస్‌కే పరిమితం


భారత టెన్నిస్ ఆటగాడు యుకీ బాంబ్రీకి నిరాశ ఎదురైంది. కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ అందుకోవాలన్న అతడి కల



సెమీస్‌కే పరిమితమైంది. యూఎస్ ఓపెన్ 2025 డబుల్స్ సెమీఫైనల్ పోరులో యుకీ - మైకెల్ వీనస్ జోడీ.. జో సలిస్‌బరీ-నీల్ స్కుప్‌స్కీ ద్వయం చేతిలో 7-6 (2), 6-7 (5), 4-6 తేడాతో ఓటమిపాలైంది. దాదాపు రెండు గంటల 53 నిమిషాలపాటు సాగిన పోరులో ప్రతి పాయింట్ కోసం ప్రత్యర్థులు తీవ్రంగా పోరాడారు. తొలుత ఆధిక్యం లభించినా.. మొదటి సెట్‌లో యుకీ జోడీ విజయం సాధించింది. రెండో సెట్‌లోనూ అదే పోరాటం ప్రదర్శించినా ఆఖర్లో తడబాటుతో కోల్పోవాల్సి వచ్చింది. ఇక మూడో సెట్‌లోనూ హోరాహోరీగా సాగింది. ముందు దూకుడుగా ఆడిన యుకీ - మైకెల్ తర్వాత వెనుకడుగు వేశారు. 5-4తో ప్రత్యర్థి టీమ్ ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత బ్రేక్ పాయింట్‌ను సాధించడంలో విఫలమైన యుకీ జోడీకి ఓటమి తప్పలేదు. చివరికి 6-4 తేడాతో మూడో సెట్‌తో పాటు మ్యాచ్‌నూ కోల్పోవాల్సి వచ్చింది.

## దక్షిణాఫ్రికా చేతిలో సిరీస్ ఓటమి..

# ఇంగ్లాండ్‌కు పెద్ద చిక్కొచ్చింది




వన్డే ప్రపంచ కప్‌నకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. అయినా సరే ఇంగ్లాండ్ క్రికెట్ జట్టులో ఆందోళన మొదలైంది. దానికి కారణం దక్షిణాఫ్రికా చేతిలో సిరీస్‌ను కోల్పోవడం. అదేంటి ఒక్క సిరీస్ పోయినంత మాత్రాన ఇంగ్లాండ్‌కు వచ్చే నష్టమేంటి? అనే అనుమానం రాకమానదు. అయితే, ఈ సిరీస్ మాత్రమే కాదు ఈ రెండేళ్ల కాలంలో ఆ జట్టు ఆడే వన్డేల్లో ఎక్కువ ఓడిపోతే మాత్రం అవమానంతో పాటు పెద్ద చిక్కు వచ్చి పడటం ఖాయం. మరి వరల్డ్ కప్ టోర్నీకి ఇంగ్లాండ్ వన్డేలకు లింక్ ఏంటో చూద్దాం..

హ్యారీ బ్రూక్ నాయకత్వంలో ఇంగ్లాండ్ జట్టుకు ఇటీవల ఏదీ కలిసిరావడం లేదు. తొలిసారి అతడు సారథ్యం చేపట్టి విండీస్‌తో సిరీస్ ఆడాడు. అక్కడ క్లీన్‌స్వీప్ చేయడంతో బ్రూక్‌పై ప్రశంసల వర్షం కురిసింది. ఆ తర్వాత నుంచి అంతా గడ్డుకాలమే. వరుస ఓటములను చవిచూసింది. గత వన్డే ప్రపంచ కప్ తర్వాత ఇప్పటి వరకు ఆ జట్టు ఆడిన 21 వన్డే మ్యాచుల్లో కేవలం ఏడింట్లోనే విజయం సాధించింది. దీంతో ఆ జట్టు ర్యాంక్ 8కి చేరింది. ఒకవేళ ఇలాగే కొనసాగి భవిష్యత్తులో ఆడబోయే మ్యాచుల్లోనూ ఓడితే మాత్రం.. 2027 వన్డే ప్రపంచకప్ పోటీల్లో పాల్గొనేందుకు నేరుగా అర్హత దక్కదు. అప్పుడు క్వాలిఫయర్స్‌లో ఆడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ప్రస్తుతం విండీస్ (80) కంటే ఇంగ్లాండ్ (86) ఆరు పాయింట్లు మాత్రమే ముందుంది. బంగ్లాదేశ్ (77) కూడా రేసులో నిలిచింది. ఈ జాబితాలో టీమ్‌ఇండియా (124)దే అగ్రస్థానం. ఇప్పుడు దక్షిణాఫ్రికాతో చివరి వన్డేలోనూ ఇంగ్లాండ్ ఓడితే పాయింట్లపై ప్రభావం పడటం ఖాయం.

బరిలోకి 14 జట్లు..

దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా 2027 వన్డే ప్రపంచకప్‌నకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. తొలి రెండు జట్లకు నేరుగా అర్హత లభిస్తుంది. నమీబియా పూర్తిస్థాయి సభ్యదేశం కాకపోవడంతో.. ఆ జట్టు క్వాలిఫయర్స్‌లో ఆడి రావాల్సి ఉంది. ఐసీసీ ర్యాంకుల్లో తొలి ఎనిమిదిలో నిలిచిన జట్లకు డైరెక్ట్ ఎంట్రీ ఉంటుంది. మిగతా జట్లు క్వాలిఫయర్స్‌లో ఆడి రావాలి.

# ఆసియా కప్.. ఈ మూమెంట్స్ ఎంతో మధురం



ఆసియా కప్ మరికొద్ది రోజుల్లో మొదలు కానుంది. ఇప్పటికే టీమ్‌ఇండియా ప్లేయర్లు దుబాయ్‌లో అడుగుపెట్టేశారు. ఈసారి పొట్టి ఫార్మాట్ మ్యాచులు కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్ - పాక్ పోరు ఉండటంతో అందరిలోనూ ఒకటే హైటెన్షన్. మరి ఇలాంటి 'మినీ టోర్నీ'లో టీమ్‌ఇండియాకు మరిచిపోలేని తీపిచేదు గురుతులెన్నో.. వాటిపై ఓ లుక్కేద్దాం..

ఏకైక సారథి.. ఎంఎస్ ధోనీఆసియా కప్ ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఇలా నిర్వహించడం ఇది మూడోసారి. ఇంతకుముందు ఎక్కువగా వన్డే ఫార్మాట్‌లోనే టోర్నీలు జరిగేవి. అయితే, టీమ్‌ఇండియా ఇప్పటి వరకు ఎనిమిది సార్లు విజేతగా నిలిచింది. అందులో రెండుసార్లు ఎంఎస్ ధోనీ నాయకత్వంలో ఛాంపియన్‌గా అవతరించింది. వన్డే, టీ20 ఫార్మాట్‌లో జట్టును విజేతగా నిలిపిన ఏకైక సారథి ధోనీ కావడమే ఇక్కడ విశేషం.

కోహ్లీ సూపర్ ఇన్నింగ్స్.. అది 2012.. విరాట్ కోహ్లీ కెరీర్‌లోనే మంచి ఫామ్‌లో ఉన్న రోజులు. ఆసియా కప్‌లోనూ అతడు బరిలోకి దిగాడు. పాకిస్థాన్‌పై మ్యాచ్ అంటే చెలరేగడం ఇక్కడ్నుంచే మొదలైందేమో. ఆ మ్యాచ్‌లో ఏకంగా 183 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్ దెబ్బకు పాక్ నిర్దేశించిన 330 పరుగుల టార్గెట్ 48 ఓవర్లలోనే భారత్ ఛేదించింది.

సచిన్ వందో 'ంద'అంతర్జాతీయ క్రికెట్‌లో వంద సెంచరీలు బాదిన ఏకైక క్రికెటర్ సచిన్ తెండూల్కర్ ). టెస్టుల్లో 51, వన్డేల్లో 49 కొట్టాడు. ఆసియా కప్‌లోనే వంద 'వంద'ల రికార్డు నమోదు చేయడం గమనార్హం. 2012 ఆసియా కప్‌లో బంగ్లాదేశ్‌పై 114 పరుగులు చేశాడు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినా.. తన శతకాల రికార్డు చెక్కుచెదరలేదు. అయితే, వన్డేల్లో మాత్రం విరాట్ కోహ్లీ (51) సచిన్‌ను అధిగమించాడు.

ఆ మ్యాచ్ టై..2018 ఆసియా కప్ )లో అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌ను ధోనీ నడిపించాడు. రెగ్యులర్ సారథి విరాట్ ఆ టోర్నీలో ఆడకపోవడంతోపాటు తాత్కాలిక సారథి రోహిత్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. అది సూపర్ 4 మ్యాచ్. అందులో ఫలితం భారత్‌పై ప్రభావం చూపించపోయినా.. తొలిసారి అఫ్గాన్‌తో మ్యాచ్ టైగా ముగిసింది. ఆ జట్టు నిర్దేశించిన 253 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 252 పరుగులకు ఆలౌటైంది. ఆ ఎడిషన్ విజేతగా భారత్ (%×అ౹ఖ%) నిలిచింది. ఫైనల్‌లో బంగ్లాదేశ్‌తో చివరి బంతికి విజయం సాధించి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.

రూ.100కే ప్రపంచకప్ టికెట్అంతర్జాతీయ వేదికపై భారత్ - పాక్ మ్యాచ్‌లంటే ప్రతి ఒక్కరూ ఆస్వాదిస్తారు. ఇక ఆటగాళ్ల మధ్య టెన్షన్ కూడా అదే స్థాయిలో ఉంటుంది. ఆసియా కప్ )లో రెండు ప్రధాన జట్లు కూడా ఇవే. ఈసారి కూడా అదే జోష్ రానుంది.

# రింకు స్థానంలో దూబె బెటర్.. ఇదే కారణం: మాజీ క్రికెటర్..



టీ20 ఫార్మాట్‌లో ఆల్‌రౌండర్లే కీలక పాత్ర పోషిస్తారని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు. అందుకే, ఆసియా కప్ కోసం తుది జట్టులో ఎక్కువ మంది అలాంటి ప్లేయర్లే ఉండాలని సూచించాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చే బ్యాటర్‌పై అధిక బాధ్యత ఉంటుందని.. ఆ ప్లేయర్ బౌలింగ్‌లోనూ రాణిస్తే జట్టుకు చాలా బలమని వ్యాఖ్యానించాడు. అందుకే, ఫైనల్ %ఠ×%లో రింకు సింగ్‌కు బదులు శివమ్ దూబెను ఏడో స్థానంలో ఆడించాలని సూచించాడు.

"తుది జట్టు ఎలా ఉండాలి? అన్నప్పుడు చాలా అంశాలు ప్రభావితం చేస్తాయి. ఆల్‌రౌండర్ జాబితాలో హార్దిక్ పాండ్య ఎలానూ ఉంటాడు. జితేశ్ శర్మకు చోటు ఇవ్వాలంటే రింకును పక్కన పెట్టాలి. అప్పుడు ఏడో స్థానంలో రింకు సింగ్‌ను ఆడించకుండా.. అతడికి బదులు శివమ్ దూబెను తీసుకోవాలి. రింకు సింగ్ అద్భుతమైన ఫినిషర్ అనడంలో సందేహం లేదు. కానీ, ఇటీవల దేశవాళీతోపాటు ఐపీఎల్‌లో గొప్పగా ఏమీ రాణించలేదు. అవసరమైతే బౌలింగ్‌లోనూ దూబె అక్కరకొస్తాడు" ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు. సెప్టెంబర్ 10న భారత్ తన తొలి మ్యాచ్ యూఏఈతో ఆడనుంది. ఆ తర్వాత పాక్‌తో 14న, ఒమన్‌తో 19న తలపడనుంది.

కుల్‌దీప్ ఉండాల్సిందే..: మదన్ లాల్

"ఆసియా కప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడం ఖాయమే. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్థాన్ జట్లలో అఫ్గాన్ మినహా మిగతా వాటి ప్రదర్శన ఏమాత్రం గొప్పగా లేదు. పాకిస్థాన్‌కు అఫ్గాన్ నుంచి ప్రతిఘటన తప్పదు. అయితే, భారత జట్టు ఎంపిక విషయంలోనే ఇప్పుడు పెద్ద వివాదం నడుస్తోంది. శ్రేయస్ అయ్యర్ వంటి ప్లేయర్‌ను పక్కనపెట్టడంతో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు కేవలం తుది జట్టు కూర్పుపైనే టీమ్‌ఇండియా దృష్టి పెట్టాలి. ఇద్దరు స్పిన్నర్లు, ముగ్గురు పేసర్లతో బౌలింగ్ ఎటాక్ ఉండాల్సిందే. అందులోనూ కుల్‌దీప్ యాదవ్‌కు చోటు కల్పించాల్సిందే. అతడు విన్నింగ్ బౌలర్. కుల్‌దీప్ బౌలింగ్ శైలి దుబాయ్ పిచ్‌లకు నప్పుతుంది" అని మాజీ క్రికెటర్ మదన్‌లాల్ తెలిపాడు.



# టైటాన్స్ గెలిచింది

విశాఖ : ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 12లో తెలుగు టైటాన్స్ తొలి విజయాన్నందుకుంది. గురువారం ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో 37-32తో జైపూర్ పింక్ పాంథర్స్‌ను ఓడించింది. కెప్టెన్ విజయ్ మలిక్, భరత్ హుడా చెరో 8 పాయింట్లతో టైటాన్స్ విజయంలో కీలక పాత్ర పోషించారు. జైపూర్‌ను ఆలౌట్ చేసిన టైటాన్స్ ప్రథమార్ధం ముగిసేసరికి 16-9తో ఆధిక్యంలో నిలిచింది. ద్వితీయార్ధంలో జైపూర్ పుంజుకున్నా టైటాన్స్ పట్టు కోల్పోలేదు. ట్యాక్లింగ్‌లో నిలకడ ప్రదర్శిస్తూ ప్రత్యర్థి జట్టును కట్టడి చేసింది. ఆఖరి వరకు ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది. మూడు మ్యాచ్‌ల్లో టైటాన్స్‌కు ఇదే తొలి విజయం. నితిన్ కుమార్ (13 పాయింట్లు, జైపూర్) శ్రమ వృథా అయింది. మరో మ్యాచ్‌లో దబంగ్ దిల్లీ గోల్డెన్ రెయిడ్ (2-0)లో పుణెరి పల్టాన్‌ను ఓడించింది. నిర్ణీత సమయానికి రెండు జట్లు 28-28తో సమంగా నిలిచాయి.

# స్వైటెక్‌కు షాక్



న్యూయార్క్ : ఎనిమిదో సీడ్ అమండా అనిసిమోవా (అమెరికా) అదరగొట్టింది. సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ప్రవేశించింది. క్వార్టర్‌ఫైనల్లో ఆమె 6-4, 6-3తో ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ స్వైటెక్ (పోలెండ్)కు షాకిచ్చింది. రెండు నెలల కింద వింబుల్డన్ ఫైనల్లో స్వైటెక్ చేతిలో 0-6, 0-6తో అనిసిమోవా ఓడిపోవడం గమనార్హం. కేవలం 54 నిమిషాల్లో ముగిసిన ఆ పోరులో అనిసిమోవా 24 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. ఇప్పుడు ఆ పరాజయానికి ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. 24 ఏళ్ల అనిసిమోవాకు ఇదో మూడో గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్. "వింబుల్డన్‌లో ఎదురైన ఓటమి నుంచి పుంజుకోవడం గొప్పగా అనిపిస్తోంది. ఆ పరాజయం తర్వాత చాలా కష్టపడ్డా" అని విజయం అనంతరం అనిసిమోవా వ్యాఖ్యానించింది. క్వార్టర్‌ఫైనల్లో తొలి గేమ్‌లోనే సర్వీసు కోల్పోయిన ఆమె వెంటనే పుంజుకుంది. రెండో గేమ్‌లోనే బ్రేక్ సాధించి స్కోరు సమం చేసింది. ఆ తర్వాత క్రీడాకారిణులు ఇద్దరూ సర్వీసు నిలబెట్టుకుంటూ పోయారు. కానీ పదో గేమ్‌లో బ్రేక్‌తో అనిసిమోవా తొలి సెట్‌ను చేజిక్కించుకుంది. రెండో సెట్‌లో కూడా అనిసిమోవా తొలి గేమ్‌లోనే సర్వీసును పోగొట్టుకుంది. కానీ స్వైటెక్ ఆధిక్యాన్ని నిలబెట్టుకోలేకపోయింది. నాలుగో గేమ్‌లో బ్రేక్ సాధించిన అనిసిమోవా.. తిరిగి ఎనిమిదో గేమ్‌లో బ్రేక్‌తో 5-3తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత సర్వీసు నిలబెట్టుకుని మ్యాచ్‌లో విజేతగా నిలిచింది. అనిసిమోవా ఈ మ్యాచ్‌లో 3 ఏస్‌లు, 23 విన్నర్లు కొట్టింది. ఆమె సెమీఫైనల్లో నాలుగుసార్లు గ్రాండ్‌స్లామ్ విజేత నవోమి ఒసాకా (జపాన్)ను ఢీకొంటుంది.



# అక్కినేని కుటుంబం అంటేనే ‘ప్రేమమయం

జోష్‌గా ప్రయాణం మొదలుపెట్టారు నాగచైతన్య. కథానాయకుడిగా అప్పుడే ఆయన కెరీర్‌కి 16 ఏళ్లొచ్చాయి. తొలి అడుగుల్లోనే ఆటుపోట్లు ఎదురైనా... రెండో సినిమా ‘ఏమాయ చేసావె’తో నటుడిగా ప్రభావం చూపించారు. ‘100% లవ్’, ‘మనం’, ‘ప్రేమమ్’... ఇలా మంచి విజయాల్ని సొంతం చేసుకొన్నారు. ‘తండేల్’తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆయన ప్రస్తుతం కెరీర్‌లో 24వ చిత్రం చేస్తున్నారు. ఈ సందర్భంగా నాగచైతన్య తన సినీ ప్రయాణం గురించి ‘ఈనాడు సినిమా’తో ప్రత్యేకంగా ముచ్చటించారు.

**మీ కెరీర్‌కి 16 ఏళ్లు. సుదీర్ఘ ప్రయాణం చేసినట్టు ఉందా?**

తొలి సినిమా నిన్న మొన్ననే చేసినట్టు ఉంది. వెనక్కి తిరిగి చూసుకుంటే మాత్రం సంతృప్తిగా ఉంది. ఈ ప్రయాణం ‘సినిమానే నీ జీవితం’ అని తేల్చి చెప్పింది. నిజంగా ఇప్పుడు నాకు సినిమా తప్ప ఇంకేమీ తెలియదు. ప్రతి సినిమాకీ నాలో మోటివేషనల్ స్థాయి పెరుగుతూ వెళుతోంది.

**తొలి సినిమా రోజుల్లో అసలు మీ ఆలోచనలు ఎలా ఉండేవి?**

ఎలాంటి భయాలు లేని ఒక కేర్ ఫ్రీ మనస్తత్వం. నచ్చిందంటే దూకేద్దాం అన్నట్టుగా ఉండేది అప్పట్లో. అలా ఉండటం కూడా మంచిదే అయ్యిందని ఇప్పుడు అనిపిస్తోంది. దానివల్ల తప్పులు జరుగుతుంటాయి, వాటితో ఎక్కువ విషయాల్ని నేర్చుకుంటూ ఉంటాం. అయితే కెరీర్ ఆరంభంలో పరాజయాలు ఎదురైనప్పుడు కష్టంగా అనిపించేది. ఇప్పుడు కాస్త పరిణతి పెరిగింది. ఏదైనా ఎదురు దెబ్బ తగిలినప్పుడు, అసలు తప్పు ఎక్కడ జరిగిందనే ఆలోచనల్లోకి వెళ్లిపోతుంటా. నటుడిగా నేను తొలి అడుగులు వేస్తున్నప్పుడు నాన్న అందించిన సహకారం అంతా ఇంతా కాదు. ఫలితాన్ని కాకుండా, ఆ సినిమా నుంచి వచ్చిన అనుభవాన్ని తీసుకొని ముందుకు వెళ్లాలని చెప్పేవారు. ఆ మాటలు నాపై చాలా ప్రభావం చూపించాయి.

**ఇన్నేళ్ల ప్రయాణం, అనుభవం నటుడిగా మీపై ఎలాంటి ప్రభావం చూపించింది?**

చాలా మార్చింది. అది నేను చెప్పడం కాదు, ప్రేక్షకులు, విమర్శకులే చెబుతారు. నేనైతే చాలా నేర్చుకున్నా. ఇంకా చేయాల్సింది, నేర్చుకోవల్సింది చాలా ఉంది. ‘మజిలీ’, ‘లవ్‌స్టోరి’ సినిమాలు చేశాక నా ఆలోచనా విధానమే మారిపోయింది.

**మీ కెరీర్‌ని పరిశీలిస్తే ప్రేమకథల్లో మిమ్మల్ని ప్రేక్షకులు ఎక్కువగా ఇష్టపడ్డారు. మరి మీకు ఎలాంటి కథలంటే ఇష్టం?**

అక్కినేని కుటుంబం అంటేనే ప్రేమమయం కదా (నవ్వుతూ). తాత మొదలుకొని మేం చేసిన ప్రేమకథల్ని ప్రేక్షకులు ఎంత బాగా ఆదరించారో! మాకు దక్కిన విజయాల్లో ఎక్కువ వాటా ఆ కథలవే. వ్యక్తిగతంగా నాకూ ప్రేమకథలంటేనే ఇష్టం. ఈమధ్య వాటిని బాగా మిస్ అవుతున్నా. కొవిడ్ తర్వాత కొంచెం ట్రెండ్ మారింది. అందరూ యాక్షన్, వరల్డ్ బిల్డింగ్ అంటూ కొత్త జానర్‌లోకి వచ్చేశారు. అప్పుడప్పుడూ మంచి అందమైన ప్రేమకథ, కుటుంబ కథ వస్తే చాలా బాగా స్వీకరిస్తున్నారు ప్రేక్షకులు. అందుకే మా దర్శకులందరినీ మంచి ప్రేమకథ ఉంటే చెప్పండని అడుగుతుంటా.

**మీరు ఇప్పుడు చేస్తున్న సినిమా కూడా వరల్డ్ బిల్డింగ్ కథతోనే రూపొందుతోంది కదా?**

ప్రేక్షకులు, అభిమానులు ఏం కోరుకుంటున్నారు? జెన్ జి పేరుతో వచ్చిన కొత్తతరం ఆలోచనలు ఎలా ఉన్నాయో ఆలోచించి అడుగులు వేస్తున్నా. ఫిల్మ్ మేకింగ్ ఫార్మేట్ పూర్తిగా మారిపోయింది. ఎవరైనా అందుకు తగ్గట్టుగా ప్రయాణం చేయాల్సిందే. ఏడాదికి రెండు మూడు సినిమాలు చేయాలనే ఆత్రుత కంటే కూడా...ఆరు నెలలు ఆలస్యమైనా మంచి సినిమాతోనే రావాలనుకుంటున్నా. ఒక సినిమా హిట్ అయితే ప్రేక్షకులు ఎక్కడికో తీసుకెళ్లి కూర్చోబెడుతున్నారు. వాళ్లు ఆ గౌరవం ఇస్తున్నప్పుడు మేం కూడా జాగ్రత్తగా పనిచేయాలి కదా. కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న కొత్త సినిమా వరల్డ్ బిల్డింగ్ కథతో రూపొందుతున్నదే. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలతో ఏమాత్రం పోల్చి చూడలేం. అడ్వంచర్‌కి చాలా దగ్గరైన మైథలాజికల్ చిత్రం ఇది.

**శోభిత విశ్లేషణ బాగుంటుంది**

“సోషల్ మీడియా అనగానే నెగిటివిటీ అంటూ భయపడతారు కానీ... జాగ్రత్తగా గమనిస్తే అక్కడ మన గురించి మనం చాలా తెలుసుకోవచ్చని నమ్ముతా. ఓ కథానాయకుడిగా నన్ను ప్రేమించేవాళ్లూ, నా మంచి కోసం విమర్శించేవాళ్లూ అక్కడ చాలామందే ఉంటారు. సోషల్ మీడియా, స్నేహితులు, నా కుటుంబ సభ్యులు.. ఇలా అందరి అభిప్రాయాల్నీ పరిగణనలోకి తీసుకుని నేను ఓ నిర్ణయానికొస్తుంటా. నా భార్య శోభిత విశ్లేషణ చాలా బాగుంటుంది. తనొక ప్రేక్షకుడిలాగే సినిమాని చూసి అభిప్రాయం చెబుతుంది”.

# నా కుమార్తె చూసే సినిమాలు ఇప్పటి వరకూ చేయలేదు: అలియా భట్

ఒకవైపు నటిగా వరుస సినిమాలు చేస్తూనే మరోవైపు కుటుంబానికి తగిన ప్రాధాన్యతనిస్తారు నటి అలియా భట్ (. కుమార్తె రాహాకు సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో పంచుకునే ఆమె.. తాజాగా సినిమాల గురించి ఓ ఆసక్తికర కామెంట్ చేశారు. ఇకపై



తాను నటించనున్న సినిమాల జానర్ మార్చుకుంటానన్నారు.

‘రాజీ’, ‘డియర్ జిందగీ’, ‘గంగూబాయి కాఠియావాడి’ చిత్రాల్లో తనదైన శైలిలో నటించి మెప్పించిన అలియా.. ఇకపై ఇప్పటి వరకూ చేసిన కథల కంటే భిన్నమైన వాటిని ఎంచుకోనున్నట్లు తెలిపారు. “నేను ఇప్పటి వరకు రాహా చూసి ఎంజాయ్ చేసే సినిమాలు చేయలేదు. అందుకే ఇకపై తను చూసి నవ్వుకునే సినిమాటిక్ ప్రపంచాన్ని సృష్టించాలనుకుంటున్నా. కామెడీ కథలను ఎంచుకోవాలనుకుంటున్నా. హాస్యానికి ప్రాధ్యానత ఇవ్వడానికి నా కుమార్తె కూడా ఓ కారణం. తన కోసమే జానర్ మార్చుకుంటున్నా. కొన్ని ప్రాజెక్ట్‌లు అంగీకరించాను. వాటి గురించి ఇప్పుడే పూర్తిగా చెప్పలేను. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తాను” అని అలియా తెలిపారు.

బిజీ షెడ్యూల్, కుటుంబాన్ని బ్యాలెన్స్ చేయడం అలవాటుగా మారిందని అలియా తెలిపారు. తన భర్త రణ్‌బీర్ కపూర్‌తో కలిసి ‘లవ్ అండ్ వార్’లో నటించడం గురించి మాట్లాడుతూ.. “మేం షూటింగ్‌కు వచ్చినప్పుడు రాహాను చూసుకోవడం సవాలుగా మారింది. మేం ఈ సినిమాను ఎక్కువ భాగం రాత్రి సమయాల్లోనే చిత్రీకరించాం. పగలంతా రాహాతో ఉండి.. రాత్రి షూట్‌కు హాజరవుతున్నాం. తన కోసం షెడ్యూల్ మార్చుకున్నాం. సెట్‌లో ఇద్దరం కలిసి ఉన్న రోజులు చాలా తక్కువ. రాహా సెట్స్‌కు వచ్చినప్పుడు మాతోపాటు ఎంజాయ్ చేసేది” అని చెప్పారు.



# ‘కాంతార: చాప్టర్1’ కోసం రిషబ్ సాహసం..

ఇంటర్నెట్ డెస్క్: కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ‘కాంతార చాప్టర్ 1). 2022లో వచ్చిన ‘కాంతార’కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు.

“ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టులోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటులతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. ‘నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను’ అని చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి” అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు.

‘కాంతార’ రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400ం కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను ‘కాంతార చాప్టర్ 1’ 2)లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన ‘కాంతార’.. ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. ‘కాంతార 2’ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# ఫుల్ జోష్‌లో చిరు.. ‘మన శంకర వరప్రసాద్‌గారు’ అప్‌డేట్ షేర్ చేసిన టీమ్

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం ‘మన శంకర వరప్రసాద్‌గారు’ చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది.

ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో 157) రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు టీమ్ తెలిపింది. వెంకటేశ్ (%ఎవఅన్ఖ్‌వంష్ట్ర%) కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని ) సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు తెలిపారు

%ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి ‘మన శంకర వరప్రసాద్‌గారు’తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో ‘విశ్వంభర’తో పలకరించనున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా ‘విశ్వంభర’ ముస్తాబవుతోంది ఇందులో వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధ్యానత ఉండగా.. ‘మన శంకర వరప్రసాద్‌గారు’లో 5 శాతం మాత్రమే వీఎఫ్ఎక్స్ ఉపయోగించారు. ‘విశ్వంభర’లో చిరు సరసన త్రిష కనిపించనుండగా.. ‘మన శంకర వరప్రసాద్‌గారు’లో నయనతార నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో వీటిపై అంచనాలు నెలకొన్నాయి.



# రూ.30కోట్లతో రూ.300కోట్ల స్థాయి సినిమా తీశారంటున్నారు

‘లోక చాప్టర్ 1: చంద్ర’ చిత్రంతో థియేటర్లలో సందడి చేస్తోంది కల్యాణి ప్రియదర్శన్. ఆమె టైటిల్ పాత్రలో నటించిన ఈ లేడీ సూపర్ హీరో సినిమాని కథానాయకుడు దుల్కర సల్మాన్ నిర్మించారు. డొమినిక్ అరుణ్ తెరకెక్కించారు. నస్లెన్ కె.గఫూర్ హీరో. ఈ సినిమా ఇటీవలే తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో విజయోత్సవ వేడుకను నిర్వహించారు. దర్శకులు నాగ్ అశ్విన్, వెంకీ అట్లూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో, నిర్మాత దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ.. “ఇది తెలుగులో చిన్న సినిమా కావొచ్చు గానీ, మలయాళంలో ఈ బడ్జెట్ చాలా ఎక్కువ. దీన్ని అందరూ తమ కలల ప్రాజెక్ట్‌లా భావించి పని చేశారు. ఈ కథ అనుకున్నప్పుడు చంద్ర పాత్రకు కల్యాణి తప్ప మరెవరు సరిపోరనిపించింది. ఈ చిత్రాన్ని గొప్పగా ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు” అన్నారు. “ఈ చిత్రం నాకు బాగా నచ్చింది. రూ.30కోట్లతో రూ.300కోట్ల స్థాయి సినిమా తీశారని అందరూ ప్రశంసిస్తున్నారు” అన్నారు దర్శకుడు వెంకీ అట్లూరి. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ.. “ఓసారి కల్యాణిని కలిసినప్పుడు మలయాళంలో ఒక చిన్న చిత్రం చేస్తున్నానని చెప్పింది. కట్ చేస్తే.. ఇప్పుడు రూ.100కోట్ల పోస్టర్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచింది. అందరిలాగే ఈ చిత్ర రెండో భాగం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా” అన్నారు. “మా చిత్రాన్ని తెలుగు సినిమాలా భావించి గొప్పగా ఆదరిస్తున్నారు” అంది నటి కల్యాణి ప్రియదర్శిని. ఈ కార్యక్రమంలో నస్లెన్, నాగవంశీ, జేక్స్ బిజోయ్ తదితరులు పాల్గొన్నారు.

# నాకు స్వార్థం ఉంది.. నేను రెండోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా!

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారంగా మార్చుకుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మూతపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గురుపూజోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్యను అందిస్తామని అందరం ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు. ప్రతి సంవత్సరం 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపించి అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసేలా ప్రోత్సహిద్దామని ఆయన అన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణమని వ్యాఖ్యానించారు. నేను కూడా విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని హామీ ఇచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని ముఖ్యమంత్రి అన్నారు. చాలాచోట్ల కేజీ టు పీజీ ఉచిత విద్య అందడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే అన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో గురుపూజోత్సవం జరిగిందా? అందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్ల టీచర్ల కంటే ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ అని వ్యాఖ్యానించారు. విద్యాశాఖను తీసుకోవద్దని, ఆ శాఖ వివాదాస్పదం అని తనకు సూచించినా, తానే స్వయంగా ఆ శాఖను తన వద్ద ఉంచుకున్నట్లు చెప్పారు.

## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా? : కవిత

* **యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అన్న కవిత**
* **లక్ష్మణ్ యాదవ్ అనే రైతును పోలీసులు వేధించారని మండిపాటు**
* **పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శ**

**హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబర్ 05:** రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. యూరియా గురించి ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా? అని అడిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురిచేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని అన్నారు. పాలకుల మెప్పుకోసం ప్రజలను ఇబ్బంది పెడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే విషయం గుర్తు పెట్టుకోవాలని కవిత హెచ్చరించారు.

## ఖైరతాబాద్ గణపతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబర్ 05:** గణేశ్ నిమజ్జనానికి ఒకరోజు ముందు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ బడా గణేశ్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఖైరతాబాద్ గణపతి ఉత్సవాలు 71 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ, ఏ నగరంలోనూ ఇలాంటి సౌకర్యం కల్పించలేదని ఆయన పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి ఆటంకాలు లేకుండా భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరం అన్ని మతాలను గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. శనివారం జరగనున్న నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తిశ్రద్ధలతో, జాగ్రత్తగా పూర్తిచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండ్ సహా ఇతర ప్రాంతాల్లో నిమజ్జనం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని ఆయన వెల్లడించారు. ఆగస్టు 27న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తొలి పూజతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది 'విశ్వశాంతి మహాశక్తి గణపతి' పేరుతో 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో మట్టి, స్టీల్, వరి పొట్టుతో రూపొందించిన ఈ భారీ విగ్రహాన్ని దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గురువారంతో స్వామివారి దర్శనం ముగిసింది. ప్రస్తుతం, ఈ భారీ విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు అధికారులు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## ఫామ్ హౌస్ లో కేసీఆర్ హోమం

**హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబర్ 05:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు దైవ భక్తి ఎక్కువనే విషయం తెలిసిందే. హోమాలపై ఆయనకు ఎంతో నమ్మకం. ఇప్పటికే ఆయన ఎన్నో సార్లు పలు రకాల హోమాలను నిర్వహించారు. తాజాగా మరో హోమం నిర్వహించేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో గణపతి హోమం నిర్వహించబోతున్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మధ్యాహ్నం 12 గంటలకు హోమం ప్రారంభమవుతుంది. తన భార్య శోభతో కలిసి కేసీఆర్ హోమంలో పాల్గొననున్నారు. విఘ్నాలు తొలగాలని ప్రార్థిస్తూ కేసీఆర్ హోమం నిర్వహించనున్నారు. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గత ఐదు రోజులుగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లోనే ఉన్నారు. హోమానికి కొద్ది మంది నేతలను మాత్రమే ఆహ్వానించారు.

## గణేశ్ నిమజ్జనం.. హైదరాబాద్‌లో అర్ధరాత్రి ఒంటిగంట వరకు మెట్రో సేవలు

**హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబర్ 05:** భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త తెలిపింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు అన్ని మెట్రో స్టేషన్ల నుంచి మెట్రో సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. నిమజ్జనం చూసేందుకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వెళ్లే వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

* **రేపటి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి: హైదరాబాద్ సీపీ**

రేపటి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గణేశ్ ఉత్సవాలకు సంబంధించి గత 20 రోజులుగా వివిధ ప్రభుత్వ శాఖలతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. వినాయక నిమజ్జనాలకు సంబంధించి చెరువులను అన్నింటిని పరిశీలించినట్లు చెప్పారు. ట్యాంక్‌బండ్, హుస్సేన్ సాగర్, ఎన్టీఆర్ ఘాట్ వద్ద 40 క్రేన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీసుల సూచనల మేరకు మండపాల నుంచి బయల్దేరాలని సూచించారు. వాహనాలు, విగ్రహాల ఎత్తు ఎక్కువగా ఉంటే పోలీసుల అనుమతితో నిమజ్జనానికి తీసుకువెళ్లాలని అన్నారు. హైదరాబాద్‌లో ప్రతి ప్రాంతంపై మ్యాప్ వేసుకుని మార్గాలను నిర్ణయించామని తెలిపారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలన్నారు. రోడ్లపై డైవర్షన్ ఉన్నచోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం పూర్తి చేస్తామని తెలిపారు. 29 వేల మందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామని అన్నారు. శనివారం సుమారు 50 వేల విగ్రహాల నిమజ్జనాలు జరుగుతాయని అంచనా వేశారు.

## బెంజ్ కారుపై, హవాయి చెప్పులపై ఒకే జీఎస్టీ వేయలేం కదా

* **దేశవ్యాప్తంగా ఒకే జీఎస్టీ రేటు ఇప్పట్లో అసాధ్యం**
* **స్పష్టం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**
* **అభివృద్ధిలో అసమానతలే ప్రధాన కారణమని వెల్లడి**
* **బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకే పన్ను అన్యాయమన్న మంత్రి**
* **పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే ఆలోచన లేదని స్పష్టం**

**హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబర్ 05:** దేశవ్యాప్తంగా 'ఒకే దేశంఒకే పన్ను' విధానాన్ని అమలు చేయడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. విలాసవంతమైన బెంజ్ కారుపై, సామాన్యుడు వాడే హవాయి చెప్పులపై ఒకే రకమైన పన్ను విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆమె తేల్చి చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక అభివృద్ధిలో తీవ్ర అసమానతలు ఉన్నాయని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను రేటును అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీని ప్రవేశపెట్టిన దివంగత నేత అరుణ్ జైట్లీతో తనకు జరిగిన సంభాషణను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు. "బెంజ్ కారును, హవాయి చెప్పులను ఒకే గాటన కట్టి ఒకే పన్ను విధించగలమా? అని జైట్లీ గారు అనేవారు. బెంజ్ కారు కొనే వ్యక్తి ఎక్కువ పన్ను చెల్లించగలడు. కానీ, హవాయి చెప్పులు కొనే సామాన్యుడు అంత భారం మోయలేడు. అందుకే ప్రస్తుతానికి దేశంలో ఒకే జీఎస్టీ రేటు లేదు. అలా చేయడం అన్యాయం అవుతుంది" అని నిర్మల వివరించారు. దేశంలోని అన్ని ప్రాంతాలు సమానంగా ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఒకే పన్ను విధానం గురించి ఆలోచించగలమని ఆమె తెలిపారు. ప్రభుత్వం తగ్గించిన పన్నుల ప్రయోజనాలు పూర్తిగా వినియోగదారులకు చేరేలా కఠినమైన పర్యవేక్షణ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఇదే సమయంలో, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నప్పటికీ పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చే ఆలోచన ప్రస్తుతానికి లేదని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అలాగే, రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పునరుద్ధరించే ప్రణాళికలు కూడా లేవని ఆమె తేల్చి చెప్పారు.

## తురకపాలెంలో వరుస మరణాలు...
## ఎమర్జెన్సీ ప్రకటించాలని సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, (భారత శక్తి)సెప్టెంబర్ 05:** గుంటూరు జిల్లా తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలుగా చోటుచేసుకుంటున్న వరుస మరణాలు తీవ్ర కలకలం రేపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిస్థితిని సమీక్షించేందుకు రంగంలోకి దిగారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితులను 'హెల్త్ ఎమర్జెన్సీ'గా పరిగణించాలని, తక్షణం చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించిన సీఎం, ఈ సమస్య మూలాలను గుర్తించి, ప్రజల్లో భరోసా నింపాలని స్పష్టం చేశారు. గడిచిన జూలై, ఆగస్టు నెలల్లో గ్రామంలో పదుల సంఖ్యలో ప్రజలు అంతుచిక్కని వ్యాధితో మరణించడంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి, అసలు కారణాలను నిగ్గు తేల్చాలని సూచించారు. తక్షణ కార్యాచరణలో భాగంగా, ఈ శని, ఆదివారాల్లో ప్రత్యేక వైద్య బృందాలను గ్రామానికి పంపించి, ప్రతి ఒక్కరికీ నిర్దేశించిన 42 రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సోమవారం నాటికి గ్రామస్థులందరి 'హెల్త్ ప్రొఫైల్' సిద్ధం చేసి తనకు నివేదించాలని గడువు విధించారు. అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతున్న వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందించాలని స్పష్టం చేశారు.

### కేంద్ర బృందాల సాయం తీసుకోండి

"తురకపాలెం సమస్యను తేలిగ్గా తీసుకోవద్దు. అవసరమైతే ఎయిమ్స్ సహా కేంద్ర వైద్య బృందాలను గ్రామానికి రప్పించండి. అంతర్జాతీయ వైద్య నిపుణుల సలహాలు తీసుకోవడానికి కూడా వెనుకాడొద్దు" అని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం, భూమి ద్వారా కూడా బ్యాక్టీరియా వ్యాపించే ప్రమాదం ఉందని, అన్ని కోణాల్లోనూ పరిశోధన జరపాలని ఆయన ఆదేశించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. "కొత్తగా ఒక్క కేసు కూడా నమోదు కాకూడదు. ప్రతి రోగిని నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉంచాలి. స్థానిక ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత మీదే" అని సీఎం స్పష్టం చేశారు.

### 'మెలియోయిడోసిస్'గా అనుమానం!

ఈ సమావేశంలో వైద్యాధికారులు తమ ప్రాథమిక పరిశీలన వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం బాధితుల్లో కనిపిస్తున్న లక్షణాలు 'మెలియోయిడోసిస్' అనే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌ను పోలి ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. నిర్ధారణ కోసం రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపామని, 72 గంటల్లో తుది నివేదికలు వస్తాయని తెలిపారు. తురకపాలెంలో పశుపోషణ అధికంగా ఉన్నందున, జంతువుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాపించిందా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నామన్నారు. గ్రామంలో డయాబెటిస్, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని, ఆల్కహాల్ వినియోగం కూడా అధికంగా ఉందని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. సమీపంలో ఉన్న స్టోన్ క్రషర్ల కారణంగా వాతావరణ నాణ్యతను కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. బాధితుల్లో చాలామందికి మొదట జ్వరం, దగ్గుతో ప్రారంభమై, ఆ తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయని వివరించారు. మెలియోయిడోసిస్ ప్రధానంగా భూమిలో, నిల్వ ఉన్న నీటిలో ఉండే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుందని, ముఖ్యంగా వర్షాకాలంలో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు తెలిపారు. చర్మంపై ఉన్న గాయాల ద్వారా లేదా కలుషిత నీటి ద్వారా ఈ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధిపై మైక్రోబయాలజీ విభాగం కూడా లోతుగా అధ్యయనం చేస్తోందని అధికారులు వివరించారు.

## అయోధ్యలో భూటాన్ ప్రధాని.. రామ్ లల్లాను దర్శించుకున్న తొలి విదేశీ అధినేతగా ఘనత

* **సతీసమేతంగా రామ్ లల్లాకు ప్రత్యేక పూజలు**
* **రామ మందిరాన్ని సందర్శించిన తొలి విదేశీ ప్రధానిగా అరుదైన ఘనత**
* **ఆలయ నిర్మాణ శైలి, శిల్పకళను ఎంతగానో మెచ్చుకున్న టోబ్గే**
* **భారత వైమానిక దళ ప్రత్యేక విమానంలో అయోధ్యకు రాక**


**అయోధ్య, (భారత శక్తి)సెప్టెంబర్ 05:** భూటాన్ ప్రధానమంత్రి దాసో షెరింగ్ టోబ్గే శుక్రవారం అయోధ్య శ్రీరాముడి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ పవిత్ర క్షేత్రాన్ని సందర్శించిన తొలి విదేశీ దేశాధినేతగా ఆయన నిలిచారు. ప్రస్తుతం నాలుగు రోజుల భారత పర్యటనలో ఉన్న టోబ్గే, తన భార్య తాషి డోమాతో కలిసి అయోధ్యకు విచ్చేశారు. ఈ పర్యటన ఒక చారిత్రక మైలురాయి అని భారత విదేశాంగ శాఖ అభివర్ణించింది. దాదాపు గంటా 40 నిమిషాల పాటు టోబ్గే దంపతులు ఆలయ ప్రాంగణంలో గడిపారు. గర్భగుడిలో రామ్ లల్లాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామ్ దర్బార్, హనుమాన్‌గఢీ ఆలయాలతో పాటు కుబేర తిల, జటాయు, సప్త మండపాలను కూడా సందర్శించారు. ఆలయ నిర్మాణ పనులను ఆసక్తిగా గమనించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ వారికి స్వాగతం పలికి, ఆలయ విశేషాలను వివరించారు. రామ మందిర నిర్మాణ శైలి, గోడలపై ఉన్న అద్భుతమైన శిల్పకళా నైపుణ్యాన్ని చూసి భూటాన్ ప్రధాని దంపతులు ముగ్ధులయ్యారు.



ఆలయంలోని చెక్కడాలను చూసి ఆయన ప్రశంసలు కురిపించారు. రామ్ లల్లా విగ్రహం ముందు మూడుసార్లు మోకరిల్లి నమస్కరించిన టోబ్గే, హారతి అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మధుర క్షణాలను గుర్తుంచుకునేందుకు కొన్ని ఫొటోలు కూడా తీసుకున్నారు. అంతకుముందు, భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో షెరింగ్ టోబ్గే అయోధ్య విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఉత్తరప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి సూర్య ప్రతాప్ షాహి, అయోధ్య మేయర్ గిరీష్‌పతి త్రిపాఠి, ఎమ్మెల్యే వేద్ ప్రకాశ్ గుప్తాతో పాటు ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సెప్టెంబర్ 3 నుంచి 6 వరకు భూటాన్ ప్రధాని అధికారిక పర్యటనలో భాగంగా భారత్‌లో పర్యటిస్తున్నారు.

# స్మార్ట్‌ఫోన్ రక్కసికి బలైపోతున్న యువత..

- పెరుగుతున్న టెక్నాలజీ ప్రమాదాలు కొనితెస్తోంది..
- అరచేతిలో ప్రపంచం అదుపు తప్పుతోంది..
- విశృంఖల కార్యకలాపాలకు అవకాశం ఇస్తోంది..
- విచ్చలవిడి ప్రపంచాన్ని కళ్లముందుంచుతోంది..
- నేర ప్రవృత్తివైపు అడుగులు వేయిస్తోంది..
- అదుపు తప్పిన నియంత్రణ అలజడి రేపుతోంది..
- పోర్న్‌సైట్స్ ను కట్టడిచేయడంలో విఫలమవుతున్న ప్రభుత్వాలు..
- ఏమీ తెలియని వయసులోనే ఎదో చెయ్యాలనే కోరికలకు ఆజ్యం..
- తాము చేస్తోంది తప్పు అని తెలియకుండానే తప్పులు చేస్తున్నారు..
- బంగారు లాంటి భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారు..
- గంటల తరబడి స్మార్ట్ ఫోన్ వాడటంతో ఆరోగ్యం నాశనం అవుతోంది..
- జీవన ప్రమాణం తగ్గడంతో యువత నీరుగారిపోతోంది..
- సరైన అవగాహన కల్పించాలని ఒక కార్యక్రమం చేపట్టబోతోంది
- " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..



(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, సెప్టెంబర్ 05 (భారత శక్తి):** నేటి యువత జీవనశైలి స్మార్ట్‌ఫోన్‌ల చుట్టూ తిరుగుతోంది. విద్య, ఉద్యోగం, వినోదం, స్నేహం, షాపింగ్.. ఏది తీసుకున్నా స్మార్ట్ ఫోన్ లేకుండా ఊహించలేము. కానీ ఈ సాంకేతిక ఆశీర్వాదం ఇప్పుడు "స్మార్ట్‌ఫోన్ రక్కసి"గా మారి యువతను తన కబంద హస్తాల్లోకి లాగేస్తోంది.

**యువతపై అత్యధిక ప్రభావం :**


మొదటగా ఆరోగ్య సమస్యలు విపరీతంగా ఎదురవుతున్నాయి.. నిరంతరం స్మార్ట్ ఫోన్ స్క్రీన్ చూస్తుండటంతో కంటి సమస్యలు, దృష్టి బలహీనత ఏర్పడుతోంది.. మెదడు అలసటకు గురి అవుతోంది. గంటల తరబడి సోషల్ మీడియాలో గడపడం వల్ల దృష్టి కేంద్రీకరణ తగ్గిపోయి మంద బుద్ధి ఏర్పడుతోంది.. ఇక నిద్రలేమి సమస్య.. రాత్రివేళల ఫోన్ వాడకం కారణంగా నిద్రలేమి, మానసిక ఒత్తిడి పెరిగిపోతోంది.. తద్వారా బలహీనత ఏర్పడి నిర్వేదం మిగులుతోంది.. మెడ, వెన్నునొప్పులు: ఎక్కువసేపు ఫోన్ వాడకం వల్ల శరీర భంగిమలో కూడా ఊహించని మార్పులు ఏర్పడుతున్నాయి.. రోజు రోజుకు శరీరం క్షీణించిపోవడం కూడా జరుగుతోంది..

మానసిక రుగ్మతలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి.. డిప్రెషన్ కు గురికావడం.. అనవసరమైన పనికిరాని ఆందోళన నెలకొనడం జరుగుతోంది.. సోషల్ మీడియాలో లైక్‌లు, ఫాలోవర్స్ కోసం పరితపించడం.. దీనికోసం ఎంతకైనా తెగించడం జరుగుతోంది.. ఇక ఒంటరితనం అనేది పెను సవాలుగా మారిపోతోంది.. నిజమైన స్నేహాల కంటే వర్చువల్ రిలేషన్లలో ఎక్కువగా మునిగిపోతున్నారు.. దీనికి వయసుతో సంబంధం ఉండటం లేదు.. సింగల్, పెళ్ళైన వాళ్ళు అనే తేడాలు ఉండటం లేదు..

విపరీతమైన కోపం, అసహనానికి గురౌతున్నారు.. గేమింగ్, చాటింగ్ వ్యసనం వల్ల కుటుంబ సభ్యులతో కూడా విభేదాలు తలెత్తుతున్నాయి.. సామాజికంగా ఎంతో వెనుకుబాటు తనానికి బలైపోతున్నారు.. చదువులో వెనుకంజవేయడం.. క్లాసులు, చదువు కంటే సోషల్ మీడియాకు ప్రాధాన్యం ఇవ్వడం విపరీత ధోరణిగా మారిపోతోంది.. దీంతో ఉద్యోగ అవకాశాల కోల్పోతున్నారు.. కెరీర్ చేజేతులా నాశనం చేసుకుంటున్నారు.. ఫోకస్ తగ్గడం, సమయాన్ని వృథా చేయడం లాంటివి చేస్తున్నారు.. కుటుంబ సంబంధాలకు ఎంతో దూరం అవుతున్నారు.. ప్రతి ఒక్కరూ ఫోన్‌లో మునిగిపోవడంతో కుంటుంబంలో ఒకరినొకరు సంభాషించుకోవడం తగ్గిపోతోంది.. బంధాలు బాంధవ్యాలు కనుమరుగైపోతున్నాయి..

ఇటీవలి కాలంలో నిపుణులు చేసిన పరిశోధనల ప్రకారం.. సగటున ఒక యువకుడు లేదా యువతి రోజుకు 5 నుంచి 7 గంటల వరకు స్మార్ట్‌ఫోన్‌లో గడుపుతున్నారు.. 60శాతం కంటే ఎక్కువ మంది యువత రాత్రి 12 తర్వాత కూడా ఫోన్ వాడుతున్నారు. 40శాతం మంది స్మార్ట్‌ఫోన్ లేకుండా ఒక్క రోజు కూడా ఉండలేము అని చెబుతున్నారు. ఇది భవిష్యత్తులో పెను ప్రమాదాన్ని సూచిస్తున్నాయి.. చిన్న వయసులోనే యువత నిర్వీర్యం అవుతోంది.. సంసారాలు విచ్చిన్నం అవుతున్నాయి.. హత్యలు, దోపిడీలు పెరిగిపోతున్నాయి.. సైబర్ నేరగాళ్లు విశృంఖలత్వాన్ని చూపిస్తున్నారు.. మొత్తానికి స్మార్ట్ ఫోన్ అనేది ఒక భూతంలా పట్టి పీడిస్తోంది అని చెప్పవచ్చు..


మరి పరిష్కారాలు లేవా..? అంటే ఖచ్చితంగా ఉన్నాయి.. కానీ వీటిని అమలయ్యేలా చూసేది ఎవరు..? దీనికోసం నడుం కట్టేదెవరు..



ప్రభుత్వాలను నమ్ముకుంటే పని జరగదు.. అందుకే న్యాయకోవిదులు, సంఘసంస్కర్తలు, స్వచ్ఛంద సంస్థలు పూనుకోవాలి.. ఇందులో భాగంగానే ముందడుగు వేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

*** నిపుణులు సూచిస్తున్న కొన్ని పరిష్కారమార్గాలు ఇలా ఉన్నాయి :**

మొదటిది డిజిటల్ డిటాక్స్ అంటే రోజులో కొన్ని గంటలు ఫోన్‌ను పక్కన పెట్టడం. స్క్రీన్ టైమ్ కంట్రోల్ అంటే ఫోన్‌లో లిమిట్స్ సెట్ చేసుకోవడం. స్పోర్ట్స్, హాబీస్ అంటే క్రీడలు, పుస్తకాలు, సంగీతం వంటి వాటికి సమయం కేటాయించడం. ఇక ముఖ్యంగా ఫ్యామిలీ టైమ్.. రోజులో కనీసం గంటసేపు కుటుంబంతో గడపడం. సోషల్ మీడియా డైట్ అంటే అవసరం లేని యాప్స్‌ను తొలగించడం. ఖచ్చితంగా చేయాలని నిపుణులు సూచిస్తున్నారు..



# గ్రేటర్ లో నిమజ్జనానికి సర్వం సన్నద్ధం



- 48 గంటలు ... యంత్రాగం హై అలెర్ట్
- 303 కిలోమీటర్ల రోడ్డు మార్గంలో సజావుగా శోభాయాత్ర జరిగేలా ఏర్పాట్లు పూర్తి
- 3 షిఫ్ట్ లలో స్వచ్ఛత కార్యక్రమాలు ... 25 × 7 గంటలు
- విధుల్లో 15 వేలకు శానిటేషన్ సిబ్బంది
- రోడ్డు సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ఊరేగింపు జరిగే మార్గాలలో రోడ్లకు మరమ్మత్తులు పూర్తి
- హుస్సేన్ సాగర్ చుట్టూ నిమజ్జనం సాఫీగా, వేగంగా జరిగేలా 11 పెద్ద క్రేన్ లతో సహా 40 క్రేన్ లు ఏర్పాటు
- బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం
- ఊరేగింపు జరిగే మార్గాలలో ఏర్పాటు చేసిన గార్బేజి పాయింట్ లలోనే చెత్తను వేయాలి.
- చిన్న కలర్ పేపర్ ముక్కలు శోభాయాత్రలో వాడకండి
- భక్తులు, ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి

**హైదరాబాద్, (భారత శక్తి)సెప్టెంబర్ 05:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈనెల 6 న జరిగే గణేష్ నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా,ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా జీహెచ్ఎంసీ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, పూర్తి సన్నద్ధంగా ఉంది. నిమజ్జనం ముగిసే వరకూ జిహెచ్ఎంసి, పోలీస్, సమన్వయ శాఖలు హై అలెర్ట్ గా ఉండనున్నాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూసేందుకు పోలీస్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, HMDA ,జలమండలి, ట్రాఫిక్ పోలీస్ , ఆర్ అండ్ బి, హైడ్రా, వైద్య ఆరోగ్య, పర్యాటక, సమాచార శాఖ లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతుంది.

*** 72 కృత్రిమ కొలనుల ఏర్పాటు**

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్ లతోపాటు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశారు. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు దూరం అవ్వడంతో పాటు భక్తులకు సౌలభ్యంగా ఉంటుంది. ప్రధాన జలవనరుల పై ఒత్తిడి తగ్గనుంది.

*** 134 స్థిర క్రేన్ లు, 259 మొబైల్ క్రేన్లు***

ఒక బాహుబలి క్రేన్, 10 పెద్ద క్రేన్ లు సహా హుస్సేన్ సాగర్ చుట్టూ మొత్తం 20 క్రేన్ లు ఏర్పాటు చేశారు. ఫలితంగా కీలకమైన ఈ హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం వేగంగా, స్మూత్ గా జరగనుంది. బాహుబలి క్రేన్ నెంబర్ 4 ద్వారా ఖైరతాబాద్ మహా గణేష్ విగ్రహం నిమజ్జనం చేయనున్నారు.

***సురక్షిత నిమజ్జనంకు ప్రాధాన్యత***

నిమజ్జన పాయింట్ ల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా హైడ్రా, పర్యాటకశాఖ సమన్వయంతో హుస్సేన్ సాగర్ లో 9 బోట్లను, DRF టీం లను, 200 గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశారు.

*** సజావుగా ఊరేగింపు జరిగేలా 303 కిలో మీటర్ల మార్గం సంసిద్ధం***

303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జన శోభాయత్రం సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీం లను జీహెచ్ఎంసీ డిప్లాయ్ చేసింది. ఇప్పటికే ఈ మార్గంలో జీహెచ్ఎంసీ రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేసింది. శోభాయాత్రకు అనువుగా ఎలక్ట్రిసిటీ, కేబుల్ వైర్ లను సరిచేసింది. చెట్ల కొమ్మలు తొలగించింది.

*** స్వచ్ఛతకు పెద్దపీట**

నిమజ్జన కార్యక్రమంలో స్వచ్ఛతకు పెద్దపీట వేసేలా 15 వేల మంది శానిటేషన్ వర్కర్స్ ను మూడు షిఫ్టులలో పని చేస్తున్నారు. వినాయక చవితి ప్రారంభం ఇప్పటి వరకూ 125 జీసీబీ లు, 102 మినీ టిప్పర్ లు ఉపయోగించి 10,500 మెట్రిక్ టన్నుల కు పైగా అధిక వ్యర్థాలను సేకరించి జవహర్ నగర్లోని ప్రాసెసింగ్ సెంటర్ కు తరలించారు. గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగే ప్రదేశాలలో 39 మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు.

***విద్యుత్ జిగేల్ లు...**

నిమజ్జనం జరిగే ప్రదేశాలతో పాటు ఊరేగింపు జరిగే మార్గంలో మొత్తం 56,187 టెంపరరీ లైటింగ్ ను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసింది. నిమజ్జనం పూర్తి అయ్యే వరకూ నూరు శాతం లైట్ లు పని చేసేలా అధికారులు మానిటర్ చేస్తున్నారు.

***అందుబాటులో అత్యవసర వైద్య సేవలు***

నిమజ్జన పాయింట్ లలో మూడు షిఫ్టులలో పని చేసేలా అంబులెన్స్ లతో సహా 7 మెడికల్ క్యాంపులను సిద్ధంగా ఉంచారు..

*** సకాలంలో గణేష్ ప్రతిమలను నిమజ్జనానికి తరలించాలి-కమిషనర్**

*** కలర్ పేపర్ ముక్కలు ఊరేగింపులో వాడొద్దు**

గణేష్ నిమజ్జనం సజావుగా , సాఫీగా జరిగేలా చూస్తున్నామని కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. సకాలంలో గణేష్ ప్రతిమలను నిమజ్జనానికి తరలించాల్సిందిగా కమిషనర్ నిర్వాహకులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గణేష్ ప్రతిమల ఊరేగింపు జరిగే మార్గాలలో నిర్దేశించిన గార్బేజి పాయింట్లు లోనే చెత్తను వేయాలని ప్రజలను, భక్తులను కమిషనర్ కోరారు. కలర్ పేపర్ ముక్కలు ఊరేగింపులో ఎగురవేయవద్దని భక్తులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వీటిని తొలగించడం కష్టతరమని, ప్రయాణికుల కళ్లలో పడతాయని , పర్యావరణానికి హాని చేస్తాయని చెప్పారు.

*** హుస్సేన్ సాగర్ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్..**

*** ప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి ఏర్పాట్ల పరిశీలన.**

మంత్రి వెంట మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ , జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన తదితరులు.

*** క్రేన్ 4, 5 పాయింట్ ల వద్ద ను నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి..**

* గ్రేటర్ హైదరాబాద్ లో నిమజ్జన అంగరంగ వైభవంగా జరుగుతుంది.

* సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శనం జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖలు సహా అన్ని విభాగాలు వినాయక చవితి ఉత్సవాలు సజావుగా సాగుతున్నాయి.

* గణేష్ ఉత్సవ సమితి సమన్వయంతో రేపటి మహా నిమజ్జనంకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాం.

* జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటి వరకూ లక్షా 50 వేల విగ్రహాల నిమజ్జనం అయ్యాయి.

* హుస్సేన్ సాగర్ చుట్టూ నిమజ్జనాలు సజావుగా, సురక్షితంగా , వేగంగా జరిగేలా 40 క్రేన్ లను ఏర్పాటు చేశాం.

* ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో వీలైనంత త్వరగా మహా గణపతి నిమజ్జనం అయ్యేలా చూస్తాం.

* ఖైరతాబాద్ , బాలాపూర్ శోభాయాత్ర సజావుగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేసాం. శోభాయాత్ర సాఫీగా జరిగేలా రోడ్లకు మరమ్మత్తులు పూర్తి చేశాం.

* ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాం.

* గణేష్ ప్రతిమల ఊరేగింపు జరిగే మార్గాలలో 30 వేల మంది పోలీసులు, షిటీం లతో పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి చేశాం.

* అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా పెట్టాం.

* హుస్సేన్ సాగర్ లో ఆధ్యాత్మిక వాతావరణంలో కన్నుల పండువగా జరిగే మహా నిమజ్జన వేడుకలు వీక్షించాలని నగర, తెలంగాణ ప్రజలకు ఆహ్వానం పలుకుతున్నాం.

*** మేయర్ గద్వాల విజయలక్ష్మి కామెంట్స్**

* నగరంలో రేపటి మహా నిమజ్జనం వేడుకలు ఇన్సిడెంట్ ఫ్రీ గా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం

* నగర్ వ్యాప్తంగా నిమజ్జన పాయింట్ ల వద్ద 134 స్టాటిక్ క్రేన్ లు, 269 మొబైల్ క్రేన్ లు ఏర్పాటు చేశాం.

* పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలు, విభాగాల సహకారంతో నిమజ్జనం సజావుగా జరిగేలా జీహెచ్ఎంసీ పర్యవేక్షిస్తుంది.

* నిమజ్జన పాయింట్ల లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా 200 స్విమ్మర్స్ ను అందుబాటులో ఉంచాం.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.